# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, అక్టోబరు 8, 2005

12 వ శా. స. IV స. వాల్యూం -- VII నంబరు --7

శక సంవత్సరము - 1927, అశ్వీయుజం - 16

## SATURDAY, THE 8th OCTOBER, 2005

**12 L.A. IV S. VOL-- VII No. - 7**

**16 - Asvin , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. జీవన్ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ పి. సుదర్శన్ రెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**( నాల్గవ సమావేశము : ఏడవరోజు )**
**శని వారము, అక్టోబరు 8, 2005**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**విషయ సూచిక**

**8.10.05**


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానములు

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. ప్రకటన
5. జీరో అవర్
6. ప్రత్యేక ప్రస్తావన
7. సభా సమక్షములో ఉంచిన పత్రములు
8. లఘుచర్చ

    పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)

9. పన్నెండవ శాసనసభ నాల్గవ సమావేశపు గణాంక వివరములు

---

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము గురించి

MR.SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding hardships faced by consumers due to shortage of cooking gas and problems faced by gas dealers is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding murder of a youth Mr.Khader Ali of Pensionpura in Langerhouz, Hyderabad is disallowed.
3. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding agitation among the unemployed youth due to failure of State sponsored employment schemes particularly "Rajiv Yuva Shakthi Scheme" wherein the banks, S.C., B.C., and Minority Finance Corporations fail to sanction loans to them is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding repairs to all old dilapidated school buildings and filling up of all teachers vacancies in Metpalli Constituency is disallowed.

We will go to the Question Hour.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) ః అధ్యక్షా, గ్యాస్ కనెక్షన్సుకు సంబంధించి మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పండుగ వచ్చింది వంట చేసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు చివరి రోజు . మాట్లాడడానికి అవకాశం ఉండదు. You can give a representation to the Minister. I will ask the Minister to look into the issue.

శ్రీ చాడా వెంకట రెడ్డిః ఒక స్టేట్మెంట్ ఇవ్వమనండి. గ్యాస్‌కు సంబంధించి ఒక స్టేట్మెంట్ ఇప్పించమనండి.

MR.SPEAKER : The Minister will look into the issue. I will ask the Minister to look into the issue. Question No. 3690, Vivekananda Reddy Garu, No background history. You can ask straightaway questions. This is for all the Members.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### రాజీవ్ గృహకల్ప పథకం అమలు

ప్రశ్న నెం .1(3690)

సర్వశ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి (సర్వేపల్లి), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), శ్రీమతి మాగుంట పార్వతమ్మ (కావలి), శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), శ్రీ కె. విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు) – గౌరవనీయులైన హోం, గృహనిర్మాణ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ) రాష్ట్రంలో రాజీవ్ గృహకల్ప పథకం అమలు పరచడంలోను ఆ పథకం క్రింద లబ్ధిదారుల ఎంపిక లోను జాప్యం, సమన్వయ లోపం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, సదరు పథకాన్ని సత్వరమే అమలు పరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లేమిటి?

**హోం మరియు గృహ నిర్మాణ శాఖా మాత్యులు (శ్రీ కె.జానారెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకున్న చాల మంచి నిర్ణయం ఇది. నగరవాసులలో ఉన్న పేదవారికి బిలో ది పావర్టీలైన్ ఉన్న వారికి ఇది చాల మంచి అవకాశం . ఈ రోజులలో నగరం చుట్టుప్రక్కల ఉండే స్థలాలు చాలా కాస్ట్లీ అయిపోయాయి. ఇది ప్రభుత్వానికి, అందరికీ భారమే. ఇండివిడ్యువల్ హౌసెస్ కట్టించాలన్నా చాలా భారమైన విషయం . ఈ విషయం అందరం తెలుసుకొని అర్థం చేసుకొని ముందుకుపోతే మనకు పురోభివృద్ధి జరుగుతుంది. అటువంటి వాటిలో ఇది ఒక మంచి అవకాశము. ఈ అవకాశాన్ని అన్ని ప్రాంతాలలో సరిగా వినియోగించుకోవడం లేదనేది వాస్తవము. నెల్లూరులో ఇచ్చిన ఇళ్ల కంటే అప్లికేషన్లు ఎక్కువగా వచ్చాయి. ఈ పథకం గురించి స్లమ్ దాదాలు ఎక్కువగా విష ప్రచారం చేస్తున్నారు. ఎందుకంటే ఈ స్లమ్ దాదాల నుండి పేదవాడి జీవితం నుండి బయట పడతుందనే భయంతో లబ్ధిదారులకు భయం కలిగిస్తున్నారు. దీని వల్ల అందరూ కీడు శంకిస్తున్నారు. అటువంటి వాటిలో బ్యాంకర్సు లోనింగ్ చేయడానికి సరిగా ముందుకు రావడం లేదు. దాని వల్ల కాంట్రాక్టర్సు ముందుకు రావడం లేదు. కాంట్రాక్టర్సును, బ్యాంకర్సును సమన్వయం చేసి కలెక్టర్లకు బాధ్యత అప్పచెప్పి స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రతి ఒక నగరంలో ముందు ఒక కన్‌స్ట్రక్షన్ స్టార్ట్ చేస్తే మిగిలిన వాటికి అవకాశం వస్తుంది. నగరానికి అత్యంత చేరువలో ఉన్న ప్రాంతాలలో వాటిని రాజీవ్ గృహ కల్ప పథకం ద్వారా ఇళ్లు కడితే మంచి అవకాశం వస్తుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) : రాజీవ్ గృహకల్ప హౌసింగ్ కోసం చిన్న చిన్న పట్టణాలలో చాలా ఇబ్బందికరంగా ఉంది. అక్కడున్న పేద వారు గేదెను సాదుకోవడనికి, చేతి వృత్తి పనులు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 1ప్లస్1, 2 ప్లస్ 3 అనేది దానివల్ల వాళ్లు కొంచెం ఇబ్బంది పడుతున్నారు. చిన్న టౌన్సులో రాజీవ్ గృహకల్ప లోన్సు ద్వారా ఇండివిడ్యువల్ హౌసెస్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. పెద్ద టౌన్సులో సైట్ ప్రాబ్లమ్ వల్ల ఎక్కువ విలువైన భూములుంటాయి. కార్పోరేషన్ ఉన్న చోట 1 ప్లస్1 , 2 ప్లస్ 3 తీసుకొంటే బాగుంటుంది. దీని విషయంలో ప్రభుత్వం ఆలోచించి సబ్సిడీ కూడా అదనంగా ఈ విషయంలో మొత్తం లోన్ ఇప్పిస్తే బాగుంటుంది. పేదవారు కుటుంబాన్ని గడపడం చాల కష్టం . సబ్సిడీ కొంచెం ఉండాలి. కేవలం ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై, రోడ్సు మాత్రమే కల్పిస్తామని అన్నారు. సబ్సిడీ కూడా 50 శాతం ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: రాజీవ్ గృహకల్ప పథకంనకు సంబంధించి హైదరాబాదులో ఐదు లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీనికి సమన్వయం చేసి పూర్తి చేయడంలో డిలే చేస్తున్నారు. మొత్తంగా 2, 3 సార్లు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేశాము. ఈ ప్రాసెస్ చేయడంలో డిలే అవుతుంది. రెవిన్యూ , హౌసింగ్ 2, 3 డిపార్ట్‌మెంట్స్‌ను కోఆర్డినేట్ చేసి చేస్తే బాగుంటుంది. రంగారెడ్డి, హైదరాబాదుకు సంబంధించిన సమస్యచాలా జటిలంగా , గందరగోళంగా ఉంది. ప్రభుత్వం దీనికి యాక్షన్ ప్లాన్ తయారు చేస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో 140 గజాలు, 120 గజాలు చిన్న గృహాల పేరుతో చిన్న చిన్న

గృహాలు ఇవ్వడం వల్ల వారికి ఇబ్బంది కరంగా ఉంది. వ్యవసాయం ప్రధానమైన వృత్తి . కాబట్టి ఈ పథకం చక్కగా అమలు చేసే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎమ్.నర్సింహ (ఇబ్రహీంపట్నం ): అధ్యక్షా, రాజీవ్ గృహ కల్ప హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలో ఉంది. రంగారెడ్డి జిల్లాలో రాజీవ్‌గృహకల్ప మొట్టమొదట ప్రారంభించడం జరిగింది. రోజువారీ కూలీ చేసుకునే పేదలకు ఇది ఉపయోగ పడడం లేదు. మొదట రు.1000లు కట్టి తరువాత రు.6 వేలు కట్టి అది పూర్తి అయ్యేసరికి రు.1.35 లక్షలు అవుతుంది. దీని ఎక్స్‌టెన్షన్ 60 గజాల వరకు పెంచి వ్యవసాయ కార్మికులకు పేదలకు పూర్తిగా సబ్సిడీ ఇవ్వాలని సిపిఎమ్ పార్టీ తరపున కోరుతున్నాను.

ఉ.8.40

ఇది భవిష్యత్తులో బాగా ఉపయోగపడుతుంది. ఈ రకంగా చేస్తే బాగుంటుందని చెప్పి తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్ ): అధ్యక్షా, ఈ పథకం మంచి పథకం. ముఖ్యమంత్రి గారు చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌కు, సికింద్రాబాద్‌కు ఈ పథకం చాలా మంచిగా ఉపయోగపడుతుంది. ఇక్కడ ఇళ్లు లేక చాలామంది అద్దెలకు వుంటున్నారు. ఈ విధంగా అద్దెలు కట్టే శక్తి లేనివారు వెయ్యి రూపాయలు కడితే మిగతా మొత్తం గవర్నమెంట్ సమకూర్చి, వారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తుంది. ఇది చాలా సంతోషకరమైన విషయం. కాని ఈ విధంగా కట్టే ఇళ్లు నాలుగు అంతస్తులుగా కడుతున్నారు. ఈ నాలుగు ఫ్లోర్స్‌కు నీరు ఎక్కడం లేదు. బిందెలెత్తుకొని ముసలివాళ్లు, చేతకాని వారు పైకి ఎక్కాలంటే చాలా కష్టమవుతుంది. వన్ ప్లస్ టూ వుండి, మొత్తం మూడు అంతస్తులుగా వుంటే సరిపోతుంది. కట్టే ఇళ్లకు కొంచెం స్థలం ఎక్కువగా వుంటే బాగుంటుంది. మరీ తక్కువగా కట్టడం వలన చిన్నవిగా వుండి, చాలా ఇబ్బంది అవుతుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఒక లక్ష మందికి ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి సంబంధించిన అప్లికేషన్స్‌ను కూడా తీసుకున్నారు. వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పి, వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట ) : అధ్యక్షా, ఇప్పుడు, ఇంతవరకు ఏ జిల్లాలో కట్టారు? ఎంత ఖర్చు అయింది అనే దానికి సంబంధించిన వివరాలు దయచేసి మంత్రిగారు చెప్పాలి. మా వరంగల్ జిల్లాలో అయితే పాత వాటికే బిల్లులు ఇవ్వడం జరుగుతుంది. కొంత పర్సెంటేజీని అధికారులు తీసుకుంటున్నారో, ప్రజా ప్రతినిధులు తీసుకుంటున్నారో అర్థం కావడం లేదు. 20,30 శాతం వరకూ అధికారులు, ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై, వాళ్లే డబ్బు తీసుకొని, కట్టిన ఇళ్లకే బిల్లులు ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ఇంత వరకూ ఎన్ని బిల్లులు అయినాయి? మీరు కొత్తగా కట్టిన ఇళ్లు ఎన్ని? ఈ విషయాలకు సంబంధించిన లెక్కలు చెబితే బాగుంటుందని చెప్పి నేను కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్ ) : అధ్యక్షా, ఈ రాజీవ్ గృహ కల్ప పథకం మంచి పథకం. దీనికి సంబంధించిన దరఖాస్తులు వచ్చినప్పటికీ, ఇంకా వాటికి సంబంధించిన పూర్తి వెరిఫికేషన్ కాలేదు. ఈ పథకానికి సంబంధించి ఈ రోజున హైదరాబాద్‌లో సుమారు 60,70 వేల దరఖాస్తులు వున్నాయి. ఈ అప్లికేషన్స్‌ను వెరిఫై చేసేందుకు గాను కలెక్టరేట్‌లో ఒక సపరేట్ సెల్ వుంటే బాగుంటుంది. ఆ విధంగా కాకుండా మిగతా స్టాఫ్‌కి ఎటాచ్ చేస్తున్నారు. ఇది ఒక మంచి పథకం. దీనిని విజయవంతముగా పూర్తి చేయాలంటే ఒక టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకోవాలి. గత సంవత్సరం తీసుకున్న అప్లికేషన్స్‌కి ఇంత వరకూ వెరిఫికేషన్ చేయకపోతే ఎప్పుడు కడతారు? ఏ విధంగా కడతారు? దానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ లేదు కాబట్టి ఒక టైం బౌండ్ ప్రోగ్రాంను పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ పథకంలో పేదలకు ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుంది కాబట్టి కొంతలో కొంత వారికి సబ్సిడీ ఇవ్వవలసిన అవసరమున్నది. ఎందుకంటే ఈ విధంగా సబ్సిడీ లేని పథకంను ఎప్పుడూ చూడలేదు.

మొదటిసారిగా దీనిసే చూస్తున్నాము. గవర్నమెంట్ చేస్తున్నటువంటి హౌసింగ్ స్కీంలో ప్రభుత్వ పరంగా ఏ రకమైన సబ్సిడీ లేకుండా, టోటల్‌గా బెనిఫిషియర్స్ బ్యాంకుల లోన్స్ మీదనే ఆధారపడి కడుతున్నటువంటి స్కీం ఇది. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం కొంతైనా సబ్సిడీ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర్ రావు (బుగ్గారం ) : అధ్యక్షా, ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న రాజీవ్ గృహ కల్ప పథకం చాలా మంచి పథకం. మా నియోజక వర్గములో బీడీ కార్మికులు వున్నారు. వారు అద్దెలకు ఇళ్లల్లో వుంటున్నారు కాబట్టి ఈ పథకం వారికి చాలా ఉపయోగకరంగా వుంది. వారందరూ కూడా డబ్బులు కట్టారు. చాలా మంది చెప్పినట్లుగా 140,150 గజాలకు బదులు గతంలో మాదిరిగానే రెండు గుంటలు ఇస్తే బాగుంటుంది. సాధారణంగా ప్రతి వారికీ బర్రె తప్పకుండా వుంటుంది. బర్రెలను కట్టివేసేందుకు అయినా స్థలం కావాలి. దాని గురించి మరియు సబ్సిడీ గురించి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

గౌరవ సభ్యులు : అధ్యక్షా, ఈ టౌన్‌లో పేద ప్రజలకు సంబంధించి ఇది చాలా మంచి పథకం. కాని లబ్ధిదారులు ఎన్నిక అయినప్పటికీ కూడా ఇప్పటి వరకూ చేయకపోవడానికి కారణాలు తెలియలేదు. హౌసింగ్ వారికి, బ్యాంక్ వారికి మధ్యన సమన్వయ లోపముతో ఇప్పటి వరకూ ఎక్కడా కూడా పని మొదలు కాలేదు. ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేసి కూడా చాలా రోజులు అయింది. వెంటనే ఆ పనులు మొదలయ్యేటట్లు చర్యలు చేపట్టాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ స్కీంను, కార్యక్రమమును అభినందిస్తూ, ఆహ్వానిస్తూ త్వరగా పూర్తి చేసి, పేదలకు అందించాలనేటటువంటి విషయాన్ని గౌరవ సభ్యులందరూ ప్రభుత్వానికి తెలియజేశారు. తప్పకుండా వారి ఆలోచన ప్రకారంగా త్వరగా పూర్తి చేయడానికి ఏర్పాటు చేస్తున్నాము. సబ్సిడీ కొంత ఇస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు కొంతమంది అడిగారు. అన్ని సౌకర్యాలు కల్పించడానికి ఒక్కొక్క ఇంటికి సుమారు 20,25 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని బెనిఫీషియర్స్ పైన వేస్తే ఆ మొత్తం లక్ష రూపాయల వరకూ వెళుతుంది. అందువలన లక్ష రూపాయలు అయ్యే దానికి ప్రభుత్వం 20,25 వేల రూపాయలను భరించి ఆ సౌకర్యాలను అందజేస్తుంది. కాబట్టి దానిని సబ్సిడీగా స్వీకరించవలసినటువంటి అవసరం వుంది. అయినప్పటికీ కూడా మీరు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొని ముందు రోజులలో పరిశీలిస్తాము.

బ్యాంకు ఫైనాన్స్ గురించి వివేకానందరెడ్డి గారు మాట్లాడుతూ జాప్యం జరగడం, సమన్వయ లోపం అనే విషయాలను గురించి చెప్పారు. ఈ పథకాన్ని ప్రారంభించి నాలుగైదు మాసాలు అయింది. దీనిని మీరు జాప్యం అని అనుకోవలసిన అవసరం లేదు. మేము ఆగస్ట్ మాసంలోనే ఆర్డర్స్‌ను జారీ చేశాము. ఆ తరువాత వచ్చిన కోడ్ మూలంగా ఇవన్నీ కొంచెం ఆలస్యమయినవి. ఈ మధ్యన గత నాలుగు రోజుల క్రితం కూడా జిల్లా స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో బ్యాంకర్స్‌తో సమావేశం పెట్టి, వారు వెంటనే లోన్స్ ఇచ్చేటట్లుగా, వెంటనే రిలీజ్ చేసేటట్లుగా ఏర్పాటు జరుగుతుంది. ఫైనాన్స్‌కి ఇబ్బంది లేకుండా వుండేటట్లుగా జరుగుతుందని చెప్పి హామీ ఇస్తున్నాను. ఇండివిడ్యువల్ హౌసెస్‌ను కన్‌స్ట్రక్షన్ చేస్తే బాగుంటుందని కొందరు గౌరవ సభ్యులు మాట్లాడారు. వారికి బర్రెలు, దూడలు వుంటాయని అన్నారు. పల్లెటూళ్లల్లో ఈ విధంగా వుండటం వాస్తవం. ఈ రాజీవ్ గృహ కల్ప పథకం ఎక్కువగా జనాభా వున్న పట్టణాలకు, గ్రామాలకు పరిమితం కాబట్టి అక్కడ భూమి విలువ చాలా ఎక్కువగా వుంటుంది. అంత ఎక్కువ విలువతో భూమిని కొని ఇవ్వడం కష్టమవుతుంది. ఈ పరిస్థితులలో మాత్రమే ఎ + 1,2,3 ని తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ కూడా ప్రభుత్వం రిలాక్సేషన్ చేసింది. ఒకవేళ భూమి అందుబాటులో వుంటే వారికి ఎ + 1 కే పరిమితమై, వారికి ఇవ్వడానికి కూడా ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లను మంజూరు చేశాము. ఈ లక్ష ఇళ్లలో తొంభయి తొమ్మిది వేల మందిని ఐడెంటిఫై చేశాము. హైదరాబాద్‌లో చాలా త్వరగా పని జరుగుతుంది. సాధ్యమైనంత వరకూ పని పూర్తవుతుంది. ఇందులో కొన్నింటికి లబ్దిదారులను ఎంపిక చేశాము గాని 50,60 వేల మందికి మాత్రమే భూమి ఎవైలబుల్‌గా

వుంది.  ఇంకొక నలభై వేల మందికి భూమి లభించవలసి వుంది. దాని కొరకు సెర్చ్ చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

ఆ తరువాత జాప్యమును నివారించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని వెంకట రెడ్డి గారు చెప్పారు.  సాధ్యమైనంత వరకూ ఎక్కడా కూడా ఆలస్యం లేకుండా జిల్లా స్థాయిలో పది కోట్ల రూపాయల వరకూ వారే పనులు మంజూరు చేయడానికి డిస్ట్రిక్ట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.  ఆ తరువాత నామినేషన్‌కు పర్మిషన్ ఇవ్వడమైనది.  గత రెండు మాసాల నుండి నెలకు, పదిహేను రోజులకు ఒకసారి రివ్యూ చేస్తూ, ఈ పనిని ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రయత్నం జరుగుతుంది.

వరంగల్ జిల్లా విషయం గురించి గౌరవ సభ్యులు అడిగారు.  అక్కడ రెండువేల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. రెండు వేల ఇళ్లలో 1024 ఇళ్లకు మాత్రమే భూమి ఎవైలబుల్‌గా వుంది.  అంతవరకూ టెండర్లను పిలిచాము.  మిగతా వాటికి భూమి కొరకు సెర్చ్ చేస్తున్నామనే విషయాన్ని గమనించండి.  ఈ పథకానికి సంబంధించి ఆగస్ట్ మాసములో నిర్ణయం తీసుకోవడం జరిగింది. సెప్టెంబరు నెలలో ఎలక్షన్స్ జరిగాయి.  ఇది అక్టోబరు నెల. నెలా, రెండు నెలల్లో మీకు ఇళ్లు కనిపించాలంటే చాలా కష్టం.  పని మాత్రం చాలా త్వరగా సాగుతుందనే విషయం తెలుసు.  మళ్లీ సమావేశం నాటికి గృహాలను కూడా చూసి వచ్చి, సభ్యులు మాట్లాడినట్లయితే, ఇందులో ప్రభుత్వ లోపం ఏదైనా వున్నట్లయితే సరిచేస్తాము.

ఉ. 8.50

## పోలవరం ప్రాజెక్టుపై ఎత్తిపోతల పథకాలు

ప్రశ్న నెం. 2(3798)

సర్వశ్రీ ఎస్. మారుతి (చొప్పదండి), వై. రామకృష్ణుడు (తుని), కె. సుబ్బారాయుడు (నర్సాపురం), సిహెచ్. బాబు రమేష్ (రంపచోడవరం), శ్రీమతి పి. సుజాత (ఆచంట), వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) – గౌరవనీయులైన భారీ, సాగునీటి శాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఏ ఉద్దేశ్యంతో  పోలవరం ప్రాజెక్టు పుష్కర ఎత్తిపోతల సాగునీటి పథకాలు, తాడపూడి ఎత్తిపోతల సాగునీటి పథకాలను చేపట్టడం జరిగింది?

ఆ) పోలవరం ప్రాజెక్టు కొనసాగుతుండగా ఎత్తిపోతల సాగునీటి పథకాలను చేపట్టిన విషయం వాస్తవమేనా?

ఇ) ఏదో ఒక వైపున దాదాపుగా 100 కి.మిల పోలవరం ప్రాజెక్టులకు కుడివైపున, ఎడమ వైపున రెండు, రెండు కాలువలు అవసరమైన విషయానికి సంబంధించిన కారణాలు ఏమిటి?

**భారీ, సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

అ) ఈ క్రింది ఉద్దేశ్యాలతో పోలవరం ప్రాజెక్టును మంజూరు చేయడమయింది.

1. పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలలోని మెట్టప్రాంతాలకు సాగునీటి ప్రయోజనాలను  కల్పించడానికి ఒక బహుళ సాధక ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టును ఉద్దేశించడమయ్యింది.
2. మార్గం వెంబడి గల 540 గ్రామాలలోని 28 లక్షల జనాభాకు త్రాగు నీరును సరఫరా చెయ్యడంతోపాటు విశాఖపట్నం  టౌన్‌షిప్ లోని పరిశ్రమలకు, స్టీలు ప్లాంటుకు 23.44 టి.యం.సిల నీటిని సరఫరా చేయడం.
3. 960 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో జల విద్యుత్ ఉత్పాధన.
4. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, రిక్రియేషన్ ప్రయోజనాలను సమకూర్చడం.

5. 80 టి.యం.సిల గోదావరి జలాలను కృష్ణానదికి మళ్లింపు.

పుష్కర ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ఈ క్రింది వాటిని సమకూర్చడానికి మంజూరు చేయడమయింది.

1. పోలవరం ప్రాజెక్టు ఆయకట్టులో భాగం అయిన దాదాపు 1.00 లక్షల ఎకరాలకు ముందుగా సాగునీటి ప్రయోజనాలను సమకూర్చడం.
2. పోలవరం కాలువ కంటె ఎక్కువ ఎత్తులో ఉన్న దాదాపు 86,000 ఎకరాల మెట్ట ప్రాంతాలకు సాగునీటి సౌకర్యాలను సమకూర్చడం.

తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ఈ క్రింది వాటిని సమకూర్చడానికి మంజూరు చేయడమయింది.

1. పోలవరం ప్రాజెక్టు ఆయకట్టులో భాగమయిన దాదాపు 1.38 లక్షల ఎకరాలకు ముందుగా సాగునీటి ప్రయోజనాలను సమకూర్చడం.
2. పోలవరం కాలువకంటె ఎక్కువ ఎత్తులో ఉన్న దాదాపు 68000 ఎకరాల మెట్ట ప్రాంతాలకు సాగునీటి సౌకర్యాలను సమకూర్చడం.

ఆ) లేదండి. ఎత్తిపోతల సాగునీటి పథకాలను పోలవరం ప్రాజెక్టు మంజూరుకు చాలా ముందుగానే చేపట్టమయింది.

ఇ) లేదండీ. పోలవరం ప్రాజెక్టుకు ఎడమ వైపున, కుడివైపున రెండు, రెండు కాలువలు లేవు. ఒకటి ప్రధాన కాలువ, రెండవది ప్రధాన కాలువకు డిస్ట్రిబ్యూటరీగా ఉంది.

పోలవరం ప్రాజెక్టు క్రింద గల ఆయకట్టులో కొంత భాగానికి ముందుగా ప్రయోజనం పొందేటట్లు చూడడానికి రెండు ప్రధాన కాలువలు వరుసగా 80 కి.మి పొడవు, 95 కి.మి పొడవుతో 8/2003 లో తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకం, పుష్కర ఎత్తిపోతల సాగునీటి పథకాలను మంజూరు చేయడమయింది. ఎత్తిపోతల సాగునీటి పథకాలను రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని పోలవరం ప్రాజెక్టు పూర్తయి, ప్రారంభించిన తరువాత ఎత్తిపోతల సాగునీటి పథకాల ప్రధాన కాలువలను పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువలకు పంపిణి కాలువలుగా చేయాలని ప్రతిపాదించడమయిది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ పోలవరం ప్రాజెక్టనేది చాలా మంచి ప్రాజెక్టు, ఇందులో ఏ అభిప్రాయం లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మించేటప్పుడు కాంప్రిహెన్సివ్‌గా నిర్మిస్తే, బహళ ప్రయోజనాలు ఉండే అవకాశం ఉంటుంది. పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ఏ ఏ స్టేజులలో ఉన్నాయి, దానికి సంబంధించినటువంటి ల్యాండ్ అక్విజిషన్స్‌కి ఎంత డబ్బు ఇచ్చారు? ల్యాండ్ అక్విజిషన్ ఎన్ని ఎకరాలు చేయవలసి ఉంటే ఎన్ని ఎకరాలు అక్వైర్ చేశారు? పనులు ఎంతవరకు వచ్చాయో ఇవన్నీ మంత్రి గారు చెప్పాలి. పోలవరం ప్రాజెక్టుకు రిజర్వాయర్ కట్టకుండా కెనాల్స్ కట్టడం వల్ల ఏమి ఉపయోగం ఉంటుందో కూడా తెలియజేయాలి. రిజర్వాయిర్ కట్టిన తరువాత లెఫ్ట్, రైట్ బ్రాంచ్ కెనాల్స్ కడితే ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయి. రిజర్వాయర్ క ట్టకుండా ఈ కెనాల్స్ కట్టడం వల్ల డెల్టా ఏరియాస్‌లో ఒక అపోహ ఉంది. అక్కడి వాళ్లు దాదాపు కొన్ని సంవత్సరాల నుండి సెకెండ్ క్రాప్ పండించుకుంటున్నారు. కెనాల్స్ కట్టడం వల్ల అక్కడ సెకెండ్ క్రాప్ రాదనే అనుమానం ఉంది.

హౌస్‌కి సబ్మిడ్ చేసిన పాలసీలలో  సెకెండ్ క్రాప్ విషయమై ఏమి మాట్లాడలేదు. దానిని క్లారిఫై చెయ్యాలని మంత్రి గారిని అడుగుతున్నాను.  పోలవరం ప్రాజెక్టుకి ఎంత ల్యాండ్ అవసరం ఉంది, ఎంత అమౌంట్ కావాలనేది  మంత్రి గారు చెప్పాలి. పోలవరం, పుష్కర్, తాటిపూడి  ఈ మూడు చెయ్యడం వల్ల ల్యాండ్ ఎక్కువగా పోతుంది.  దాదాపు 45 వేల ఎకరాలు రెండు కెనాల్స్ వల్ల  పోతుంది.  పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ వైడెన్ చేసుకోమని అదే విధంగా  తాటిపూడి భవిష్యత్తులో వైడెన్ చెసుకుని పోలవరం ప్రాజెక్ట్ క్రింద కన్‌వర్ట్ చేసుకుంటే బాగుంటుందని రైతులు చెబుతున్నారు, ఎక్స్‌పర్ట్స్ కూడా చెబుతున్నారు.  పొలిటికల్ పార్టీస్ అన్నీ చెబుతున్నాయి.  ఫస్ట్ పోలవరం రిజర్వాయర్ ముందు కట్టుకొని, పుష్కర్, తాటిపూడి వైడెన్ చేసుకుంటే  ల్యాండ్ అక్విజిషన్‌లో  ఖర్చు కూడా తగ్గుతుంది.  వంద కోట్లు ఆదా అవతుందనే అంచనా ఉంది.  ఆ విధంగా చేస్తే బాగుంటుంది. ఒక వైపు పుష్కర్, తాటిపూడి పనులు జరుగుతున్నటువంటి సంధర్భాలలో పోలవరంకి ప్యారలెల్ కెనాల్స్ పెట్టి  దానికి డబ్బు వెచ్చించారు. పోలవరం ఎప్పుడు కంప్లీట్ అవుతుందో తెలియదు, అక్కడ రైతులకు నలభై వేల ఎకరాలలో భవిష్యత్తులో పంట పండించుకునే అవకాశం లేకుండా  పోయే ప్రమాదం ఉంది.  రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. రైట్ బ్రాంచ్ కెనాల్, లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ పోలవరానికి సంబంధించి త్రవ్వుతున్నారంటే  ఒన్లీ  కాంట్రాక్టింగ్ పర్పస్ కోసం త్రవ్వుతున్నారు తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.  అందుచేత పుష్కర్, తాటిపూడి రెండు కెనాల్స్ ఉన్నాయో, వైడెన్ చేసుకుంటే బాగుంటుందని, నేను అడిగిన విషయాలపై క్లారిఫైచెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, పోలవరం ప్రాజెక్ట్, దానికి ఉన్నటువంటి ఆవశ్యకత అందరికీ తెలిసిందే. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు కడుతున్నారు.  పోలవరం ప్రాజెక్టు కట్టడం వల్ల  276 గిరిజన గ్రామాలు మునిగిపోతాయి.  9 మండలాలైతే పూర్తిగా మునిగిపోతాయి.  అందులో 5 మండలాలైన కూనవరం, వి.ఆర్.పురం,  వేలేరుపాడు, కుకినేరు, దేవిపట్నం మునుగుతున్నాయి. కుడి, ఎడమ కాలువలు మొదలుపెట్టారు.  ఒకటి నేల కోట వైపు మరొకటి రామాయం పేట వైపు  మొదలు పెట్టారు.  పుష్కర ఎత్తిపోతం పథకం  చూసాము. పోలవరం ప్రాజెక్ట్ వల్ల నష్టం ఉందంటే,  పాద యాత్ర ద్వారా గ్రామగ్రామాన తిరిగి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నాను. పుష్కర ఎత్తిపోతల పథకం 290 కోట్ల రూపాయాల పథకం, రెండున్నర  లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి.  పోలవరం ప్రాజెక్టు మాత్రం పది వేల కోట్ల అంటున్నారు. తాటిపూటి ఎత్తిపోతల పథకం, పుష్కర్ ఉన్నటువంటి పరిస్థితులలో వీటన్నింటినీ నివృత్తి చెయ్యాలి.  పోలవరం ప్రాజెక్టు వల్ల చాలా గ్రామాలు మునుగుతాయి.  ప్రభుత్వానికి కూడా నేను విన్నవించడం జరిగింది.  డిజైన్ మార్చమని చెప్పాము. గ్రామాలు మునగకుండా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.  మీరు  ఏ కాలవైనా త్రవ్వండి, ముందు పోలవరం ప్రాజెక్టు అంశాన్ని తేల్చిన తరువాత చెయ్యండి. ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసారు. ముందు స్థానిక ఎం.ఎల్.ఏలమైన  నేను,  పాయం వెంకటేశ్వర్లు, రమేష్ గారు మా సలహాలు తీసుకోకుండా  ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసారు.  ఆ కమిటీ సీనియర్ ఆఫీసర్ లవకుశ రెడ్డి వరదలు వచ్చినప్పుడు చూసారు.  మా ప్రాంత ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు.  పోలవరం ప్రాజెక్ట్ డిజైన్ విషయం తేల్చిన తరువాత  మిగతావి టేకప్ చెయ్యాలి లేకపోతే మా గిరిజన గ్రామాలు, 35 ఆశ్రమ పాఠశాలలు అన్నీ మునిగిపోతాయి.  ఆ నాటికి ఈనాటికి చూస్తే కొన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందింది.  కాబట్టి మా ప్రాంతం అంతా మునగకుండా ఉండడానికి డిజైన్ విషయం తేల్చండి. తేల్చిన తరువాత కలువలు త్రవ్వాలని కోరుతూ మేము అడిగిన వాటికి  మంత్రి గారు స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఉ.9.00

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు, మిత్రులు రామకృష్ణుడుగారు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు.  ల్యాండ్ ఎక్విజిషన్ ఏ మేరకు జరిగింది, పనులు ఏ స్టేజీలో ఉన్నాయి అని అడిగారు.   As far as the land acquisition is concerned, తాటిపూడి ఎత్తిపోతల పథకం కొరకు 200 ఎకరాలు, పుష్కర ఎత్తిపోతల పథకానికి 400 ఎకరాలు అక్వయిర్

చేయవలసి ఉంది. తాటిపూడి పథకాన్ని 2006 మార్చి వరకు, పుష్కర ఎత్తిపోతల పథకం 2006,జూన్ వరకు పూర్తి కాబడతాయి. అదే విధంగా పోలవరం రైట్ మేయిన్ కెనాల్ నిర్మాణం కొరకు 13 వేల ఎకరాలు సేకరించవలసి ఉంది. అందులో 1500 ఎకరాల భూమి ఇప్పటికే సేకరించబడింది. మిగతా భూముల సేకరణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. లెఫ్ట్ మేయిన్ కెనాల్ నిర్మాణం కొరకు 13 వేల ఎకరాల భూమి సేకరించవలసి ఉంది. అందులో ఇప్పటికే 500 ఎకరాలు సేకరించగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1,38,000 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు గాను 27-8-2003 తేదీ గల జి.ఓ.నంబరు 127 ద్వారా అనుమతి ఇవ్వబడింది. అదే విధంగా మరో 68 వేల ఎకరాల మెట్ట ప్రాంతాలకు కూడా సాగునీరు కల్పించే ఉద్దేశ్యంతో 20-1-2004 తేదీ గల మరో జి.ఓ. నంబరు 9 జారీ చేయడమయింది. అదే విధంగా మిగతా కెనాల్స్‌కు, సెకండ్ లిఫ్ట్స్‌కు తరువాత ఇచ్చారు. పుష్కర ఎత్తిపోతల విషయానికి వస్తే, దీనికి 27-8-2003 తేదీ గల జి.ఓ. నంబరు 126 ద్వారా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడమయింది. 23-01-04వ తేదీన అగ్రిమెంట్ కుదుర్చుకోవడమయింది. అలాగే సెకండ్ లిఫ్ట్‌కు 30-10-2003 తేదీ గల జి.ఓ. నంబరు 167 ద్వారా అనుమతి ఇవ్వడమయింది. పోలవరం ప్రాజెక్టును చేపట్టేందుకు ఆలోచన చేయలేని సందర్భంలో , కొన్ని ప్రాంతాలకు అయినా ఎత్తిపోతల ద్వారా ఆ ప్రాంతాలకు సాగునీరు అందించే కార్యక్రమానికి గత ప్రభుత్వంలోనే శ్రీకారం చుట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే ఒకవైపు పెండింగు ప్రాజెక్టులతోపాటు, దుమ్ముగూడెం, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్ 2, 3, ఎల్లంపల్లి ప్రాజెక్టులను చేపట్టే నేపథ్యంలోనే పోలవరం ప్రాజెక్టుకు కూడా అంకురార్పణ జరిగింది. దీనిలో భాగంగా ఇప్పటివరకు స్పిల్ వే, రైట్ మేయిన్ కెనాల్, లెఫ్ట్ మేయిన్ కెనాల్ నిర్మాణాలకు శాంక్షన్స్ ఇవ్వబడి, టెండర్లు పిలవడమయింది. రాక్ ఫిల్డ్ డామ్, పవర్ హౌజ్‌కు కావలసిన పనుల గురించి నోటిఫికేషన్ జారీ చేయడమయింది. దేశ, విదేశాల నుండి అభ్యర్థనలు వచ్చాయి. 13-10-2005 తేదీ బిడ్స్ సేకరణకు ఆఖరు తేదీ. కేవలం కాల్వలు త్రవ్వే కార్యక్రమం చేపట్టడం వల్ల రాక్ ఫిల్డ్ డ్యామ్ నిర్మాణం చాలా ఆలస్యమవుతోందని, ఇది కేవలం కంట్రాక్టర్లకు మేలు చేసే పథకమని సభ్యులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు. ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు చేపట్టి 20 సంవత్సరాలు అయినా, ఇప్పటి వరకు ఇంకా కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్రవ్వుతూనే ఉన్నారు. కాబట్టి గత అనుభవాలను దృష్టిలో పెట్టుకునే ఒక Comprehensive view తీసుకుని ఈ కార్యక్రమాలు చేసే సందర్భంలో ఇలాంటి ఆరోపణలు, ఇలాంటి అవాస్తవాలు తగవని మనవి చేస్తున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానంగా, పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనాలను కల్పించడానికి ఈ పోలవరం ప్రాజెక్టు ఉద్దేశించడమయిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యం, ఆలోచన మంచిదే. కాని ఈ ఉద్దేశ్యం వల్ల మా ఖమ్మం జిల్లాలోని నా నియోజకవర్గమైన బూర్గంపహాడ్‌తోపాటు, భద్రాచలం నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు, ఆదివాసులు ఎక్కువగా నివసించే ప్రాంతాలు మునిగిపోతాయి. దాదాపు ఏడు మండలాలలోని 205 గిరిజన గ్రామాలు ముంపుకు గురవుతాయి. దాదాపు లక్ష మంది పైగా జనాభా నిర్వాసితులయ్యే ప్రమాదం ఏర్పడబోతుంది. వ్యవసాయ పరంగా చూసినట్లయితే లక్ష ఎకరాలకు పైగా నష్టం వాటిల్లుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకునే 40 సంవత్సరాల కిందటనే శ్రీరామపాద సాగర్ పేరుతో ప్రాజెక్టు డిజైన్ చేయబడింది. దీనిని రీడిజైన్ చేయాలని మా ప్రాంత గిరిజనులు కోరుతున్నారు. సాధ్యమైనంత మేరకు ప్రాజెక్టు ఎత్తు తగ్గించి, అతి తక్కువ ప్రాంతం ముంపుకు గురయ్యే విధంగా ప్రాజెక్టు డిజైన్‌లను మార్చాలని ఏదయితే డిమాండ్ ఉందో, దానికనుగుణంగా ప్రాజెక్టు డిజైన్‌ను మార్చవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి, మా పార్టీ తరఫున రెండు టీములుగా ఏర్పడి, భద్రాచలం, బూర్గంపహాడ్ నియోజకవర్గాల్లో పది రోజుల పాటు పాదయాత్రలు కూడా నిర్వహించాము.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు రావడం లేదనే కారణంతో తాటిపూడి, పుష్కర ఎత్తిపోతల నిర్మాణాలకు గతంలో శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పోలవరం మేయిన్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రక్కన పెట్టి, కుడి, ఎడమ కాలువల త్రవ్వకానికి అంకురార్పణ చేసింది. లెఫ్ట్ మేయిన్ కెనాల్‌కు రూ.1370

కోట్లు ఖర్చు అవుతుందని గత అసెంబ్లీ సమావేశాల్లో అనౌన్స్ చేయడమయింది. అయితే ఇటీవల కొంత మంది ఇంజనీర్లు అది సుమారు 2 వేల కోట్లకు చేరుకుందని మాతో చెప్పడమయింది. అంటే కేవలం అయిదారు నెలల్లోనే 1370 నుండి 2 వేల కోట్ల రూ.లకు ఎట్లా పెంచారు? దానిని మంత్రిగారు స్పష్టం చేయాలి. రెండవది, ఎడమ కాలువ నిర్మాణం కోసం ఎంత భూమిని సేకరించారో కూడా చెప్పవలసిన అవసరం ఉంది. మంత్రిగారు ఇప్పటికే 500 ఎకరాలు సేకరించారని చెప్పారు. అందులో ఎంత గవర్నమెంట్ ల్యాండ్ ఉంది, ఎంత ప్రయివేట్ ల్యాండ్ ఉంది, రైతులకు ఎంత నష్టపరిహారం చెల్లించారో స్పష్టంగా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : స్పీకర్ సార్, పోలవరం ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారుచేసిన సందర్భంగా మొత్తం ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు అని ప్రతిపాదిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంబంధిత శాఖల అనుమతుల కొరకు మన ప్రభుత్వం పంపింది. అది జరిగి 40 సంవత్సరాలైంది. అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. గత 40 సంవత్సరాల నుండి కేంద్ర పర్యావరణ శాఖ నుండి కాని, ఫారెస్టు డిపార్టుమెంట్ నుండి కాని, సోషల్ జస్టిస్ డిపార్టుమెంటు నుండి కాని అనుమతులు తెచ్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. 40 సంవత్సరాల నుండి కేంద్రం వద్ద పెండింగులో ఉంది అంటే, ముంపుకు గురయ్యే పేద గిరిజన కుటుంబాలకు సక్రమంగా పునరావాసం జరగదు, మనం ప్రతిపాదించిన ఏడున్నర లక్షల ఎకరాల ఆయకట్టు సామర్థ్యం వల్ల గ్రామాలకు గ్రామాలు, మండలాలకు మండలాలు ముంపుకు గురవుతాయి, విస్తారమైన అటవీ భూమి ముంపుకు గురవుతాయనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదు. ఈ రోజు మరి మన ప్రభుత్వం ఏడున్నర నుండి దాదాపు 17 లక్షల ఆయకట్టుకు, అంటే రైట్ మేయిన్ కెనాల్ కింద దాదాపు 8, లెఫ్ట్ మేయిన్ కెనాల్ కింద దాదాపు 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు వీలుగా పథకం రూపకల్పన చేశారు. ఏడున్నర లక్షల సామర్థ్యానికే కేంద్ర ప్రభుతం నుండి పర్మిషన్ రాని సందర్భంలో పదిహేడున్నర లక్షల ఎకరాల సామర్థ్యంతో భవిష్యత్తులో పోలవరంకు కేంద్ర ప్రభుత్వం నుండి పర్మిషన్ వచ్చే అవకాశం లేనే లేదు. కారణం ఏమిటంటే, మండలాలకు మండలాలే మునిగిపోతాయి. గిరిజన కుటుంబాలన్నింటికి పునరావాసం సక్రమంగా కల్పించలేరు. కల్పిస్తారనే ధీమా, నమ్మకం కేంద్రప్రభుతానికి కలుగలేదు. కాబట్టే పర్మిషన్ రాదు. కాబట్టి మేము దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. సామర్థ్యం పెంపు వల్ల ఖమ్మం జిల్లాలోని ట్రైబల్ ఏరియాకు చాలా నష్టం జరుగుతుంది. ఇంకొక విషయం అధ్యక్షా. మేయిన్ ప్రాజెక్టును చేపట్టేందుకు హైకోర్టు స్టే ఇచ్చింది. అటువంటప్పుడు కాలువలు త్రవ్వుకొనేందుకు పర్మిషన్ ఎక్కడిది? కాలువల నిర్మాణం మేము పూర్తి చేసేశాము, నిర్మాణం అయిపోయింది, కాబట్టి మాకు ప్రాజెక్టు నిర్మాణానికి అవకాశం ఇవ్వమని కోరడానికి కోర్టు ముందుకు వెళ్లే అవకాశం కల్పించుకునేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ సంస్థల నుండి పర్మిషన్ లేకుండా ఈ ప్రాజెక్టు పనులు అసలు జరగకూడదు. ఈ విషయమై మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలి.

ఉ.9.10

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ముంపుకు సంబంధించిన విషయం, డామ్ ఎత్తు విషయంలో సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మొట్టమొదట పోలవరం ప్రాజెక్టును ప్రతిపాదించినపుడు, శ్రీరామపాదసాగర్ పేరుతో 296 అడుగుల ఎత్తుకు ఆలోచన చేయడమయింది. ఆ తరువాత దానిని 196 అడుగులకు కుదిస్తే బాగుంటుందనే ఆలోచన చేశారు. చిట్టచివరగా, 1983లో 150 అడుగులకు తగ్గించి, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ఈ మూడు రాష్ట్రాలు కలిసి Tripartite agreement చేసుకుని అతి తక్కువ ముంపుతో తీసుకున్న నిర్ణయం ఇది. ఇది ఈనాడు చేసింది కాదు. ఏదేమైనా సరే, ఆందోళనకు అనుగుణంగా ప్రభుత్వం దీనిని పరిశీలించినపుడు, ముంపు బారిన పడే ప్రాంతాలను, ప్రజల సంఖ్యను తగ్గించే విధంగా చూసేందుకు ఒక కమిటీని వేశారు. దాని గురించి నిన్ననే నేను నా సమాధానంలో చాలా స్పష్టంగా చెప్పాను. 29-8-2005 తేది గల జి.ఓ. ఎం.ఎస్ నంబరు 158 ద్వారా పది మంది సభ్యులతో ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేయడమయింది. మొదటి

సమావేశం కూడా జరిగింది. 150 అడుగుల నుండి ఒక్కొక్క అడుగు ఎత్తును తగ్గించినట్లయితే ఏ మేరకు ముంపు ఉంటుంది, దాని వల్ల ఏ మేరకు నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందనే అంశాలను అధ్యయనం చేయడం జరుగుతున్నది. దాని తరువాత తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా ఒకటి మాత్రం స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇతర రాష్ట్రాల్లో ముంపు లేకుండా చూడటం ఒక ఎత్తు అయితే, మన రాష్ట్రంలో అతి తక్కువ ముంపు ఉండే విధంగా చూడటం మరొక ఎత్తు. ముంపు లేకుండా ఏ ప్రాజెక్టులు కట్టబడవు అని విషయం కూడా మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

అయితే ఇక్కడ లేవనెత్తిన అంశాల మీద స్పష్టంగా తెలియచేస్తాను. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదు.2051 కోట్ల రూ.ల పునరావాస పథకం అమలుకు 24-05-2005 తేదీ గల జి.ఓ. నంబరు 93 ద్వారా శాంక్షన్ ఇవ్వడమయింది. గతంలో ఉన్న వాటి కంటే, ఇప్పుడు ఉన్న పరిసరాల కంటే, మెరుగైన పరిసరాలు, వాతావరణం సృష్టించే విధంగా సౌకర్యాలు కల్పించే విధంగా, రైతులను ఆదుకునేందుకు, చేతివృత్తిదార్లను ఆదుకునేందుకు, సన్న, చిన్నకారు రైతులకు ఇతోధిక లబ్ది చేకూర్చే విధంగా పునరావాస పథకాన్ని అమలుచేయబోతున్నాము. కాబట్టి ఆందోళన అవసరం లేదు. అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ లెఫ్ట్ మేయిన్ కెనాల్ ఎస్టిమేట్స్ రూ.1370 నుండి 2 వేల కోట్లకు ఎట్లా పెరిగిందని అడిగారు. రైట్ మేయిన్ కెనాల్‌కు రూ. 1320 కోట్ల అంచనాలతో 27-7-04 తేదీగల జి.ఓ.నంబరు 74చ అదే విధంగా లెఫ్ట్ మేయిన్ కెనాల్‌కు రూ. 1353 కోట్ల అంచనాలతో 10-9-2004 తేదీ గల జి.ఓ. నంబరు 96 ద్వారా అనుమతులు ఇవ్వడం జరిగింది. కాబట్టి అంచనాలు పెంచారనే దాంట్లో యధార్థం లేదు. ఎక్కడో, ఎవరో అన్న మాటలను, ఎట్టి ఆధారం లేకుండా మీరు అడిగారు. అడగడం మీ బాధ్యత అయినా, సమాధానం చెప్పడం మా బాధ్యత అయినా, ప్రజలకు తప్పుడు సమాచారం చేరే దిశగా ఆధారాలు లేకుండా చెప్పడం మంచిది కాదు.

అలాగే విజయరామారావుగారు కొన్ని విషయాలు అడిగారు. పర్మిషన్ లేదు, పర్మిషన్ రాదు, అనుమతులు లేకుండా 40 సంవత్సరాల నుండి కాలయాపన చేశారని అంటున్నారు. అందులో కొంత వాస్తవం ఉంది అధ్యక్షా. In second part of it, there is some truth. 40 సంవత్సరాల నుండి అనుమతులు రాని మాట యదార్థమే. కాని అనుమతులు రానే రావు అనడం నిజం కాదు. సైట్ క్లియరెన్స్ గత మాసంలోనే వచ్చింది. దానిని యుద్ధ ప్రాతిపదికన తీసుకుని రావడమయింది. అయితే మిగతా క్లియరెన్స్ అన్నింటికి ఈ 16 మాసాల కాలంలో చేయవలసిన అధ్యయనాలు చేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి, హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో మరింత వేగంగా తీసుకుని వచ్చే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. దీంట్లో భాగంగానే ముంపుకు గురయ్యే ప్రాంతాలకు రిహాబిలిటేషన్ ప్యాకేజ్‌ను ప్రకటించడం జరిగింది. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం అధ్యయనం చేసిన తరువాత ఈ నెల 10వ తేదీన పబ్లిక్ హియరింగ్ కూడా జరగబోతున్నది. ఈ రకంగానే గతంలో పులిచింతలకు, దేవాదులకు, తాటిపూడి, పుష్కర ఎత్తిపోతల పథకాలకు గుత్పా లిఫ్ట్ ఇరిగేషన్‌కు అనుమతులు తీసుకుని వచ్చిన విషయాలను గౌ.సభ్యులు మరచిపోయారు. అవన్నీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే తీసుకుని రావడం జరిగింది. కాబట్టి శాపనార్థాలు పెట్టడం నాకు మంచిగా అనిపించడం లేదు. అసలు రానే రావు అని అనడం మంచిది కాదు. ప్రయత్నం చేస్తున్నాము. తప్పనిసరిగా తీసుకుని వస్తాము. తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. న్యాయస్థానాల సూచనల మేరకు, ఆదేశాల మేరకే ప్రభుత్వం పనిచేస్తుంది. ధిక్కరించే అవసరం కాని, వ్యతిరేకించవలసిన అవసరం గాని లేదా మరో రకంగా ఆలోచించవలసిన అవసరం ప్రభుత్వానికి ఏనాడూ లేదు, ఇప్పుడు కూడా లేదు.

(టి.ఆర్.ఎస్. సభ్యుల నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : మేము ప్రొటెస్టు చేస్తాము సార్.

మిస్టర్ స్పీకర్ : ఒక ప్రశ్నకే 40 నిమిషాల టైమ్ అయిపోయింది. ఎస్ ...విజయరామారావుగారు..

డా.జి. విజయరామారావు : సార్, మంత్రిగారు తమ సమాధానంలో ఒక విషయాన్ని మాత్రం స్పష్టంగా ఒప్పుకున్నారు. ఏడున్నర లక్షల ఎకరాల సామర్థ్యంతో ప్రతిపాదించిన పోలవరం ప్రాజెక్టుకు 40 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుండి పర్మిషన్ రాలేదనే వాస్తవాన్ని వారు చెపుతున్నారు. ఏడున్నర లక్షల ఎకరాలకే కేంద్ర ప్రభుత్వం నుండి పర్మిషన్ రాని సందర్భంలో ఇప్పుడు పదిహేడున్నర లక్షల ఎకరాలకు పర్మిషన్ ఎలా వస్తుందని నమ్ముతున్నారు? పర్మిషన్ ఎప్పుడు రావాలి, పనులు ఎప్పుడు చేయాలి? పర్మిషన్ వచ్చే వరకు పనులు ఆపాలి. ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయం చేయనందుకు నిరశనగా మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు వాకౌట్ చేశారు )

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ప్రయోజనాల పరిరక్షణకు త్రిసభ్య కమిటీ

ప్రశ్న నెం. 3(2996)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని) – గౌ.రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ప్రయోజనాలను కాపాడటానికి రవాణా శాఖ కమీషనర్ అధ్యక్షతన ప్రభుత్వం ఒక త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) సదరు సంఘం తన తాత్కాలిక నివేదికను సమర్పించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ తాత్కాలిక నివేదికలో కనుగొన్న అంశాలేమిటి? వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) ఏపిఎస్ఆర్‌టిసి సమస్యలను పరిశీలించడానికి, సంస్థ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి వీలుగా ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (టిఆర్ అండ్ బి), ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి, సి.ఐ.పి. (పరిశ్రమలు, వాణిజ్య శాఖ) మున్నగు వారితో ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఆ) అవునండీ

ఇ) ఉన్నత స్థాయి సంఘం సేవలను రద్దుపరచడమయింది. తాత్కాలిక నివేదికను గుర్తించరాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

ఉ.9.20

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షదాయకం. ఇప్పటికే అనేక సమస్యల్లో ప్రత్యేకంగా ఆర్థిక సమస్యల్లో ఈ సంస్థ మనుగడను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ కమిటీ చేసిన సిఫార్సులను పక్కన పెట్టడం ద్వారా ప్రత్యేక ఉద్దేశ్యం కనబడుతుంది. కొన్ని మౌళిక విషయాలను సభకు తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. 1994వ సంవత్సరంలో కోట్ల విజయభాస్కర రెడ్డి గారి హయాంలో ఆక్యుపెన్సీ రేటు 72 శాతం ఉండగా, క్రమక్రమేణా 97వ సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకు 56 శాతం వరకు పడిపోవడం వాస్తవమేనా? ఒక శాతం

ఆక్యుపెన్సీ రేటు పడి పోతే సంస్థకు 34 కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుంది. దీని పైన ప్రత్యేకంగా మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ఇప్పటివరకు నష్టాల బాట నుండి ఆర్.టి.సి లాభాల బాటలోకి తీసుకురావాలంటే ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో గౌరవ మంత్రి గారు వివరించాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ సంస్థ రాబడి పెరగడానికి, ఆక్యుపెన్సీ పెరగడానికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

డా.జి.కుతూహలమ్మ (వేపంజరి): అధ్యక్షా, ఆర్.టి.సి ప్రయోజనాలను కాపాడడానికి ఈ కమిటీని నియమించారని చెప్పారు. ఈ కమిటీని ఎప్పుడు నియమించారు? మధ్యంతర నివేదిక ఎప్పుడు ఇచ్చారు? రాష్ట్రస్థాయిలో గాని స్థానికంగా గాని ఏ చిన్న అవాంతరం జరిగినా ఆర్.టి.సి పైనే నిరసన తెలుపుతున్నారు. దాని వల్ల అనేక బస్సులు పగిలిపోవడం, నష్టపోవడం జరుగుతుంది. ఆ నష్టాన్ని పూరించకుండా, కొత్త బస్సులు ప్రవేశపెట్టడం లేకం దువల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అటువంటి అవాంతరాలలో జరిగిన నష్టాలను పూరించడానికి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుంది?

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, ఆర్.టి.సి పరిరక్షణకు ప్రభుత్వం కమిట్ అయి ఉంది. వాళ్లు చాలా సమస్యలు చెప్పారు. రెండు ప్రధానమైన అంశాలు ఇక్కడ ఉన్నాయి. ఆర్.టి.సి మీద గత ప్రభుత్వం పెంచినటువంటి ట్యాక్స్ వల్ల ఆర్.టి.సి నష్టాల పాలయ్యిందనేది జగమెరిగిన సత్యం. ఈ ట్యాక్సేషన్ తగ్గించాలని గతంలో పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది, అప్పటి ప్రభుత్వం కొంత కన్సెషన్ ఇచ్చింది. అయితే తమిళనాడులో లాగ కన్సెషన్స్ ఇవ్వాలని ఆర్.టి.సి కార్మిక సంఘాలు కోరుతున్నాయి. వారు సంపాదించినదంతా ప్రభుత్వం తీసుకుని, ఆర్.టి.సిని నష్టాల పాలు చేసింది. ఆర్.టి.సిని కాపాడాలంటే ట్యాక్సేషన్ని తగ్గించాలి, దానికి ప్రభుత్వం ఏమి చెబుతుంది? ఆర్.టి.సికి ప్యారలెల్ సర్వీసెస్ పెరిగిపోయాయి. ఒక శాతం ఒ.ఆర్ తగ్గితే యాభై కోట్ల రూపాయల నష్టం వస్తుంది. ఒ.ఆర్ పడిపోవడానికి కారణాలు అందరికీ తెలుసు. ఒకసారి బయటకి వెళ్లి చూస్తే, లక్డీకపూల్ గాని అమీర్‌పేట్ కాని , ఎస్.ఆర్. నగర్ కాని, కాచిగూడ కాని ఎక్కడకు వెళ్లి చూసినా ప్రైవేట్ ఆపరేటర్స్ ఉంటున్నారు. బస్సులన్నీ రోడ్ల మీదే ఉంటున్నాయి. ప్రభుత్వం ప్రేక్షకుల లాగా చూస్తున్నారు. ఆర్.టి.సిని కాపాడలేదనే అపవాదు గత ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వమైనా ఆర్.టి.సిని కాపాడడానికి, ట్యాక్సేషన్ తగ్గించడానికి ...

(ఇంటరప్షన్స్)

సార్, ఇది చాలా ఇంపార్టెంట్. స్టైక్ నడుపుతామంటున్నారు వాళ్లు. ఒకే నెంబర్‌తో రెండు, మూడు బస్సులు నడుస్తున్నాయి. ఒ.ఆర్‌లను పడగొడుతున్నాయి. ఆర్.టి.సిని నాశనం చేస్తున్నాయి. కాబట్టి తక్షణమే చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఆర్.టి.సి సమ్మె జరిపితే మాకేంటని అనుకోవద్దు. ఆ సమ్మె జరిగితే చాలా మంది ఇబ్బంది పడతారు. కాబట్టి ఆ సమ్మెను నివారించాలని, యూనియన్ వారితో సంప్రదింపులు జరపాలని, తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, సభ్యులడిగినటువంటి క్వశ్చన్స్ అన్నీ కూడా ప్రధానమైన క్వశ్చన్‌కి సంబంధం లేక పోయినా చెబుతాను. వాస్తవాలు ఈ సభ ద్వారా సభ్యులకు, ప్రజలకు తెలియజేయాలని నేను చెబుతున్నాను. ఆర్.టి.సిని స్ట్రెంగ్తెన్ చేస్తామని డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. దానికి కట్టుబడి అధికారంలోకి రాగానే డిసెంబర్‌లో 106 కోట్ల రూపాయల ఇంట్రస్ట్ ఫ్రీ లోన్‌ను ఆర్.టి.సికి ఇవ్వడం జరిగింది. అది చాలదని, ఆర్.టి.సిని ఇంకా స్ట్రెంగ్తెన్ చెయ్యాలని, ఆర్.టి.సి దగ్గర నుండి వచ్చిన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, ఏ రకంగా ఆర్.టి.సిని స్ట్రెంగ్తెన్ చెయ్యాలి, ఏ రకంగా లాభాలలోకి తీసుకురావాలని పరిశీలించి ప్రభుత్వానికి ఒక రిపోర్ట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 19.12.2004న ప్రభుత్వం ఒక హై లెవెల్ కమిటీని వేసారు. ఈ హై లెవెల్ కమిటీ ఇంటీరియం రిపోర్ట్‌ను కూడా 1.4.2005న ఇచ్చింది. కాని అధ్యక్షా, ఆర్.టి.సి యూనియన్స్ అన్నీ కూడా, ఆర్.టి.సి జాయింట్ యాక్షన్ కమిటీగా రూపొంది దాంట్లో వన్ ఆఫ్ ది డిమాండ్ ఈ ఇంటీరియం రిపోర్ట్‌ని రద్దు

చెయ్యాలనేటువంటిది వాళ్ల డిమాండ్‌లో ఒక భాగం. వాళ్లతో చర్చలు జరిపినప్పుడు ఆ కమిటీ రిపోర్ట్‌ని ప్రభుత్వం రద్దు చేసుకుంది. ఎందుకు అడిగారో నాకు తెలియదు కాని ఇంటీరియం రిపోర్ట్ ఇచ్చినటువంటి దాంట్లో ఆర్.టి.సిని పరిరక్షించడానికి మంచి సలహాలున్నాయి. ఆ ఇంటీరియం రిపోర్ట్‌ను వాళ్లు చూసుకొని అడిగారో, చూసుకోకుండా అడిగారో నాకు తెలియదు. ఆర్.టి.సిని పరిరక్షించాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని గౌరవసభ్యులకు చెబుతున్నాను. ట్యాక్సేషన్ తగ్గిం చుకునే విషయంలో గత ప్రభుత్వంలో దగ్గర దగ్గర 24 రోజులు స్ట్రైక్ చేసినప్పుడు 15 నుండి 12.5 శాతం వరకే తగ్గించారు. కాని ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు రూరల్‌లో 12.5 శాతం నుండి 7 శాతానికి తగ్గించారు. అలాగే అర్బన్‌లో 10 శాతం నుండి 5 శాతానికి తగ్గించారు. ఈరోజు వరకు ఆర్.టి.సి నుండి ఒక్క పైసా కూడా మోటార్ వెహికల్స్ ట్యాక్స్ అనేటువంటిది ప్రభుత్వానికి రాలేదు. ఆర్.టి.సిని పరిరక్షించడానికి ఇచ్చినటువంటి జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్స్‌లో 100 శాతం బస్‌పాసెస్ రీయంబర్స్‌మెంట్ అడిగారు, అందుకు ప్రభుత్వం ఒప్పుకుంది. ఎక్కడైతే 12.5 శాతం నుండి 7 శాతానికి తగ్గించుకున్నామో, 10 శాతం నుండి 5 శాతానికి తగ్గించుకున్నామో అక్కడ ప్రభుత్వానికి 180 కోట్ల రూపాయలు ట్యాక్స్ ద్వారా నష్టం వస్తుంది. రేయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఒప్పుకుంటే ప్రభుత్వానికి 360 కోట్లు లాస్ అయినా ఒప్పుకున్నాము. గత ప్రభుత్వం యాభై శాతం ఇస్తామంటే మేము వంద శాతం ఇస్తామని ఒప్పుకుని జి.ఓ ఇష్యూ చేసి, మిగిలినది వెరిఫికేషన్ అయిన తయవాత ఇస్తామని చెప్పాను.

**ఉ.9.30**

ఇంకొకటి కూడా ఇంతకు ముందు చెప్పాను. డిసెంబరులో రూ.106 కోట్లు ఇంట్రస్టు ఫ్రీ లోను ఇచ్చాము. ఆర్‌టీసీకి ఎక్యూములేటెడ్ లాసెస్ రూ.1350 కోట్లు ఉన్నాయి. దానిని కూడా ఆర్టీసీ మీద భారం పడకుండా ప్రభుత్వమే ఆలోచించి ఇస్తుందని, యూనియన్సుకు చెప్పాము. దానిని ఎలా చేయాలో ఏం చేయాలో మొడాలిటీస్ వర్కవుట్ చేస్తామని చెప్పాము. ఆర్‌టిసి జాయింట్ యాక్షను కమిటీ ఇచ్చిన 22 డిమాండ్సులో దగ్గర దగ్గర ప్రభుత్వం 8 డిమాండ్సులో చర్యలు తీసుకుంది. ఆ తర్వాత 7 డిమాండ్సు కార్పొరేషనుకు సంబంధించినవి, మిగతా 7 డిమాండ్సు ఎగ్జామినేషనులో ఉన్నాయి.

గఫూర్ గారు ఇలిసిట్ ఆపరేషన్సు గురించి అడిగేరు. దాని విషయంలో ఎన్‌ఫోర్సు చేసి, కఠినమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిలో ఏ విధమైన అనుమానాలు, ఆలోచనలు గౌరవ సభ్యులు పెట్టుకోకుండా ఉండాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి సంబంధించి ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఈ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఆర్టీసీని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో దగ్గర దగ్గరగా రూ.646 కోట్లు ఈ ప్రభుత్వం వచ్చేక ఆర్టీసికి ఇస్తూ , దానిని పరిరక్షించడానికి ఐఐఎం, బెంగళూరుకు అప్పజెప్పి రిపోర్టు ఇవ్వమన్నాం. అక్టోబరులోగా ఇంటెరిం రిపోర్టు కావాలని ముఖ్యమంత్రి గారు అడిగేరు. వాళ్లు 2 రోజుల క్రితం పవర్ పాయింటు ప్రజెంటేషను చేసి, ఎంత వరకూ వర్కవుట్ చేశారో ప్రభుత్వం నుంచి ప్యూస్ ఎక్స్ఛేంజ్ చేసుకుని వెళ్లారు. కాబట్టి ఆర్టీసీని 100 శాతం రక్షిస్తాము. ఒక ఎష్యూరెన్సు గవర్నమెంటు నించి ఇచ్చాము. అదేమిటంటే, ఇప్పుడున్న ఎంప్లాయీస్‌ను ఎవరినీ రిట్రెంచ్ చేయబోమని, ఆర్టీసీని ప్రైవెటైజ్ చే యబోమని, ఈ రెండు విషయాలలో అనుమానాలు పెట్టుకోవద్దని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

( తెలుగుదేశం, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, టిఆర్ఎస్ పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి, గట్టిగా మాట్లాడే ప్రయత్నం చేశారు.)

మిస్టర్ స్పీకర్ : మనకు ఏ ప్రశ్న వచ్చినా, దానికి సప్లిమెంటరీస్ వేరేగా వస్తాయి. నరసింహయ్య గారూ, మెయిన్ క్వశ్చన్ చూడండి. అడిగిన సప్లిమెంటరీస్ క్వశ్చన్‌కు సంబంధించినవి, లేనివి ఉన్నాయి. ఒక నిర్ణయం చేశాము, క్వశ్చన్‌కు సంబంధించిన సప్లిమెంటరీస్‌నే అడగాలని అనేకసార్లు ఛైర్‌నుంచి డైరెక్షన్సు ఇవ్వడం జరిగింది. Please take your seats.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఆర్టీసీకి సంబంధించి గత బడ్జెట్ సమావేశాలలోనే అడ్జర్న్‌మెంట్ మోషను ఇచ్చి సభను స్తంభింపచేశాము. మంత్రి గారితో ఆ రోజున ఒప్పందం జరిగింది. అధ్యక్షా, నేను వేరే విషయాలు మాట్లాడను, డీవియేట్ కాను. ఆ రోజు మంత్రి గారి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ అమలు కాలేదు. నేను అడిగేది, అసలు ఆర్టీసీ ఎవరిది? ఎవరు దానిని పరిరక్షించాలి? మంత్రి గారు 7 శాతం తగ్గించామంటున్నారు. ఎందుకు తగ్గించారు? కార్మికులు పోరాడితే తగ్గించారు. పెత్తనం మీది. ఎండిని మీరు వేస్తారా? గత ప్రభుత్వం గాని, ఈ ప్రభుత్వం గాని కార్మికులు పోరాడితేనే ఆర్టీసీని పరిరక్షిస్తామని అంటున్నారు. లేకపోతే ఎన్నడైనా ప్రభుత్వాలు వీరి గురించి ఆలోచించాయా? ఈవేళ 3-4 రాష్ట్రాలు తిరిగి స్టడీ చేసి వచ్చారు. ఆ స్టడీ చేసిన అంశాలను అమలు చేయగలిగితే ఆరీసీ బలపడుతుంది. ఆర్టీసీకి డబ్బులు ఇచ్చామంటున్నారు. ఎందుకిచ్చారు? లాగేసుకున్నారు వాళ్ల నుంచి. జర్నలిస్టులకు, విద్యార్థులకు పాస్‌లు ఇచ్చి వాడుకున్నారు. వీటన్నిటికీ డబ్బు ఇచ్చి ఉంటే ఆర్టీసీ నష్టాలు, కష్టాల పాలు కాదు. మూసి వేసే పరిస్థితి రాదు. అన్ని విధాలా ఆర్టీసీని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుతం మీదనే ఉందని, ఇది ప్రభుత్వ ఆస్తి కాబట్టి సవతి తల్లి ప్రేమ చూపించినట్లు కాకుండా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నల్ని స్ట్రెయిట్ ఎవే అడగండి. బ్యాక్‌గ్రౌండు చెప్పాల్సిన అవసరం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : అధ్యక్షా, తమరు కాస్త ఈ విషయంలో శ్రద్ధ పెట్టాలి. ఆర్టీసీ కార్మికులు సమ్మెలోకి పోబోతున్నారు. అక్రమ రవాణాను అరికట్టడానికి మీకున్న ఇబ్బందులు ఏమిటని అడుగుతున్నాను. ఏ యూనియన్ అడ్డం వచ్చిందో చెప్పండి. ఏ కార్మికుడు అడ్డం వచ్చాడో చెప్పండి. ఒకే నెంబరు ప్లేటుతో 3-4 బస్సులు తిరుగుతున్నాయి. అదీ స్టేజ్ క్యారియర్‌గా తిరుగుతున్నాయి. అందువల్ల నష్టం వస్తుంది. మీరు ఇతర రాష్ట్రాలలో అధ్యయనం చేసి వచ్చారు. మీ అధ్యయనం ప్రకారం భారతదేశంలోనే ఒక ప్రధానమైన, గిన్నీసు బుక్‌లోకి ఎక్కిన రవాణా సంస్థ ఇది. ఇది నాశనం అవుతోంది. ప్రభుత్వం నుంచి దానికి ఒక ఛైర్మన్ ఎందుకు? మేత మేయడానికా? ప్రభుత్వానికి సంబంధించిన ఛైర్మన్ ఏం చేస్తాడు దానిలో? వారికి ఛైర్మన్ మనం ఇస్తాం. కొనుగోలు మనం చేస్తాం. అందుకని ఆర్టీసిని పరిరక్షించడానికి మీకిచ్చిన సిఫార్సులను అమలు చేయకపోవడం వల్ల గత ప్రభుత్వం తప్పిదం ఉంది. మీరూ ఆ తప్పిదాన్నే మోస్తారా? కొంత చేశామంటున్నారు. మీరు చేసినవి ఏ మూలకూ సరిపోవు. మంచి ఆలోచనతో ఉంటే సమ్మెలలోకి పోవు. నష్టాలు రావు. అక్రమ రవాణాను ఆపుతారా లేదా? మీకున్న ఇబ్బంది చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నేను అందరు మెంబర్సుకు అపీల్ చేస్తున్నాను. మీరు గంట సేపు బ్యాక్‌గ్రౌండు చెబితే ప్రశ్నలు పూర్తి కావు. ప్రశ్నోత్తరాల టైములో ప్రశ్నలు అడగండి, ప్రభుత్వం జవాబు చెబుతుంది. If you are not satisfied, ఒకటి కాదు మూడు సార్లు అవకాశం ఇస్తాను. సంతృప్తి పొందకుంటే, మీకున్న పద్ధతులను వాడండి. Let us continue with the agenda.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్ ) : స్పీకర్ సర్, మనందరకూ తెలుసు. మొత్తం దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఒక ప్రతిష్టాత్మకంగా నడపబడుతున్న ప్రభుత్వరంగ సంస్థ ఆర్టీసి. అంత చక్కని సంస్థని, గత ఎన్నికలలో చూశాము, దీనిని పూర్తిగా ప్రైవెటైజ్ చేస్తామని, ఆస్తులన్నిటినీ అమ్ముతామని రకరకాల దుష్ప్రచారాలు చేశారు. అనేక రకాలుగా ఆదుకుంటామని ప్రామిస్‌లు చేశారు. గతంలో మేము రీయింబర్సుమెంటుకు రూ.100 కోట్లుతో స్టార్టు చేశాము ఆ ప్రాసెస్‌ను. క్యాబినెట్ కమిటీ వేసినపుడు మా వద్ద చర్చ జరిగి, కొన్ని నిర్ణయాలు తీసుకుని షార్టు టెర్మ్, లాంగ్ టెర్మ్ కింద వేసుకోవడం జరిగింది. బడ్జెటులో రూ.100 కోట్లు ఇవ్వడం మొదలు పెట్టాము. మేము రిక్వెస్టు చేసేది, ఈ ప్రభుత్వానికి ఆర్టీసీని పరిరక్షించ వలసిన బాధ్యత ఉంది. ఆక్యుపెన్సీ పెరగనంత వరకూ సమస్యలు వస్తాయి. అనేక రాయితీలు ఇస్తున్నాము. మనం అన్నీ ఈక్వల్‌గా చూడకపోయినట్లయితే ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నా నష్టాలు వస్తాయి. రీయింబర్సు చేయాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఎంత చేస్తారో చెప్పాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ప్రైవేటు ఆపరేటర్సు మీద రెస్ట్రిక్షన్ పెట్టాల్సిన అవసరం ఉంది. టాక్సేషనులో కన్సెషన్సు ఇవ్వాలి. ఇతర రాష్ట్రాలలో అర్బన్ ఏరియాలు, రూరల్ ఏరియాలకు సంబంధించి టాక్సు రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ సంస్థను పరిరక్షించాలి.

శ్రీ నాయని నరసింహా రెడ్డి : అధ్యక్షా, ప్రైవేటు బస్సులపై కంటే ఆర్టీసీ బస్సుల పైనే ఎకువ టాక్సు వేస్తున్నారా లేదా? ఎందుకు వేస్తున్నారు? స్కూలు పిల్లలకు, ఎమ్మెల్యేలకు పాస్‌లు ఇస్తున్నారు. వాటి మీద 100 శాతం రీయింబర్సుమెంటు ఇస్తున్నారా లేదా? ఇలిసిట్‌గా దొంగతనంగా నడిపిస్తున్న బస్సులను అరికడతారా లేదా? వాటిని అరికడితేనే ఈ సంస్థ బాగుపడి, సమస్య పరిష్కారం అవుతుంది.

**ఉ. 9. 40**

శ్రీ డి శ్రీధర్ బాబు : అధ్యక్షా, నేను, ఆక్యుపెన్సీ రేటు ఏ విధంగా పెంచాలనే ప్రశ్న అడిగాను . రెండవది గౌరవ శాసనసభ్యులు వెంకట రెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు . ప్రభుత్వం ప్రత్యేకించి, ఆర్‌టిసి మన సంస్థ అని అనేక రాయితీలు ఆ సంస్థలు కాపాడుకోడానికి ఇచ్చి, ముందుకు పోతున్న తరుణంలో మరింత ముందుకు వచ్చి, ఇంకా ఏ విధంగా బాగుంటుందో సజెషన్స్ ఇవ్వాలి . ఆక్యుపెన్సీ విషయంలో ఆర్‌టిసి సంస్థవారు కొన్ని రూట్లలో పెద్దబస్సులను ఏర్పాటుచేశారు . అక్కడ నడిచే బస్సులను పూర్తిస్థాయిలో నడిపించాల్సిన అవసరం ఉంది . దానితోపాటు ఉపాధిపరంగా ఎన్నో కార్యక్రమాల ద్వారా నిరుద్యోగ యువకులకు కల్పించిన పథకాల ద్వారా ఆటోలు, జీప్‌లు ఏర్పాటుచేశారు . ఇది కేవలం వారిని కంట్రోల్ చేయడానికి తీసుకునే చర్యలు కాకుండా ఏ విధంగా ఆక్యుపెన్సీ రేటు పెంచాలనేదానికి పెద్దబస్సుల స్థానంలో మిని బస్సులను పూర్తిస్థాయిలో ఏర్పాటుచేస్తే ఆరోగ్యకరమైన పోటి ఏర్పడడానికి అవకాశం ఉంటుంది . విజిలెన్స్ , ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఇతర డిపార్ట్‌మెంట్స్ ద్వారా ఆటోలు నడుపుకునే చిన్న నిరుద్యోగులను భయాందోళనలకు గురి చేయవద్దు . అన్ని రాజకీయ పార్టీల పక్షాన కోరేది ఆర్‌టిసి ని కాపాడుకోవాలంటే బస్సులను తగులబెట్టడం, ఇతర కార్యక్రమాలు చేయడం ద్వారా ఆర్‌టిసి సంస్థను కాపాడుకోలేము, ఈ విషయం ప్రతి ఒక్క రాజకీయపార్టీ పరిగణనలోకి తీసుకుంటే ఆర్‌టిసిని మరింత మనం కాపాడుకోగలమని అభిప్రాయపడుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, వెంకట రెడ్డిగారు, నర్సింహయ్యగారు, దేవేందర్ గౌడ్ గారు, నాయని నర్సింహా రెడ్డిగారు ........

శ్రీ జి . కిషన్ రెడ్డి : గవర్నమెంట్ అసత్యాలు చెబుతోంది సార్ .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : మీరు నిజం చెప్పండి . మీకు తెలిసిన నిజం చెప్పండి .

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారూ, మైక్ లేకుండా వచ్చిన ప్రశ్నలను దయచేసి రిజెక్ట్ చేయండి .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ గత మంత్రిగారితో ఎగ్రిమెంట్ చేశామని చెప్పారు . ఆ ఎగ్రిమెంట్ సమాచారం లేదు . తెలుసుకుని వెంకటరెడ్డిగారికి చెబుతాను . నాకు తెలిసి , నాకున్న సమాచారం మేరకు యూనియన్స్‌కు, ప్రభుత్వానికి ఎగ్రిమెంట్ జరగలేదు . అటువంటివి ఏమన్నా ఉంటే తెలుసుకుని వెంకట రెడ్డిగారికి చెబుతాను . నర్సింహయ్యగారు ఇల్లిసిట్ ఆపరేషన్స్ పైన గట్టిగా చర్య తీసుకోలేదని అన్నారు . దురదృష్టం ఏమిటంటే, గౌరవ సభ్యులు చెప్పిన ఆందోళన వాస్తవం . గత 8 సంవత్సరాలలో ఆర్‌టిసి ఆక్యుపెన్సీ రేటు పడిపోయిన మాట వాస్తవం .

రీజన్స్ అప్పుడు ఉన్న ప్రభుత్వానికి తెలుసు . దురదృష్టవశాత్తు నాకు వచ్చిన రెండు శాఖలు సహకారం, రవాణా సంస్థలు గత ప్రభుత్వం న్యాచురల్ డైకి గురిచేసి అప్పగించిందనే విషయం దేవేందర్ గౌడ్‌గారికి చెప్పవలసిన అవసరం లేదు . ఆయనకు, ఆయన పక్కన కూర్చున్న నాయకులకు తెలియాలి తప్ప ఈ రెండు సంస్థలను వెంటిలేటర్స్ మీద పెట్టి అప్పగించారు . ఇల్లిసిట్ ఆపరేషన్స్ మీద చర్య తీసుకోవడం వలన మేము వచ్చినపుడు ఉన్న 60 శాతం ఆక్యుపెన్సీ రేటును 63 .5 శాతానికి పెంచాము . దీనిని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో 12 . 5 శాతం ఉన్నదానిని 7 శాతానికి తగ్గించాము . 10 శాతం ఉన్నదానిని 5 శాతానికి తగ్గించాము . నూరు శాతం రీ ఇంబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పాము . రు 100 కోట్లు గ్రాంటును ఎడ్వాన్స్‌గా ఇచ్చాము . వెరిఫికేషన్ తరువాత ఆడిట్ రిపోర్టు సబ్మిట్ చేస్తే రిమెయినింగ్ డబ్బు ఇస్తామని అన్నాము . రు 106 కోట్లు ప్రభుత్వం నుండి ఇంటరెస్ట్ లేకుండా లోన్ ఇచ్చాము . ఆర్‌టిసిని పరిరక్షించడానికి ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు అన్ని షార్ట్‌టైంలో తీసుకున్నాము . లాంగ్‌టెరంకు సంబంధించి ఐ . ఐ . ఎం . బెంగుళూరు భారతదేశంలో చాలా రెప్యూటెడ్ సంస్థ . దానికి అప్పగించాము . వారిని స్టడీచేసి రిపోర్టు ఇవ్వాలని కోరినప్పుడు మెజర్స్ తీసుకోవడం, ఎక్కువ కాలం పట్టకుండా ఉండడానికి ముఖ్యమంత్రిగారు పిలిచి మాట్లాడడం జరిగింది . అక్టోబరు చివరి వరకు రిపోర్టు ఇవ్వాలనీ, ఇప్పటివరకు చేసిన ఎక్సర్‌సైజ్ , మా క్యాబినెట్ సబ్ కమిటీ డిస్కస్ చేసి గవర్నమెంట్ వ్యూస్ ఎక్స్‌ఛేంజ్ చేసుకుని దానిని స్ట్రెంగ్దెన్ చేసే దాంట్లో భాగంగా రిపోర్టు ఇవ్వడానికి, ముఖ్యమంత్రిగారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు . నేను మీద్వారా తెలియజేసేది ప్రభుత్వం ఆర్‌టిసి సంస్థలకు ఇవ్వవలసిన మ్యాగ్జిమం సపోర్టు ఇస్తుంది . ఇస్తున్నాము . మీద్వారా వెంకట రెడ్డిగారికి, నర్సింహయ్య గారికి చెప్పేది ఆర్‌టిసి సంస్థ నిలదొక్కుకుంటున్నది. ఓ . ఆర్ పెరుగుతున్నది . ఒక పర్సంట్‌కు ఓ . ఆర్‌కు రు 40 కోట్ల ఆదాయం పెరుగుతుంది . ప్రభుత్వం తీసుకున్న చర్యల వలన ఓ . ఆర్ . 3 . 5 పెరిగింది . గవర్నమెంట్ ఫండ్స్ ఇచ్చాము . ఇప్పుడు స్ట్రైక్‌కు వెళ్లడం ఏ రకంగాను సమస్యకు ఎడ్వయిజబుల్ కాదు . మీద్వారా గౌరవ శాసనసభ్యులకు, యూనియన్స్‌కు అపీల్ చేస్తున్నాను . స్టెబిలైజ్ అయే టైంలో సంస్థకు తోడ్పడి సంస్థ నిలదొక్కుకోడానికి , తోడ్పడే చర్యలలో భాగంగా చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము . ఐ . ఐ . ఎం రిపోర్టు, మీరు ఇచ్చిన సలహాలు స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . ఆర్‌టిసి రక్షించి ముందుకు తీసుకుని వెళ్లాలి . దేవేందర్ గౌడ్‌గారు చెప్పారు . టిడిపి జెండాలు ట్యాంకులో ముంచి తగులబెట్టారు . ఇంకా ఏమి మాట్లాడుతారండీ? టిడిపి పార్టీ జెండాను ఆయిల్ ట్యాంకులో ముంచి తగులబెట్టారు .

నేను చెప్పేది వినండి . మీరు మాట్లాడుతారు, మళ్లీ వాళ్లు మాట్లాడుతామని అంటారు . Let us safe the time. సమయం సద్వినియోగం చేయండి .

ఉ.9.50

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ఈ రోజు అన్‌ఫినిష్డ్ ఎజండాను ఫినిష్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. There has been a deviation. Devender Goud garu, please register your protest. The Minister wanted to express some thing but I stopped it. The issue has been closed but inspite of that I am allowing you.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః సర్, మేము ప్రొటెస్ట్ చేస్తాము. స్పీకర్ సర్, క్వశ్చన్ అవర్‌లో మాకు మైకు ఇచ్చారు. మేము అపోజిషన్ పార్టీగా మా బాధ్యతను నిర్వర్తిస్తున్నాము. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పరిరక్షించడానికి మా ప్రభుత్వం వున్నపుడు, మా ముఖ్యమంత్రి గారు నన్ను చైర్మన్‌గా ఒక సబ్ కమిటీని వేసారు. ఈ రకమైన కొన్ని చర్యలు తీసుకున్నాము, అందులో కొన్ని లాంగ్ టెర్మ్‌వి వున్నాయి, కొన్ని షార్ట్ టెర్మ్‌వి వున్నాయి అని చెప్పాము. గవర్నమెంట్ అంటే కంటిన్యువస్ ప్రాసెస్. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సమస్యలను పరిష్కరించమని కోరాము.

సర్, నీరు అపోజిషన్‌లో వున్నపుడు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను మేము ప్రైవెటైజ్ చేయబోతున్నామని, మేము ఆ సంస్థను పరి రక్షిస్తామని ఊరూ, వాడా తిరిగి తిరిగి ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారు. మరి అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు ఏమి చర్యలు తీసుకున్నారని అడిగితే అది తప్పా ? దానికి చెప్పాల్సిన జవాబు చెప్పకుండా ఒదిలిపెట్టి, రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం వారికి మంచిదా ? అధ్యక్షా, మీరు కూడా చూస్తున్నారు. సాధ్యమైనంత వరకూ రిస్ట్రెయిన్‌గా వుండి, సమాధానాలు రాబట్టడానికి ప్రయత్నాలు చేస్తూ వుంటే మంత్రి గారు ఆ విధంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం తగునా ?

వారికే కాని మాకు మాటలు రావా ? మేము మాట్లాడలేమా లేక మూగవారమా ? మాకు అనుభవం లేదా లేక మాకు సబ్జెక్ట్ లేదా ? ఒక తిట్టు తిడితే ఇంకొక తిట్టు రాక మాట్లాడక ఊరుకుంటున్నామా ? ఈ విధంగా బిహేవ్ చేయడం వారికి తగదు. సర్, తమరు కూడా చూడాలి. మీరు ఇమ్మీడియట్‌గా వారికి మైకు ఇస్తున్నారు. మైకు ఇచ్చిన తరువాత వారు ఏ విధంగా మాట్లాడుతున్నారో చూసి -- when they are going into the records, you can warn them. మీరు మమ్మల్ని అనేకసార్లు వార్న్ చేసారు. వార్న్ చేయడమే కాదు, మమ్మల్ని రకరకాలైన పదాలను ఉపయోగించి మాట్లాడారు. వారు మా గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన దానికి మేము మా తీవ్రమైన నిరసనను తెలియజేస్తున్నాము.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పరిరక్షించమనండి. It is a public undertaking. వారు వచ్చి ఏమి చేస్తున్నారంటే, మేము రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను విడగొట్టదలచుకున్నామని వారి మంత్రులే రకరకాలైన ఎక్స్‌పెరిమెంట్స్ చేయదలచు కున్నామని చెబుతున్నారు. మొత్తం కార్మిక లోకం ఆందోళనగా వుంది. రాత్రింబగళ్లు కష్టపడి సంస్థను కాపాడుకుంటున్న కార్మికులలో నెలకొని వున్న ఆందోళనను తొలగించవలసిన అవసరం వుంది. వారు స్ట్రయికు నోటీసు ఇచ్చారు. శాసన సభను వేదికగా చేసుకుని, దానిని పాసిఫై చేసి సభను ముందుకు నడిపించడానికి ప్రయత్నించాలే తప్ప అడిగిన వారి మీద ఎదురు దాడికి దిగి, మీ నోరు మూయిస్తాననే పద్ధతిలో మాట్లాడడం ఈ ముఖ్యమంత్రి గారికీ, మంత్రులకూ తగదని చెబుతూ, దీనిని తీవ్రంగా నిరసిస్తూ మేము కూర్చుంటున్నాము.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను తమరి ద్వారా సభకు ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. ఆఖరి రోజున చాలా పెండింగ్ బిజినెస్ వుంది. వీటిని సవ్యంగా పూర్తి చేసుకుందాము, దయచేసి ప్రశాంతంగా సభను నడుపుకుందామనే మాట చెబుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఇట్లా వుందండీ పరిస్థితి. ఒక మంచి మాట వినడానికి కూడా తయారుగా లేకపోతే ఎట్లా ? దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతున్నపుడు మేము ఎంతో ప్రశాంతంగా విన్నాము. చూచయినా నేర్చుకోండయ్యా మహానుభావులారా.

( తిరిగి అంతరాయం )

నేను వద్దనేది అదే. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పరిరక్షించుకోవాలనే భావన ప్రభుత్వానికి స్పష్టంగా వుందని, నిర్దిష్టంగా తీసుకున్న చర్యల గురించి చెప్పాము. ప్రభుత్వానికి వున్న ఆలోచన గురించి చెప్పాము. అట్లాగే వారికి వున్న ఆలోచనలు, సి.పి.ఎం., సి.పి.ఐ., టి.డి.పి. ల వారికి వున్న ఆలోచనలు కూడా చెప్పారు. నేను మనవి చేసేది ఒక్కటే. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను పరిరక్షించడానికి తీసుకున్న చర్యలలో టాక్సేషన్ గురించి ఒక మాట అన్నారు. లక్ష్మీనారాయణ గారు చాలా స్పష్టంగా చెప్పారు. మోటార్ వెహికిల్ టాక్సేషన్‌ను గురించి చెప్పారు. టాక్సులు ఒక్క పైసా చెల్లించకపోయినా ప్రభుత్వం వారి మీద వత్తిడి తీసుకొచ్చి , ముక్కు పిండి టాక్సులు కట్టకపోతే లాభం లేదు అని అనకుండా, సర్దుబాటు చేసుకుంటున్నాము. ఆర్థికంగా వున్న వెసులుబాటును బట్టి ఇవ్వవలసిన సాయం ఇస్తున్నాము.

వీటన్నిటి లక్ష్యం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను బాగు చేద్దామని. ఎందుకంటే, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన సంస్థ కాబట్టి. అయితే ఎక్స్‌పర్ట్‌లను పెట్టి స్టడీ చేయిస్తూ వుంటే, భిన్నమైన అభిప్రాయాలు వస్తాయి. వాటన్నిటినీ ప్రభుత్వం నిర్ధారించిందంటే ఎట్లా ? మేము డిసైడ్ చేసెయ్యబోతున్నాము, అట్లా చేసాము, ఇట్లా చేసామంటే ఎట్లా ? ఇప్పుడు నోముల నర్సింహయ్య గారు ఒక సూచన చేస్తారు. అంత మాత్రాన ప్రభుత్వం దానిని అంగీకరించినట్లు కాదు, నిరాకరించినట్లూ కాదు. వచ్చిన సూచనలు, సలహాలు అన్నిటినీ సమీక్షించుకుని ఆలోచించుకోవాలి.

నా విజ్ఞాపన ఏమిటంటే, మీరు మాట్లాడిన తీరునుబట్టి లక్ష్మీనారాయణ గారు గతంలో జరిగిన ఒక ఉదంతాన్ని మెన్షన్ చేసే ప్రయత్నాన్ని చేసారు. తమరు కూడా వినండి. దేవేందర్ గౌడ్ గారిని వినయపూర్వకంగా కోరుతున్నాను. వారు గతంలో జరిగిన సంఘటనను ప్రస్తావన చేసారు. అది కూడా చర్చలో వచ్చిన మాట గానే నేను ఒకటి అడుగుతున్నాను. ఒకరిద్దరు సభ్యులు రయ్యిన పరుగెత్తుకుని వచ్చేస్తే, అదేనా సభను నడుపుకునే పద్ధతి ? అది సభను సక్రమంగా నడుపుకోడానికి దోహదపడుతుందా ? ఇది మంచి పద్ధతేనా ? ఇది కుస్తీ 'గోదా' నా ? శాసన సభ చట్టాలు చేసే వేదికా లేకపోతే మల్లయుద్ధాలు చేసే వేదికా ?

తెల్లవారి లేచిన దగ్గర నుంచీ, మాట్లాడితే పరుగెత్తుకుని వచ్చేయడమే. వారు చెయిర్ మీదకు వస్తున్నారో లేకపోతే మా మీదకు వస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సాంప్రదాయానికి స్వస్తి చెప్పడానికి మీరు కూడా సహకరించాలని కోరుతున్నాను. మా వైపు నుంచి అటువంటివి ఏమైనా వుంటే వాటిని అరికట్టడానికి నేను ప్రయత్నం చేస్తాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ఆల్‌రెడీ ఇందాక మాట్లాడుతున్నపుడు -- you have already registered your protest. I am advising and cautioning the Members - ఇటు వైపు నుంచి కాని, అటు వైపు నుంచి కాని మాట్లాడుతున్నపుడు సభ్యులు రిస్ట్రెయింట్‌గా వుండండి, ఏమైనా పర్సనల్ ఎలిగేషన్స్ వున్నట్లయితే మీరు నోటీసు ఇచ్చి చేయమని చెప్పాను. చెయిర్ నుంచి ఎన్నిసార్లు చెప్పినా పర్సనల్ ఎలిగేషన్స్ వస్తూనే వున్నాయి. You are advised to restrain from it.

(INTERRUPTIONS)

The issue is closed now. We are going into the next item of the agenda.

(INTERRUPTIONS)

## రైతుల ఆత్మహత్యలపై జయాతీ ఘోష్ కమీషన్

ప్రశ్న నెం.6(3760)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, ఎం.ఎ.గఫూర్, టి.వీరభద్రం (ఖమ్మం), సున్నం రాజయ్య, పి.రామయ్య (నిడుమోలు), కె.వెంకట నర్సయ్య (మధిర), ఎం.నరసింహ, జె.రంగారెడ్డి, కె.లక్ష్మణ మూర్తి (నాగూరు)– గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను నివారించడానికి జయతీ ఘోష్ కమీషన్ చేసిన ఏవేని సిఫార్సులను అమలు చేయడం జరిగిందా ?

ఆ) అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

**వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ):**

అ) ప్రొఫెసర్ జయతీ ఘోష్ నేతృత్వం వహించిన ' రైతుల సంక్షేమ కమీషన్ ' 176 సిఫార్సులను చేసింది. ఇందులో ఇప్పటి వరకూ 69 సిఫార్సులను వివిధ శాఖలు అమలు పరిచాయి.

ఆ) సిఫార్సులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలను సభా సమక్షంలో వుంచడమైంది.

ఉ.10.00

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చాలా చాకచక్యంగా చెప్పారు. ఆకు కందదు, పోకకు పొందదని, నములడానికి రాదని మా దగ్గర అంటారు. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి మేము అనేక రకాల రికమెండేషన్స్‌ను అమలు చేశామని వారు అన్నారు. తమరి ద్వారా చెప్పేది ఏమిటంటే 30.7.2005 నాడు రెవిన్యూ మినిష్టరు గారు కూడా ఒప్పుకున్న మాట ఇది. గత ఉత్పత్తి తగ్గిందని సర్కారు వారు అంటున్నారు. ఇప్పటికే 971 మంది చనిపోయారు. ఆత్మహత్యలను ప్రభుత్వం కూడా ఒప్పుకుంది. ఒప్పుకోనివి 673 వున్నాయి. దానితో బాటు ఒక మాట ఇక్కడ గమనించవలసి వుంది. డెల్టా ఏరియాకు సంబంధించి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో 101 మంది చనిపోయారు. ఈ విషయం మీరు కూడా ఒప్పుకున్నారు. ఈ రోజున పంజాబ్‌లో కూడా చనిపోతున్నారు. ఆత్మహత్యలకు కారణమేమిటంటే విధాన లోపం వుంది. మీరు ఒప్పుకున్న ఆత్మహత్యల విషయంలో యాక్షన్ టేకెన్ రిపోర్టులో చెప్పినవి నామమాత్రంగా వున్నాయి. ఇందులో ప్రధానమైనది మార్కెట్ దోపిడీ. ప్రయివేటు వ్యక్తులకు సంబంధించి మార్కెట్ మీద ఆధిపత్యంతో దోపిడీ చేస్తున్నారు. రైతుకి కనీసం పెట్టుబడి కూడా దక్కడం లేదని జయతీ ఘోష్ కమీషన్‌లో చెప్పారు. ప్రయివేటు మార్కెట్‌లకు సంబంధించి బిల్లును పాస్ చేస్తున్నారంటే ఏమిటీ సార్ ఇది? ముందు నుండి దీవించడం, వెనుక నుండి శపించడమా? రెండవదేమిటంటే పరపతి సౌకర్యానికి సంబంధించి లేకపోవడం వలన రుణగ్రస్తులు అవుతున్నారని చెప్పిందని అంటున్నారు. పరపతి విషయానికి సంబంధించి మీరు ఈ విషయంలో అనుమతి ఇవ్వాలి. మీరు ఒకసారి వరల్డ్ బ్యాంకు రిపోర్టును చూడండి. ఈ వరల్డ్ బ్యాంకు రిపోర్టు ఎంత దారుణమైన పరిస్థితులలో చెప్పి పెట్టిందంటే సార్, "in Andhra Pradesh a farmer on an average is forced to pay Rs.1428.60 as bribbe if he takes a loan from the commercial bank and he would have to part Rs.1565.10 for a loan from the rural bank." అధ్యక్షా, ఇది టోటల్‌గా 6.5 శాతం, 9.5 శాతం బ్రైబ్ రూపంలో పోతుందని, 87 శాతం మాత్రమే బ్యాంకర్స్ ఒప్పుకున్నవని ఇస్తున్నారు, మిగిలినవి ఎగ్గొడుతున్నారని అంటున్నారు. ఇది నేను అంటుంది కాదు సార్. వరల్డ్ బ్యాంకు కోసమని తాపత్రయపడి మూడు వందల కోట్ల రూపాయల కోసం ప్రయివేటు మార్కెట్‌ల బిల్లును తయారు చేశారు ఈ పెద్దలు. ఆ వరల్డ్ బ్యాంకు రిపోర్టు ఇది. నేను చెబుతున్నదేమిటంటే జయతీ ఘోష్ కమీషన్‌లో మీరు చెప్పినట్లుగా పరపతి అనేది అనేక రకాలుగా రూరల్ బ్యాంకర్స్‌తో సౌకర్యం చేయమంది. మరి మీరు ఇస్తున్నారా? మీరు ఇచ్చినటువంటి సౌకర్యం ఏమిటంటే వున్నటువంటి కోఆపరేటివ్ బ్యాంకులు అన్నింటినీ కూడా మూసివేశారు. కోఆపరేటివ్ బ్యాంకులు ఇచ్చేది కేవలం బుక్ అడ్జస్ట్‌మెంట్ మాత్రమే. అసలు ఒక్క పైసా నగదు కూడా ఇచ్చేది లేదు. ఇప్పుడు వున్న పరిస్థితులలో రైతు విత్తనాలతోనే నాశనం అవుతున్నాడు. జయతీ ఘోష్ కమీషన్‌లో ఒక ప్రత్యేకమైన మాట చెప్పారు. విద్యా పరంగా, ఆర్థికంగా రైతు కుటుంబాలు దోపిడీకి గురవుతున్నాయని చెప్పారు. ప్రయివేటు కార్పోరేట్ ఆసుపత్రుల వలన రైతుల కుటుంబాలు నాశనం అవుతున్నాయి. బాకీల పాలవుతున్నాయి. గిట్టుబాటు ధర రాలేదని కూడా రైతుల కుటుంబాలు నాశనమవుతున్నాయి. మీరు ఏమి చేస్తున్నారండి? ఒక లక్షా యాభై వేల ఎకరాలకు పాస్ బుక్‌లు ఇచ్చారు. ఇవన్నీ కూడా కబ్జాలో వున్నాయి. అదనంగా ఇచ్చింది ఎక్కడా లేదు. ఈ రకంగా రైతుల ఆత్మహత్యలు రోజు,రోజుకు

పెరుగుతూ వుంటే మీరు నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? అసలు తీసుకోదల్చుకున్నారా, లేదా? ఈ విషయాల గురించి స్పష్టంగా చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనలతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తుంది. ఆ ఆందోళన ఫలితంగానే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ కమీషన్‌ను వేయడం జరిగింది. వారు రికమెండేషన్ చేసినటువంటి మొత్తం 176 రికమెండేషన్స్‌లో ఇప్పటి వరకూ 69 రికమెండేషన్స్‌ను పూర్తిగా మేము ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. మరొక 33 రికమెండేషన్స్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాబార్డ్, యస్‌యల్‌బిసి., అన్నీ కలసి నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. దానికి పూర్తిగా మేము సిఫార్సు చేసి ఆ ముప్పయి మూడు రికమెండేషన్స్‌ను కూడా వెంటనే ఒప్పుకోమని, వాటిని అమలు చేయమని చెప్పి మేము కోరడం జరిగింది. దానిని మేము పర్స్యూ చేస్తున్నాము. సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నాము. సుమారు 68 అంశాలపై వివిధ డిపార్టుమెంట్స్‌తో ఇవన్నీ సమన్వయం చేయవలసి వుంది. వివిధ దశలలో అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లలో వున్నాయి. ఇవన్నీ కూడా వీలైనంత త్వరలో ఇంప్లిమెంట్ చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఇదివరకే మా ప్రిన్సిపల్ సెక్రటరీ గారు అందరి ప్రిన్సిపల్ సెక్రటరీలతో, హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. నేను కూడా వచ్చే వారం రివ్యూ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఈ నెలాఖరుకి రివ్యూ చేస్తారు. ఇందులో జయతీ ఘోష్ కమీషన్ ఇచ్చినటువంటి కమీషన్స్‌లో మేము ఒక్క నాలుగు అంశాలు తప్ప మిగిలిన వాటిని అంగీకరించాము. వాటన్నింటినీ కూడా మేము తు,చ తప్పకుండా మేము ఇంప్లిమెంట్ చేయడం జరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇంతవరకూ ఈ రాష్ట్రములో 1031 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. వాటికి సంబంధించి ఒక స్పెషల్ ప్యాకేజీ వుంది. 953 మందికి ఒకటిన్నర లక్షల రూపాయల ప్యాకేజీ కూడా ఇవ్వడం జరిగింది. దానికి అదనంగా మరొక 171 మంది కుటుంబాల వారికి సెల్ఫ్-ఎంప్లాయిమెంట్ ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. ఒక్క విషయం అధ్యక్షా, 1031 మంది రైతుల ఆత్మహత్యలు జరగడం మాకు చాలా ఆందోళన కలిగించిన అంశం. నిజంగా మాకు చాలా బాధ కలిగిందని మనవి చేస్తున్నాను. The Government is very concerned about this. ప్రభుత్వం తీసుకున్నటువంటి అనేక ఇనీషియేటివ్స్ వలన, ఈ రోజున జయతీ ఘోష్ కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారంగా వివిధ అంశాలను మేము ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. ప్రభుత్వం తీసుకున్నటువంటి అంశాలను ఒకసారి నేను చెబుతాను It is just half a minute. ఫ్రీ-పవర్ గాని, పావలా వడ్డీ గాని, కోఆపరేటివ్స్‌లో ఐదు శాతానికే అప్పులిచ్చే విషయం గాని, సీడ్స్ విషయం గాని, ఇరిగేషన్ అండ్ అగ్రికల్చర్‌కు బడ్జెట్‌ను అనూహ్యంగా పెంచడం గురించి మొదలైనవి. అంతేగాకుండా డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీని పెంచడం జరిగింది. 3,32,000 ఎకరాల భూమిని రైతులకు పంచి, ఆ భూమిని 750 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాము. అధ్యక్షా, 2003-04వ సంవత్సరములో మా ప్రభుత్వం వచ్చిన తరువాత 13 వేల కోట్ల రూపాయల అప్పులను ఇచ్చింది. ఈ సంవత్సరము 16 వేల కోట్ల రూపాయలను అప్పుగా ఇస్తున్నాము. ఇందులో ఖరీఫ్‌కు 8,350 కోట్ల రూపాయలను ఇవ్వాలని మేము నిర్దేశంగా పెట్టుకుంటే 8,361 కోట్ల రూపాయలను అదనంగా ఇవ్వడం జరిగింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం ద్వారా మార్కెట్‌ను డీసెంట్రలైజ్ చేశాము. తెలంగాణాలోని ఏడు జిల్లాలలో మొక్కజొన్నలు వేశారు. మహిళా సంఘాలకు ఇందిరా క్రాంతి పథకం ద్వారా 540 కోట్ల రూపాయలను ఒక్క రూపాయి కమీషన్‌కి కూడా అవకాశం లేకుండా, ఒక్క రూపాయి కూడా తగ్గకుండా ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో నాలుగు లక్షల టన్నుల మొక్కలను కూడా మేము వేయడం జరుగుతుంది. నాలుగు శాతం గ్రోత్ రేటును పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ సందర్భముగా ఒక సంతోషకరమైన వార్తను నేను చెప్పదలచుకున్నాను. నాలుగు శాతం గ్రోత్ రేటును పెంచడానికి నేషనల్ లెవల్‌లో ఆరుగురు సభ్యులతో కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఇందులో ఫిషరీస్, పౌల్ట్రీ, డయిరీస్ డెవలప్‌మెంట్‌కు సంబంధించినవి వున్నాయి. వీటన్నింటికీ సంబంధించి నాలుగు శాతం గ్రోత్ రేటును పెంచడానికి వేసిన ఈ నేషనల్ లెవల్ కమిటీకి గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఛైర్మన్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించినదనే విషయాన్ని ఈ సందర్భముగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ.10.10

ఇటువంటి చర్యలు తీసుకోవడం వల్ల, మేమేదో ఖీఅద్భుతాలు సృష్టించడం లేదు కానీ, అనేకమైన చర్యలు తీసుకోవడం వల్ల, గ్రాఫ్ మొదటి 30 వారాల్లో, ఒక వారం 53, రెండవ వారం 58, మూడవ వారం 48, నాల్గవ వారం 29 ఆత్మహత్యలు జరిగాయి. మొదటి 30 వారాలలో 915 ఆత్మహత్యలు జరిగాయి. ఈ 33 వారాలు తీసుకొంటే, ప్రభుత్వం తీసుకొంటున్న అనేక నిర్ణయాల వల్ల 116 ఆత్మహత్యలు జరిగాయి. మొదటి 30 వారాలలో 505 అయితే, 116 ఆత్మహత్యలకు తగ్గాయని సంతోషం వ్యక్తం చేయడం లేదు. మేము చేస్తున్న ప్రయత్నాలకు ఫలితంగా అవి తగ్గుతున్నాయి. మా అంతిమ లక్ష్యం రైతుల ఆత్మహత్యలు పూర్తిగా ఆగిపోవాలన్నదే. దానికి చేస్తున్న ప్రయత్నాలకు మీరంతా సహకరించండి. మీరిచ్చే సలహాలు, సూచనలను ఖచ్చితంగా యింప్లిమెంట్ చేస్తాము. జయతీఘోష్ రిపోర్టు తూచా తప్పకుండా యింప్లిమెంట్ చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, జయతీ ఘోష్ కమీషన్ రికమండేషన్స్ చాలా వరకు అమలు చేశారని, ఇంకా తూచా తప్పకుండా అమలు చేస్తామని మంత్రి గారు అంటున్నారు. మాటలతో ఉపయోగం లేదు. చేతలు కావాలి. నాణ్యమైన విద్యుత్‌ని ఇవ్వాలని జయతీఘోష్ రిపోర్టు ఇచ్చింది. కానీ మీరు 7 గంటలపాటు మాత్రమే కరెంటు ఇస్తున్నారు. అది కూడా రెండు స్పెల్స్‌లో ఇస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్ స్టేషన్స్‌లు ఓవర్‌లోడ్ వల్ల గంటకు ఒక పర్యాయం చొప్పున కరెంటు పోతోంది. అలా 7 పర్యాయాలు రోజుకి బ్రేక్ డౌన్ ఔతున్నాయి. దీని వల్ల రైతులు వేసిన 70శాతం పంట చేతుల్లోకి రావడం లేదు. ఇది మీరు చేసిన కరెంటు నిర్వాకం. ఎమ్.పి.ఇ.ఓ. లను తీసివేశారు. వారి స్థానంలో మంచి వారిని నియమిస్తామని అన్నారు. 16 గ్రామాలకు ఇద్దరు చొప్పన పెట్టారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకిస్తున్నారు. మీరు ఎమ్.పి.ఇ.ఓ. లను పెట్టకుండా, తగిన సిబ్బందిని ఇవ్వకుండా, రైతులకు తగిన సలహాలు ఇవ్వకపోవడం వాస్తవం కాదా. విత్తనాలు, వ్యవసాయం వంటివి మన రాష్ట్ర సబ్జక్టు. ఎమ్.ఓ.యులు ఇతర మల్టీ నేషనల్ కంపెనీల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఫైన్ పెట్టి, వారిని దగా చేస్తుంటే మరి ఎందుకని నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు?

క్రాప్ ఇన్స్యూరెన్స్ ఎంత వసూలు చేస్తున్నారో మీకు తెలుసా? క్రాప్ ఇన్స్యూరెన్స్ వసూలు చేసిన దాంట్లో రైతుకి ఒక శాతం కూడా రావడం లేదు. ఈ విషయం మీ దృష్టికి రాదా? వ్యవసాయ పరపతికి సంబంధించి, వ్యవసాయ పరపతి మంజూరు విధానంలో జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు రెవ్యూ చేయండి. శాలిగౌరారం మండలం నా నియోజక వర్గంలో ఉంది. అక్కడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మేనేజరు, షావుకారు కంటే అధ్వాన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఇష్టం వచ్చిన వారికి

లోన్స్ ఇస్తున్నారు. ఆయన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుంటే, బ్యాంకు పైన నియంత్రణ, అజమాయిషీ లేదు. మీరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో, ఆర్.బి.ఐ. వారితో మాట్లాడతామని అన్నారు. ఇటువంటి బ్యాంకుల విషయంలో మీరేమి చేస్తున్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్‌లో ప్రభుత్వ పాత్ర ఏమిటి ? గిట్టుబాటు ధర ఉందా చెప్పండి. 'నిమ్మ' వందకాయలు రూపాయలు 40లకు తీసుకొంటున్నారు. మీరు ఏ విధంగా రైతుని ఆదుకొంటారో చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, చాలా అంశాలు సభ్యులు ప్రస్తావించారు. 275 మంది అగ్రికల్చర్ ఆఫీసర్స్‌ని ఆరు మాసల క్రితం అప్పాయింట్‌మెంట్ చేయడం జరిగింది. వారు కోర్టుకి వెళ్లారు. ఎమ్.పి.ఇ.ఓ. లు వెయిటేజ్ మార్కులు ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. కోర్టు స్టే ఇస్తే వారు ఇచ్చిన నాలుగు శాతం వెయిటేజీలో అప్పీల్‌కి వెళ్లాము. కోర్టు ఒప్పుకొంది. ఒక వారము రోజుల్లో పోస్టులు ఫిలప్ చేయడం జరుగుతుంది. 200 ప్రతిపాదిత ఫీల్డ్, పొలము బడి కార్యక్రమం ద్వారా తరచుగా రైతులతో సహకరిస్తున్నారు. ఇంత పెద్దఎత్తున పంటలు ఉన్నాయి. సాధారణంగా వ్యాధులు వచ్చిన వెంటనే సైంటిస్టులు అటెండై రావడం వల్ల అటువంటి వ్యాధులు ఎక్కువగా విస్తరించడం లేదని తెలియజేస్తున్నాను. 'రైతు చైతన్య యాత్ర' 'రైతు సదస్సు' ల

ద్వారా రైతును చైతన్య పరుస్తున్నాము. సీడ్ బిల్ కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉంది. త్వరలోఅన్ని రాజకీయపార్టీల వారిని, రైతు సంఘాల నాయకులను కేంద్ర ప్రభుత్వం దగ్గరకు తీసుకువెళతానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇన్స్యూరెన్స్ విషయంలో సభ్యులు చెప్పిన అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. రైతులకి వ్యతిరేకంగా ఉన్న ఇన్స్యూరెన్స్ విధానాన్ని మార్చాలని అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి గారు కోరారు. ఒక ప్యారామీటర్‌లో ఒప్పుకొన్నారు. As a pilot project గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఈ సంవత్సరం 5 జిల్లాలలో యింప్లిమెంట్ చేయడం జరుగుతోంది. త్రెషోల్డ్ ఈల్డ్‌ప్రిమియం విషయంలో మార్చారు. కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వస్తామని నేను ఇంతకు ముందే చెప్పాను. ప్రతి రైతుకి ఇవ్వాలి. పోయిన సంవత్సరం రూ.15కోట్లు కాగా, ఈ సంవత్సరం16 కోట్లు ఔతోంది. ఈ కరువులో ఫస్ట్ టైం టార్గెట్ ఫిక్స్ చేసిన దాని కంటే ఎక్కువగా ఇచ్చింది. అది అందరికి వస్తుందని కాదు. అనుకొన్న టార్గెట్ ఖచ్చితంగా ఇవ్వాలి. రైతు మిత్ర గ్రూప్ ద్వారా అటెండింగ్ ఫార్మర్స్‌కి ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. 9650 గ్రూపులకు రూ.102 కోట్లను ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు పవర్ గురించి చెప్పారు. నాణ్యమైన పవర్ ఇవ్వడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నాము. మినిమం సపోర్టు ప్రైస్ కేంద్ర ప్రభుత్వం ఏ ఏ ధాన్యాలకు నిర్ణయించిందో వాటన్నిటికి ఎమ్.ఎస్.పి. ఇస్తామని హామీ ఇస్తున్నాను. ఒక్క రూపాయి కూడా తక్కువకి అమ్మాల్సిన అవసరం లేదు. అన్ని మార్కెటు కేంద్రాల్లో, కొనుగోలు కేంద్రాల్లో, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా గానీ, ఆయిల్ ఫెడరేషన్ ద్వారా కానీ ఖచ్చితంగా కొనే జవాబుదారి మాది. రైతులను మార్కెటు యార్డుల్లో దోచుకొంటున్నారని అన్నారు. దాంట్లో విభేధాలు లేవు. మేము కూడా అంగీకరిస్తున్నాము. మార్కెట్ వికేంద్రీకరణ నాలుగు లక్షల టన్నులతో ముగిసింది. తెలంగాణాలోని 7 జిల్లాలలో ప్రారంభమైంది. నిజామాబాద్ జిల్లాలో చాలా సక్‌సెస్‌ఫుల్ గా నడుస్తున్నది. ఈ విధానం రాబోయే రోజులలో రాష్ట్రమంతటా విస్తరించి, మినిమం సపోర్టు ప్రైస్ విషయంలో ఎక్స్‌ప్లాయిటేషన్‌కి గురి కాకుండా, రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Q. No. 3927 withdrawn at the request of the Member.

ఉ.10.20

## పెట్రోల్, డీజెల్ ధరల పెరుగుదల

ప్రశ్న నెం.9(3894)

Sri K. Subbarayudu, Smt. Padala Aruna (Gajapathinagaram), Smt. A. Uma Madhava Reddy (Bhongir),Sri K.Balarama Krishna Murthy (Addanki), Sri E. Dayakar Rao (Wardhannapet),Smt. L. Lalitha Kumari (Palamaneru) -Will the Minister for Commercial Taxes be pleased to state:

a) The amount of additional burden on the public and t he Government due to the hike in petrol, diesel and gas prices by the Central Government for the last one and half year;

b) Whet her it is a fact that the Governfment had added more burden on public in the form of sales tax in addition to the hiked prices;

c) If so, the steps proposed to be taken in the matter and the details trhereof; and

d) The special steps being taken for the production of alternative fuels such as ethanol and bio-diesel to save foreign exchange and the incentives being given by the Central Government to the States in this regard?

MINISTER FOR COMMERCIAL TAXES(SRI KONATHALA RAMAKRISHNA):

a) As stated in the question itself, the Central Government is concerned with hike in petrol, diesel and gas prices. The Government of Andhra Pradesh is not concerned.

b) It is a fact that the rate of tax on petrol was enhanced from 32.55% to 34%, on diesel from 21.333% to 23% w.e.f 28.07.2005. But, on gas, the rate of tax has not been increased by the Statre. In fact, the Andhra Pradesh Government reduced the rate of tax on gas from 16% to 12.5% on enforcement of VAT Act, w.e.f 01.04.2005.

c) Does not arise.

d) One of the measures taken is that Bio-diesel is included in Schedule IV, liable for 4% tax as against 23% leviable on diesel.

శ్రీ కె. సుబ్బా రాయుడు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పిన దానికి రిటన్‌గా ఇచ్చిన దానికి పూర్తిగా అవాస్తవాలు. ఎందుకంటే , మంత్రి గారు ఇక్కడ సమాధానం చెబుతూ ఇక్కడ పెరిగిన ధరలకూ మాకూ ఎటువంటి సంబంధం లేదని సమాధానం చెప్పారు. బి. కి సమాధానం చెప్పినప్పుడు టాక్సు పెంచామని వారు ఒప్పుకుంటున్నారు. అంటే పెరిగినటువంటి ధరలలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్షంగా సంబంధం ఉన్నట్లుగా మంత్రి గారి సమాధానంలో ఉంది. ముఖ్యంగా మేము డిమాండు చేసేది ఒకటే. ఎన్నిల ముందు కాంగ్రెసు పార్టీ వారు , తాము తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే పెట్రోలు , డీజిల్స్ మీద ధరలు పెంచమని అన్నారు. ఆనాడు రాష్ట్ర నాయకులు, కేంద్ర నాయకులు స్పష్టంగా ఆ విషయం చెప్పారు. గ్యాస్ పై టాక్స్‌కు సంబంధించి మహిళలకు లెటర్స్ కూడా రాశారు. కానీ ఈ నాడు 5 సార్లు ధరలను పెంచడం జరిగింది. నేను మంత్రి గారిని కోరేది ఏమిటంటే, ఈ నాడు పెట్రోలు, డీజిల్ ధరలు ఒరిజినల్‌గా అంటే కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వంగానీ వేసిన టాక్స్ లేకుండా, అంటే టాక్స్ తీసి వేసి చూస్తే, పెట్రోలు ధర లీటరుకు రూ. 17.26 పైసలు, డీజిల్ ధర లీటరుకు రూ. 18.25 పైసలు వచ్చే మాట వాస్తవమా కాదా?

ఎందుకంటే రాష్ట్రంలోనూ, కేంద్రం లోనూ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. మీది జాతీయ పార్టీ. కాంగ్రెసు పార్టీ జాతీయ పార్టీ. కేంద్రంలో సోనియా గాంధీ , కేంద్ర ప్రభుత్వం వారు రాజశేఖర్ రెడ్డి గారు ఏది చెబితే అదే అని అంటున్నారు. మేము కోరేది పెరిగినటువంటి ధరలను గురించి, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మీద ఒత్తిడి తెచ్చి తగ్గించే ప్రయత్నం చేస్తున్నారా? ' సందట్లో సడేమియా ' అన్నట్లుగా సేల్స్ ట్యాక్స్ పెంచిన విషయాన్ని మీరే ఒప్పుకుంటున్నారు. అంటే 'గోరుచుట్టు మీద రోకటి పోటు ' లాగా అసలు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, గ్యాస్ ధరలకు ఇబ్బడి ముబ్బడై ధరలు ఆకాశం అంటే పరిస్థితి ఉన్నపుడు మరల 34 శాతం పెంచిన విషయం వాస్తవం కాదా? తక్షణం దీనిని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా లేదా? నేను ఖచ్చితంగా అడిగేది, రాష్ట్ర ప్రభుత్వం సేల్సు టాక్సు తగ్గించి, ప్రజలను ఆదుకుంటుందా లేదా? మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం పెంచినటువంటి ధరలు తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని నేను డిమాండు చేస్తూ, కోరుతున్నాను.

శ్రీ కె.రామకృష్ణ : అధ్యక్షా, వారు కూడా గతంలో మంత్రిగా పని చేశారు. పెట్రోలు, డీజిల్ మీద రేట్లు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా సంబంధం లేదు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఇంటర్నేషనల్ ప్రైసెస్ పెరిగాయి. ప్రభుత్వం వారు ఆ పెరుగుదల మేరకు ధరలు పెంచి, తగ్గితే తగ్గించడానికి రేట్లు రిఫ్లెక్ట్ చేయాలన్నది గత కేంద్ర ప్రభుత్వం ఎన్‌డిఎ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం. గతంలో ఎన్‌డిఎ అధికారంలో ఉన్నపుడు సుమారు 25 పర్యాయాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ మీద ధరలు పెంచారు. కాంగ్రెసు అధికారం లోకి వచ్చేక కాంగ్రెసు మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నపుడు సుమారు 7-8 సార్లు రేట్లు పెరిగాయి. 720 వేల కోట్ల రూపాయలు డైరెక్టుగా నష్ట పోతున్న పరిస్థితిలో రేట్లు సుమారు 5-6 రూపాయలు లీటరుకు పెంచమని అంటే,

మేము కేవలం 2 రూపాయలు మాత్రమే పెంచిన పరిస్థితులు ఉన్నాయి. ఈ రోజు వారు చెప్పినట్లు అంత ఎక్కువ ధర పెరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్రోలు మీద 1.45 శాతం పెంచింది అంటే, లీటరుకు 49 పైసలు పెంచాము. డీజిల్ లీటరుకు 43 పైసలు పెరిగింది. అంతే తప్ప వారు చెప్పినట్లు రూ.30, రూ.10 గ్యాసు మీద పెరగలేదు. ఇవన్నీ కూడా వారు చెప్పినట్లు ఈ టాక్సు పెరుగుదల మనం 21.6.2005లో పెట్రోలు మీద 1.45 శాతం , డీజిల్ మీద 1.65 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం సేల్సు టాక్సు పెంచిన పరిస్థితి ఉంది తప్ప, అంతకంటే ఎక్కువ పెంచిన పరిస్థితి లేదు. వారు ప్రశ్న అడుగుతూ, ఈ రేట్లు తగ్గిస్తారా లేదా అని అడిగేరు._ మేము కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఎక్సైజు డ్యూటీని తగ్గించాలని కోరడం జరిగింది. ఇప్పటికే వ్యాట్ ఇంప్లిమెంట్ చేయడంలో వచ్చిన రేట్లు తగ్గడం వల్ల రూ.750 కోట్ల రూపాయలు నేరుగా ఆర్థిక లోటు ఏర్పడుతోంది. కాబట్టి ఇప్పుడు తగ్గించడం సాధ్యం కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. 2002-03 సంవత్సరం నాటికి ఈ డీజిల్ మీద, పెట్రోలు మీద టాక్సు పెంచిన దాని మీద వచ్చిన ఆదాయం ఎంత? గతంలో వచ్చిన ఆదాయం ఎంత? ఈ రోజు వస్తున్న ఆదాయం ఎంత? రాష్ట్రానికి వస్తున్న ఆదాయం ఎంత? గ్యాస్ మీద కేంద్ర ప్రభుత్వానికి 2002-03 సంవత్సరానికి వచ్చిన ఆదాయం ఈనాడు వస్తున్న ఆదాయం ఎంతో స్పష్టంగా చెప్పాలి. అదే విధంగా మంత్రి గారు కేవలం కొంతే చెబుతున్నారు. ఈనాడు సేల్సుటాక్సులో తీసుకున్న వేలాది కోట్ల రూపాయలు ప్రజల మీద భారం పడింది. మంత్రి గారు చెప్పారు, గతంలో మేము కూడా మంత్రిగా పని చేశామని. ఆ రోజున్న పరిస్థితి, ఈరోజున్న పరిస్థితి ఒకసారి చూస్తే ఈనాడు పెట్రోలు, డీజిలు ధరలు బాగా హైక్ ఉన్నపుడు మన రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని వేసిన అదనపు పన్నుల మూలంగా ప్రజలు భరించలేని పరిస్థితులు ఉన్నాయి. ధరలు ఆకాశాన్ని అంటడంతో దీని మూలంగా ప్రజలు భారాన్ని మోయలేని పరిస్థితిలో ఉన్నారు. పరోక్షంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దాదాపు సామాన్య ప్రజానీకం జీవితం దెబ్బ తినే పరిస్థితి ఉంది. కాబట్టి, సేల్సు టాక్సు రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని పెంచినప్పటికీ, ఏ మేరకు టాక్సులో ఎంత మేరకు తగ్గించడానికి ఖచ్చితంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో గౌరవ మంత్రి గారు చెప్పాలి. అలాగే 2002-03 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వానికి ఈ టాక్సు రూపంలో వచ్చిన ఆదాయం ఎంత? ఈనాడు వస్తున్న ఆదాయం ఎంత? ఖచ్చితంగా చెప్పాలి.

శ్రీ కె. రామకృష్ణ : అధ్యక్షా, వారు ప్రశ్నించిన 2002-03 సంవత్సరానికి సంబంధించిన టాక్స్ ఆదాయం ఎంత ఉందనే విషయంలో ఆ ఫిగర్సు నా వద్ద లేవు. కావాలంటే తర్వాత ఆ ఫిగర్సు వారికి పంపించడం జరుగుతుంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ పెట్రోలు, డీజిల్ టాక్స్ మీద వచ్చిన ఆదాయం రూ. 1869 కోట్లు వచ్చింది. గత ఏడాది మొత్తం రూ. 3,672 కోట్లు వచ్చింది. 2002-03 సంవత్సరానికి సంబంధించిన ఫిగర్స్ తప్పనిసరిగా వారికి పంపిస్తాను. ఈ రోజు గ్యాస్ మీద ఈ ప్రభుత్వం వచ్చాక 16 శాతం ఉన్నటువంటి టాక్స్ 12.5 శాతానికి తగ్గించడం జరిగింది. వారు చెప్పినట్లుగా విపరీతంగా కాదు. ఈ మధ్య పెట్రోలు మీద రూ. 9.56 పైసలు పెరిగింది. గత ఏడాదిన్నరలో డీజిల్ మీద కూడా, పెట్రోలు మీద కూడా రూ. 11.22 పైసలు పెరిగింది. అయితే సేల్స్ టాక్స్ తగ్గించే అవకాశాలు ఇప్పుడు వెంటనే లేవు. గతంలో రామనాయక్ గారు పెట్రోలియం మంత్రిగా ఉన్నప్పుడు కూడా పెట్రోలు రేట్లు సుమారు 25 సార్లు పెంచినప్పుడు పెట్రోలుకు రూ. 10 లు, డీజిల్ మీద రూ. 13 పెరిగింది.
ఉ.10.30

రాష్ట్ర ప్రభుత్వాన్ని సేల్స్‌టాక్స్ తగ్గించమని కోరటం జరిగింది. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు సేల్స్‌టాక్స్ తగ్గించే అవకాశమే లేదు, రెవెన్యూ నష్టపోతామని స్పష్టంగా చెప్పారు. వారు తీసుకున్న స్టాండ్‌నే మేము తీసుకుంటున్నాము. ఇప్పుడు అవకాశం లేదు. దీనిని ఇమ్మీడియెట్‌గా తగ్గించే అవకాశం లేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ప్రొటెస్ట్ చేయటానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Please confine yourself to the protest.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఈ ప్రభుత్వ నిర్ణయం రాష్ట్ర ప్రజలపై చాలా పెద్దయెత్తున్న భారం వేస్తుంది. స్పష్టంగా కొన్ని సజెషన్స్ ఇచ్చాము. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని గ్యాస్, పెట్రోల్, డీజిల్‌పై ధరలు పెంచటంవలన సామాన్య ప్రజలపైన మోయజాలని భారంపడుతోంది. ఈ ధరల ప్రభావంవలన నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోతున్నాయి. వాటిని మీరు నియంత్రించటానికి సజెషన్స్ చేశాము. పర్సంటేజ్‌వారీగా మన టాక్సేషన్ పెరుగుతోంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎప్పుడు పెంచినా దానికి తగ్గట్లుగా సేల్స్‌టాక్స్ పర్సంటేజ్ పెంచుతున్నారు. టాక్సేషన్‌ను స్టెబిలైజ్ చేయమని మేము అడుగుతున్నాము. ధర ఎంత పెరిగినా ఇంతకు మించి సేల్స్‌టాక్స్ పెంచము అనే విధంగా స్టెబిలైజేషన్ చేయండి. టాక్సేషన్ రెండు రూపాయలా, అయిదు రూపాయలా లేక పది రూపాయలా అనేది స్టెబిలైజ్ చేయండి. 2002లో మేము తగ్గించలేదని వారు అంటున్నారు. 2002-03లో ఆనాడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై వచ్చిన సేల్స్ టాక్స్ ఎంత, ఇప్పుడు ఎంత వస్తుందనేది ఒక్కసారి చెప్పండి. దాదాపుగా ఈనాడు రెట్టింపు ఆదాయం వస్తోంది. కారణం ఏమంటే ఈనాడు పర్సంటేజ్‌వారీగా పెంచుకుంటూ పోతున్నారు. గత సంవత్సరమే రూ.3,670 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సంవత్సరం ఇప్పటికే రూ.1,860 కోట్లు వచ్చింది. ఇంకా ఆరు నెలలు ఉన్నది. ఇది రూ.4,000 కోట్లు మించిపోతుంది. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత విపరీతంగా ఆదాయం వస్తుంది. ఫైనల్‌గా బర్డెన్ అనేది సామాన్య ప్రజలపైన పడుతుంది. దానిని తగ్గించాలి. గ్యాస్‌పైన నూరు రూపాయల సబ్సిడీని ఇస్తామని ఎన్నికలప్పుడు వాగ్దానం చేశారు. ఆ సబ్సిడీ మాట ఏమోగాని గ్యాసే దొరకకుండా మాయం అయ్యే పరిస్థితి వచ్చింది. గ్యాస్‌పైన కేవలం 12% టాక్సేషన్ వేస్తున్నామని మీరు చెబుతున్నారు. ఒకవైపు సప్లైలేదు, రెండవ వైపు దానిపైన ఉన్న టాక్సెస్ కూడా విపరీతంగా ఉన్నాయి. ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం సేల్స్‌టాక్స్ రూపంలో రూ.4,000 కోట్ల ఆదాయాన్ని పెంచుకోబోతున్నారు. ఈ సేల్స్‌టాక్స్‌ను తగ్గించినట్లయితే భారం తగ్గుతుంది. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గుతాయనే సూచన ఇచ్చినప్పటికీ ఈ ప్రభుత్వం మొండి వైఖరితో తగ్గించే ప్రసక్తే లేదని మంత్రిగారు చెబుతున్నారు. ఆ మార్గంలో ఆలోచన చేయమని చెబుతున్నాము. యాజిటేషన్స్ చేశాము. బయట రకరకాలైన ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పటికైనా పెట్రోలియం ప్రొడక్ట్స్‌పైన స్టెబిలైజేషన్ ఆఫ్ టాక్సెస్ ఎనౌన్స్ చేయాలి. చేయటానికి వీలులేదని మంత్రిగారు స్పష్టంగా హామీ ఇస్తున్నారు. చేసే ప్రసక్తే లేదని చెబుతున్నారు. మేము ఎట్టి పరిస్థితుల్లో పర్సంటేజ్ ఆఫ్ టాక్సేషన్ స్టెబిలైజ్ చేయాలని కోరుతున్నాము. Again I am repeating. స్టెబిలైజేషన్ అనేది లేనట్లయితే ధరలు ఇంకా పెరిగే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే అయిదుసార్లు పెంచారు. అయినప్పటికీ మాయొక్క డిమాండ్‌ను మన్నించనందుకు, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించటానికి అంగీకరించనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ కె. రామకృష్ణ: అధ్యక్షా, పాపం వారికి ప్రతిపక్షంలోకి వెళ్లిన తరువాత చాలా ప్రేమ పెరిగింది. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు వారు ఈ చర్య తీసుకుని ఉంటే బాగుండేది. గతంలో కేంద్రంలో పెట్రోలియంశాఖామంత్రిగా రామ్‌నాయక్‌గారు ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు సేల్స్‌టాక్స్ తగ్గించుకోమని సూచన చేసినప్పటికీ ఆ సూచనను ఎప్పుడూ ఖాతరు చేయలేదు, ఎప్పుడూ పట్టించుకోలేదు. ఈనాడు ఎంపవర్డ్ కమిటీలు కేంద్రంలో, అన్ని రాష్ట్రాలలో ఏర్పడ్డాయి. అన్ని రాష్ట్రాల ఫైనాన్స్ మినిస్టర్స్ ఎంపవర్డ్ కమిటీలో వ్యాట్ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. పెట్రోల్, డీజిల్ రేటు అన్ని రాష్ట్రాలలో ఒకేవిధంగా ఉండేట్లు స్టెబిలైజ్ చేయాలని, 20% సీలింగ్‌పెడితే మంచిదని, తద్వారా వచ్చే రెవెన్యూ లాస్ కేంద్రప్రభుత్వంనుండి కాంపెన్‌సేట్ చేయాలని కోరటం జరిగింది. పెట్రోల్, డీజిల్, లిక్కర్‌లపై దాదాపు 45% రెవెన్యూ పైనే మనకు వస్తుంది. పెరుగుతున్న రేట్లను దృష్టిలో పెట్టుకుని ఒక సీలింగ్ పెట్టుకోవాలనే ఆలోచన అయితే జరుగుతోంది. తప్పనిసరిగా కేంద్రంతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవటానికి ప్రయత్నిస్తామని తెలియచేస్తున్నాను.

## నక్సల్ ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ

ప్రశ్న నెం.10(3126)

డా.సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్ సమకూర్చే ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వంవద్ద ఉన్నాయా?

ఆ) అయితే, ఆ నిర్దేశిత ప్యాకేజ్ వివరాలు ఏమిటి?

ఇ) అట్టి ప్యాకేజ్ ఎప్పటిలోగా అమలుచేస్తారు?

ముఖ్యమంత్రి తరపున హోంశాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):

అ) అవునండీ.

ఆ) పరిశీలనకోసం ఒక ప్రత్యేక ప్రాజెక్ట్‌ను నాబార్డ్‌కు పంపడమవుతున్నది.

ఇ) దీనిని మూడు సంవత్సరాలలో అమలుపరచడమవుతుంది.

శ్రీ వంశీకృష్ణ: అధ్యక్షా, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో గతంలో ఎప్పుడూ, ఏ ప్రభుత్వం చేయనివిధంగా రాష్ట్రప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి చొరవవలన ప్రత్యేక ప్యాకేజ్‌ను ప్రకటించటం, ప్రతిపాదనలు పంపటం జరిగింది. ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అటవీ ప్రాంతాలలో ఉన్న చాలా గ్రామాలకు ఈరోజువరకు రోడ్డు సౌకర్యం, ఎలక్ట్రిసిటి ఫెసిలిటీస్, హౌసింగ్, ఇరిగేషన్ ఫెసిలిటీస్, ఎడ్యుకేషన్, హెల్త్, యూత్ ఎంప్లాయ్‌మెంట్, ల్యాండ్ పర్చేజ్ స్కీమ్, ఎసైన్‌మెంట్ ల్యాండ్స్ విషయంవంటి అనేక సమస్యలు ఉన్నాయి. ఈవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజన్సీ ప్రాంత ప్రజలందరు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చొరవ చూపుతూ వాటి అభివృద్ధికోసం ప్రత్యేక ప్యాకేజ్‌ను ప్రకటించటం హర్షించదగిన విషయం. దానిని వెంటనే అమలుచేయాలని మనవిచేస్తున్నాను. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి యువత గత ప్రభుత్వ నిర్వాకంవలన, అప్పుడు ఆ ప్రభుత్వం ఆ ప్రాంతాల ప్రజలను పట్టించుకోకపోవటంవలన ఉపాధి అవకాశాలులేక నిరాశనిస్పృలకు గురై ఉన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ యువతకు మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికై పాటుపడటం జరుగుతోంది. వారిని చెడు మార్గంనుండి మళ్లించి మంచి మార్గంలోకి తీసుకురావటానికి ప్రయత్నించటం జరుగుతోంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ఆర్థిక ఎదుగుదకు తోడ్పడేవిధంగా సామాజికంగా వారిని అభివృద్ధిచేయుటకై ప్రయత్నించటం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని గ్రామాలను గుర్తించటం జరిగింది. అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ ఇటువంటి ప్రాంతాలలో ఉన్న మరికొన్ని గ్రామాలను ఇంకా ఎంపికచేయవలసిన అవసరం ఉన్నది. ఫారెస్ట్ బేస్డ్, ఆగ్రోబేస్డ్ అటవీ ఉత్పత్తులను ఉపయోగించుకుని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటుచేసినట్లయితే స్థానికంగా ఉండే ప్రజలకు చాలా ఉపాధి అవకాశాలు లభ్యమౌతాయి. వారు ఆర్థికంగా ఎదిగే అవకాశం కూడా లభిస్తుంది. ప్రభుత్వపరంగా చేపట్టే సంక్షేమ కార్యక్రమాలైన రాజీవ్ యువశక్తి, పి.ఎమ్.ఆర్.వై., ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, మాడా, ఐ.టి.డి.ఎ., ఇందిరాప్రభ మొదలగు పథకాలద్వారా లోన్స్ మంజూరుచేస్తున్నప్పటికీ బ్యాంకర్స్ సహాయనిరాకరణవలన సక్రమంగా

స్కీమ్స్ గ్రౌండ్ కావటంలేదు. ప్రభుత్వపరంగా ఏజన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాంక్‌లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వెంటనే ఆయా పథకాలను గ్రౌండ్ చేసేట్లు చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.
ఉ.10.40

అధ్యక్షా, ఇంక విషయం మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మా ప్రాంతంలో చెంచులు ఎక్కువగా వున్నారు. వారిని అన్ని రకాలుగా ఆదుకోవలసినబాధ్యత ఈ ప్రభుత్వంపై వుందని మనవి చేస్తున్నాను. కొంతమంది యువత పెడదారి పట్టి నక్సలిజం వైపు మళ్లుతున్నారు. అలాంటి వారిని సరియైన మార్గంలో పెట్టడానికి కృషి చెయ్యవలసిన అవసరముంది. అదేవిధంగా చాలామంది నక్సలైట్లు జన జీవన స్రవంతిలో కలవడానికి ముందుకొస్తున్నారు. అలాంటి వారి పునరావాసం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల విషయంలో ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించవలసిన అవసరముందని మనవి చేస్తూ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, గౌ. సభ్యులు చేసినసూచనలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తూ ఇప్పటికే ఆ కృషి దిశలో Remote and interior area development ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ముఖ్యంగా resolving of land issues creating both economic and social infrastructure,extending employment and renewed opportunities and ensuring responsible governance. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తన కృషిని కొనసాగిస్తూ మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేస్తూన్నది. దానితో పాటు ఒక ప్రత్యేక ప్రణాళిక క్రింద ఇరిగేషన్, రోడ్స్, మంచినీటి పథకాలు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్, మైక్రో ఇరిగేషన్ మొదలగు పథకాల కొరకు సమారు రు. 600 కోట్లతో ఒక ప్రణాళిక తయారు చేసి నాబార్డుకు పంపించడం జరుగుతుంది. ఇది ప్రాసెస్‌లో వుంది. ఇది పూర్తయిన తరువాత రెగ్యులర్ ఫండ్స్‌తో పాటు ప్రత్యేక ప్రణాళిక అమలు చేసి మారు మూల గ్రామాల అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాలలో హింసకు తావు లేని పద్ధతుల్లో శాంతికి మారు పేరుగా ఆ గ్రామాలను తయారు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. సభ్యులు ఇచ్చిన సూచనలు దృష్టిలో వుంచుకొని ఈ ప్రణాళిక అమలయ్యేలోపల జిల్లాకు రెండు వేల చొప్పున సమారు 30 వేల గృహాలను నిర్మించాలని భావించి వాటిని శాంక్షన్ చేయడం జరిగింది. దీనిని వెంటనే టేకప్ చేస్తున్నాము.

శ్రీ జి. దేముడు (చింతపల్లి)ః మారు మూల గ్రామాలలో త్రాగడానికి నీళ్లు లేవు సార్. కనీసం ఒక్క బోర్ కూడా వేయడం లేదు.

## స్వల్ప వవధి ప్రశ్నలు

## లాల్ దర్వాజ వద్ద శిథిలావస్థలోవున్న శ్రీ మహదేవ పాతాళేశ్వరస్వామి దేవాలయం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.10-ఎ(3931-బి)

.

Sri P. Shankar Rao (Shadnagar) - Will the Minister for Panchaqyat Raj and Endowments be pleased to state:

a) Whether it is a fact that Sri Mahadeva Pataleshwara Swamy Temple situated at Lal Darwaza in the Old City of Hyderabad is very badly neglected and is in dilapidated condition; and

b) If so, the action taken by the Government to develop the said temple?

**MINISTER FOR PANCHAYAT RAJ AND ENDOWMENTS ( SRI J.C. DIWAKAR REDDY):**

a) No Sir.

b) Steps are being taken for constitution of Trust Board for renovation of temple.

డా. పి. శంకర రావుః స్పీకర్ సర్, రెనోవేషన్ కమిటీని వేస్తామని మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం. By what time, the renovation is going to be completed?If possible, by next Sivaratri లోపల ఆ కమిటీని వేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా ఆ టెంపుల్‌కు సంబంధించి కంట్రిబ్యూషన్ విషయంలో ఎగ్జెంప్షన్ ఇవ్వాలని కూడా కోరుతున్నాను. ఎందుకంటే అది అతి పురాతనమైన టెంపుల్. అక్కన్న మాదన్నల కాలంలో నిర్మించిన టెంపుల్. దాని రెవిన్యూ చాలా తక్కువగా వుంది. అది చాలా పవిత్రమైన టెంపుల్. ఆ టెంపుల్‌కు ఏ టైప్ ఆఫ్ రెనోవేషన్ టేకప్ చేస్తారు? ఎంత కాస్ట్‌తో చేస్తారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ట్రస్ట్ బోర్డు ఏర్పాటు కోసం నోటిఫికేషన్ ఇస్తాము. అప్లికేషన్లు వచ్చిన మీదట ట్రస్ట్ బోర్డు ఏర్పాటైన అనంతరం 20 శాతం కంట్రిబ్యూషన్ ట్రస్ట్‌బోర్డు వాళ్లు ఇవ్వాల్సి వుంటుంది. మిగతా 80 శాతం గవర్నమెంటు భరిస్తుంది. ట్రస్ట్ బోర్డు ఏర్పాటైన తరువాత ఏయే వర్క్స్ టేకప్ చేయాలన్నది నిర్ణయించి వాటికి సంబంధించిన ఎస్టిమేట్లతో సహా అన్ని వివరాలను మాకు పంపిస్తే వాటిని చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. ఏయే వర్క్స్ చేయాలన్నదే ఇంకా తెలియదు, శివరాత్రిలోపల పూర్తయ్యేటట్లు చూడమంటే ఎలా అధ్యక్షా? ముందుగా ట్రస్ట్ బోర్డును కాన్‌స్టిట్యూట్ చేయనివ్వండి. తరువాత చేయవలసిన కార్యక్రమాల గురించి ఆలోచించవచ్చు. ట్రస్ట్ బోర్డు నుంచి ప్రతిపాదనలు వచ్చిన వెంటనే ఆ పనులను వుయ్ విల్ టేకప్ ఇమ్మీడియట్లీ.

## సంగారెడ్డి నుండి దొమ్మాట నియోజకవర్గంలోని కుకునూర్‌పల్లికి ఐ.టి.ఐ.ని తరలింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10-బి(3932–ఐ )

శ్రీ ఎస్.రామలింగా రెడ్డి (దొమ్మాట) – గౌరవనీయులైన ఉన్నత విద్య, ఐ టి ఐ శాఖల మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 1994వ సంవత్సరంలో అప్పటి గవర్నర్ గారిచే దొమ్మాట నియోజకవర్గం, కొండాపూర్ మండలం, కుకునూరుపల్లిలో శంఖుస్థాపన చేసినట్టి ఐ.టి.ఐ.ని కుకునూర్‌పల్లిలో కాకుండా అక్కడికి 140 కిలోమీటర్ల దూరంలో వున్న సంగారెడ్డిలో నడుపుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందా?

ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

ఇ) కుకునూర్‌పల్లికి ఐ. టి.ఐ. ని ఎప్పటిలోగా మారుస్తారు?

**ఉన్నత విద్య, ఐ.టి.ఐ. శాఖల మంత్రి(శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు):**

అ) అవునండీ.1999 జనవరిలో శంఖుస్థాపన చేయడం జరిగింది.

ఆ) సంగారెడ్డిలో ఐ.టి.ఐ. ని నిర్వహించడానికి గల కారణాలుః

1. అనువైన ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలు లేనట్టి అతి చిన్న పట్టణం కుకునూర్‌పల్లి.

2. వెంటనే నిర్మాణాన్ని చేపట్టడానికి భూమి ఏదీ లభ్యంగా లేదు. ఐదు ఎకరాల భూమిని కలెక్టరుకు విరాళంగా ఇవ్వడమయింది. మెదక్ జిల్లా కలెక్టర్ 3.4.2005 తేదీగల తమ ప్రొసీడింగుల నెం. ఇ3/8376/2005 ద్వారా ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్‌కు ఆ భూమిని బదిలీ చేశారు. డిజైన్లు, అంచనాలు రూపొందించడం జరుగుతున్నది.

ఇ) అనువైన ప్రైవేట్ అద్దె భవనాలు దొరికిన వెంటనే లేదా కొత్త శాశ్వత భవనాలు నిర్మించిన వెంటనే కుకునూర్‌పల్లికి ఐ.టి.ఐ. ని మార్చడం జరుగుతుంది.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డిః సర్, మంత్రి గారి సమాధానం బాగానే వున్నప్పటికీ చాలా బాధాకరమైన సంఘటన సార్. మనం రాజకీయాల్లో ఎత్తులు, జిత్తులు వేసుకోవచ్చు కాని రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ గారి విషయంలో కూడా రాజకీయాలు చేయడం తెలుగుదేశం పార్టీకే దక్కింది. ముఖ్యంగా 1994 శాసనసభ ఎన్నికలకు ఆరు నెలల ముందు అప్పటి గవర్నర్ శ్రీ రంగరాజన్ గారిని కుకునూరు పల్లికి ఆహ్వానించి........ వాస్తవానికి కుకునూరుపల్లి చిన్న గ్రామమేమీ కాదు. రాజీవ్ రహదారిపై వున్న పెద్ద గ్రామమే. ఆ గ్రామానికి అప్పటి రాష్ట్ర గవర్నర్ శ్రీ రంగరాజన్ గారిని ఆహ్వానించి ఆయన చేత శంఖుస్థాపన చేయించారు. ఆ కార్యక్రమంలో ముగ్గురు, నలుగురు మంత్రులు కూడా పాల్గొన్నారు. ఆ తరువాత ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత జరిగిన ఎన్నికలలో అంటే 1999లో కూడా తెలుగుదేశమే అధికారంలోకి వచ్చింది. కుకునూరు పల్లిలో ఐ టి ఐ కి శంఖుస్థాపన చేసినప్పటికీ, అక్కడ స్థలం వున్నప్పటికీ దానిని అక్కడ నిర్మించకుండా అక్కడికి 140 కిలో మీటర్ల దూరంలో వున్న సంగారెడ్డిలో నిర్వహిస్తున్నారు. నేను శాసనసభ్యునిగా ఎన్నికైన తరువాత ఆ గ్రామంలో ఆసుపత్రి నిర్మాణానికి స్థలం ఇప్పించడం జరిగింది. ఈ ఐ టి ఐ కి కూడా ఏడెకరాల స్థలం ఇప్పించడం జరిగింది. ఆ స్థలం ఇప్పించి కూడా ఆరు మాసాలైంది. అయినా వాటికి సంబంధించిన డిజైన్లు తయారు కాలేదని ఇప్పటి వరకు ఆ ఐ టి ఐ నిర్మాణం పనులు ఇంతవరకు టేకప్ చేయలేదు. రాష్ట్ర ప్రథమ పౌరుడు శంఖుస్థాపన చేసినప్పటికీఅప్పుడు అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం దాని నిర్మాణం గురించి పట్టించుకోని పరిస్థితులో శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం దానికి స్థలం ఇప్పించి ఆరు మాసాలైనప్పటికి ఇప్పటివరకు దాని నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించబడలేదంటే బాధాకరమైన విషయం. మాది పేద కాన్స్టిట్యుయన్సీ.అక్కడంతా పేద ప్రజలుంటారు. ఆ ప్రాంత ప్రజలు ఆ ఐ టి ఐ నిర్మాణం కోసం నన్ను పదే పదే అడుగుతున్నారు. కాబట్టి ఆ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఐ టి ఐ నిర్మాణాన్ని చేపట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు 1994లో అక్కడ ఐటిఐ కి శంఖుస్థాపన చేసినప్పటికీ తగిన స్థలంలేదని దాని నిర్మాణం ప్రారంభించబడలేదు. ప్రస్తుతం గౌ.సభ్యులు చెప్పినట్లు అక్కడ ఐ టి ఐ నిర్మాణం కోసం రీసెంట్‌గా ఏడెకరాల స్థలం ఇప్పించారన్న విషయానికొస్తే గవర్నమెంటు లెక్కల ప్రకారం ఐదెకరాల మాత్రమే ఇచ్చినట్లుగా వుంది. నిబంధనల మేరకు ఐ టి ఐ నిర్మాణం కోసం ఐదెకరాల స్థలం అవసరమవుతుంది. అయితే వాళ్లిచ్చిన ఐదెకరాల స్థలంలో అక్కడ ట్యాంక్‌బండ్ ఏరియా వున్నది. అందువల్ల రెండు ఎకరాల స్థలంలో శంఖుస్థాపన చేయడం జరిగింది. ఆ ప్రాంతంలో ట్యాంక్ బండ్ ఏరియా వున్నందువల్ల దానిని రిమూవ్ చేయడంలో డిలే జరిగిన మాట వాస్తవం. అక్కడ అదిట్యాంక్‌బండ్ ఏరియా కావడం వల్ల గవర్నర్ గారు శంఖుస్థాపన చేసినప్పటికీ అక్కడ భవన నిర్మాణం జరగలేదు.

ఉ 10 50

అతి తొందరలోనే నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఆర్ అండ్ బి కి ఎస్టిమేట్స్, ప్లాన్ తయారుచేయమని చెప్పడం జరిగింది. అది జరిగిన వెంటనే ఫైనాన్స్ డిపార్టుమెంటుతో సంప్రదించి వెంటనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజే స్తున్నాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. ఐదు ఎకరాల స్థలం కాదు, మేము ఆల్‌రెడీ ఏడెకరాల స్థలం ఇచ్చాం . ఆ భవన నిర్మాణానికి కావలసిన డబ్బులు ఎప్పుడు కేటాయిస్తారు, నిర్మాణ పనులు ఎప్పుడు మొదలుపెడతారు, ఎంత టైము లోపల చేపడతారో చెప్పాలని కోరుతున్నాను. ట్యాంక్ బండ్ అంటున్నారు, వాస్తవానికి అక్కడ ట్యాంకే లేదు. ట్యాంక్‌బండ్ ఉండి నిర్మాణానికి అనువుగా లేనపుడు శంఖుస్థాపనకు గవర్నర్‌గారిని ఎందుకు ఇన్‌వైట్ చేశారు? తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు కేవలం ఎన్నికలలో గెలవడానికి, ఓట్ల కోసం ఈవిధంగా చేయడం ఎంతవరకు సమంజసం? గవ ర్నర్ పదవి చాలా అత్యున్నతమైనది. ఆయన రాష్ట్ర ప్రథమ పౌరుడు, అటువంటి వ్యక్తిని ఓట్ల కోసం వాడుకోవడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఎస్టిమేట్స్, ప్లాను వచ్చిన తర్వాత ఫైనాన్స్ డిపార్టుమెంటు క్లియరెన్స్ తీసుకుని ఇమ్మీడి యేట్‌గా టేకప్ చేయడం జరుగుతుంది. స్పెసిఫిక్‌గా టైము అంటూ లేకుండా ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా తీసు కుంటామని తెలియజేస్తున్నాను.

## ప్రకటన

MR. SPEAKER : I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 117 Starred Questions, 34 Un-starred Questions and 2 Short Notice Questions not included in the lists till 08.10.2005 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and notices under Rule 74 and 304 which were admitted and communicated to the Departments for which answers have not been received the Ministers concerned are directed to furnish replies directly to the Members.

## జీరో అవర్

శ్రీ వి. సురేందర్ రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి బి.టి. కాటన్ విషయంలో లాస్ట్ టైము వరంగల్ జిల్లాలో చాలా పెద్ద ఎత్తున నష్టం జరిగిందనే వాస్తవాన్ని ఈ సభ దృష్టికి తీసుకరావడం జరిగింది. దీనికి వ్యవసాయ శాఖా మంత్రి ముందుకు వచ్చి, అక్కడ జరిగిన తప్పులకు బాధ్యత వహించి అక్కడ వున్న జె.డి. ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈరోజు వరంగల్ జిల్లాలో ఆర్‌సిహెచ్-2 రకం పత్తిని ఒకటిన్నర లక్ష ఎకరాలలో విత్తడం జరిగింది. నిన్న మొన్న పేపర్లలో ఫుల్ పేజీ ఆర్టి కిల్స్ వచ్చాయి, ఏమంటే ఆర్‌సిహెచ్-2 కు వైరస్ సోకింది, దీని వల్ల ఎకటిన్నర లక్ష ఎకరాలు మొత్తం పంట నాశనం అయ్యే పరిస్థితి ఉందని . ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినా దాని గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. లాస్ట్ టైము 30 వేల ఎకరాలలో నష్టం జరిగితేనే మొత్తం జిల్లాకు జిల్లానే అతలాకుతలం అయింది, ఇప్పుడు ఒకటిన్నర లక్ష ఎకరాలలో మొత్తం పంట నాశనమైతే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించండి . తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు మూడు సంవత్సరాల క్రితం రాయలసీమలో గ్రౌండ్ నట్ పంటకు ఈవిధంగా జరిగితే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని కంట్రోలు చేయడం జరిగింది. అలాంటి వైరసే ఇప్పుడు ఆర్‌సిహెచ్-2కు సోకింది. దీని మీద చర్యలు తీసుకోకపోతే రాబోయే సన్‌ఫ్లవర్ ఇతర పంటలకు కూడా ఇది సోకి అవి కూడా మొత్తం నాశనం అయ్యే పరిస్థితి వుంది. దీనిమీద శాస్త్రవేత్తలు పరిశోధనలు

చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు పేపర్లలో ఆర్టికల్స్ వచ్చాయి. దీని మీద ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకో లేదు. ఒక్క వరంగల్ జిల్లాలోనే దీని వల్ల రూ. 300 కోట్ల మేరకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది ప్రభుత్వం సిఫారసు చేసిన ఆర్‌సి హెచ్-2 విత్తనమే దీనికి కారణం అయింది. కావున ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

అలాగే రైతులకు యూరియా బస్తాలు లభ్యం కావడం లేదు. రైతాంగం మొత్తం తల్లడిల్లుతోంది. ఉన్న స్టాకు పదిహేను , నెల రోజులకు మాత్రమే సరిపోతుంది. అవసరమైన చోట సప్లై చేయకపోతే ఇక ప్రభుత్వం ఎక్కడ చేస్తుందో స్పష్టంగా జవాబు చెప్పాలని అడుగుతున్నాను. రైతులకు కావలసిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాం .

శిక్షణా శిబిరాల పేరుతో డబ్బులు ఇస్తున్నారు, మా వరంగల్ జిల్లాకు సంబంధించి ఇచ్చిన దాదాపు రూ. 10 లక్షలు దుర్వి నియోగం అయ్యాయి. అక్కడ వున్న జె.డి. గారు ఒక జిల్లా మంత్రిగారి అండదండలను చూసుకుని శిక్షణా శిబిరాలకు సంబంధించిన రూ. 10 లక్షలను కాజేశారు. దీని మీద ఎంక్వైరీ చేయించాలి. అక్కడ పర్మనెంట్ జె.డి. లేరు. లోకల్‌గా వున్న మంత్రిగారు ప్రస్తుతం వున్న జె.డి. గారికి ఒత్తాసు పలుకుతున్నారు. దయచేసి ఈ విషయంలో ఎంక్వైరీ చేసి తగు చర్యలు తీసుకో వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నాకు తెలిసినంత వరకు జీరో అవర్‌లో ఒక సబ్జెక్ట్ మీదే మాట్లాడాలి. కాని గౌరవ సభ్యులు మూడు సబ్జెక్టుల మీద మాట్లాడారు. బిటి కాటన్ విషయానికి సంబంధించి సైంటిస్టులను పంపించడం జరిగింది, రిపో ర్టులు రాగానే కావలసిన సహాయ సహకారాలు అందించడం జరిగింది. యూరియా గురించి ఇబ్బంది లేదు. స్టేటుమెంటు తయారైంది, మీకు కావాలంటేఇస్తాను. మిగిలిన అంశాలను నోట్ చేసుకున్నాం, ప్రాంప్ట్‌గా చేయడం జరుగుతుంది. ఏ మంత్రి ఎవ్వరి మీద ఒత్తిడి చేయలేదు. అధికారులు ఎవరి పనులు వాళ్లు చేసుకునే పరిస్థితులు ప్రభుత్వం కల్పించింది.

శ్రీ ఇ . రాజేందర్ (కమలాపూర్) : అధ్యక్షా, చేనేత సహకారం సంఘాలలో పని చేసే లక్షలాది మంది చేనేత కార్మికులకు సంబంధించిన సమస్య ఇది. గత కొన్ని సంవత్సరాలుగా చేనేత కార్మికులకు చెల్లించవలసిన థ్రిఫ్ట్ ఫండ్ విషయం ఇది. కార్మి కులు వారివారి రోజు వారీ వేతనం నుంచి వెయ్యికి పన్నెండు చొప్పున మూడు నెలలకొకసారి కేంద్ర సహకార బ్యాంకులో జమ చేస్తారు. దానికి కేంద్ర ప్రభుత్వం నాలుగుశాతం, స్టేటుగవర్నమెంటు నాలుగు శాతం, మొత్తం ఎనిమిది శాతం కలిపి జమ చేసి కార్మికులకు పే చేయాలి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ డబ్బు పే చేయడం లేదు. తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవించే దేమంటే, ఈ ఏడెనిమిది సంవత్సరాల నుంచి ఈ చేనేత కార్మికుల థ్రిఫ్ట్ ఫండ్ ఏదైతే ఉందో అది కరీంనగర్ జిల్లాలోనే దాదాపు రూ. 50 లక్షలుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 4 నుంచి 5 కోట్లు ఇప్పటి వరకు పెండింగులో ఉంది. కావున తప్పకుండా ఆ డబ్బును శాంక్షన్ చేసి పేద చేనేత కార్మికులను ఆదుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారికి చెప్పి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 55వేల మంది గ్రామ సేవకులు పని చేస్తున్నారు. వీళ్లు ఎంతో కాలంగా రెవెన్యూ డిపార్టుమెంటుకు గ్రామాలలో సేవలు అందించడం జరుగుతోంది. పార్ట్ టైము వర్క ర్స్‌గా వీరితో పని చేయించుకోవడం జరుగుతోంది. వీళ్ల వేతనాలు చాలా తక్కువగా వున్నాయి, వీళ్లకు నెలకు రూ. 1500, 1700 మాత్రమే ఇస్తున్నారు. వీళ్లకు ఏ రకమైన చట్టాన్ని వర్తింపజేయడం లేదు. పరిస్థితి ఈవిధంగా ఉంటే, ఈమధ్యనే వీళ్లకు వయోప రిమితి విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 60 ఏళ్ల వయసు లోపు ఉన్న వాళ్లు మాత్రమే గ్రామ సేవకులుగా పని చేయాలని

సర్వీసు రూల్స్ తయారు చేయడం జరిగింది. దాన్ని మంత్రిగారు కూడా ఆమోదించినట్లుగా తెలుస్తోంది. ఎంతో కీలకమైన బాధ్య తలు నిర్వహిస్తున్న ఈ గ్రామ సేవకులను పర్మనెంటు ఉద్యోగులుగా గుర్తించి వారికి చట్టపరంగా అన్ని సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. వీళ్లు రిటైర్ అయితే పెన్షన్ కూడా లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో సేవలు అందిస్తున్న వీరి విషయంలో 60 ఏళ్ల వయసు లోపు వాళ్లే పని చేయాలని షరతు విధించడం భావ్యం కాదు. 60 సంవత్సరాల పైన ఉన్న వారిని సర్వీసు నుంచి తీసేస్తే వారికి పెన్షన్ ఇవ్వాలి కదా . వారికి రిటైర్‌మెంటు బెనిఫిట్స్ , పెన్షన్ ఇవ్వండి. 60 సంవత్సరాల లోపు వయసున్న వారే సర్వీసులో వుండాలని నిర్ణయించడం సరైనది కాదు. రాష్ట్ర వ్యాప్తంగా 55 వేల మంది చేస్తుంటే, ఈ నిర్ణయం వల్ల సగం మందికి అన్యాయం జరిగే పరిస్థితి ఉంది.

ఉ.11.00

అందుకని యధాతథంగా వాళ్లను పనిచేయించండి. రిటైర్ చేయదలచుకుంటే వాళ్లకు పెన్షన్ , రిటైర్‌మెంట్ బెనిఫిట్సు ఇవ్వండి. పెన్షను ఇవ్వకుండా, రిటైర్‌మెంట్ బెనిఫిట్సు తొలగించడం చాలా అన్యాయం . 24 గంటలూ గ్రామాల్లో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ కు సేవలు చేస్తున్నారు. చాలా ఎక్కువ గంటలు పని చేస్తున్నారు. వీరికి ప్రభుత్వం అన్యాయం చేయకూడదు. దీని గురించి పునరాలోచించి రిటైర్‌మెంట్ బెనిఫిట్సు కాని పెన్షన్ అయినా ఇవ్వండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఈ విషయం గురించి పత్రికలలో కూడా చూశాను. సర్వీసు రూల్సు లేకుండా వారు ఇంతకాలం ఉన్నారు. సర్వీసు రూల్సు వస్తే వారిని ప్రొటెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. సర్వీసు రూల్సు రూపొందించాలి. అనేక సందర్భాలలో సభ్యులందరూ వీరికి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గడచిన విలేజ్ ఆఫీసర్ వ్యవస్థ ఉన్న వారిని రద్దు చేస్తూ, వీరి రూల్సును కూడా రద్దు చేశారు. చాలా కాలం గ్యాప్ ఉండేది. వారికి ఏ సహాయం చేయాలన్నా కంపాషనేట్ ఇవ్వాలన్నా, వారి కోసం సర్వీసు రూల్సు తయారు చేస్తున్నాము. దీని గురించి పత్రికలలో తప్పుడు సంకేతం ఇస్తున్నారు. ఇది వారి ప్రయోజనాలకు సంబంధించింది. వారికి ఇబ్బంది ఉంటే ఆలోచన చేసి చేద్దాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఇది కోబ్రాస్‌కు సంబంధించిన అంశం . నల్గొండ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగారికి లేఖ వ్రాశారు. స్పందన లేదు. కాబట్టి శాసనసభలో ఈ అంశాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కోబ్రాస్ పేరుతో జర్నలిస్టు వేణు గోపాల్‌గారిని హత్య చేస్తామని బెదిరించడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రిగారికి పిర్యాదు చేశారు. కోబ్రాస్ గద్దర్‌ను చంపుతామని బెదిరించారు. ప్రకాశం జిల్లాలో కుల వివక్ష నిర్మూలన సమితి అధ్యక్షుడు శ్రీ మన్నెం ప్రసాదు గారిని హత్య చేశారు. నర్సా కోబ్రాస్ మహబూబ్ నగర్ జిల్లాలో పౌరహక్కుల నేత కనకాచారిని హత్య చేశారు. మావోయిస్టులు వ్యక్తిగత హింసాకాండను, హత్యా వాదాన్ని వ్యతిరేకిస్తున్నామని కొంతమంది కోబ్రాస్ పేరుతో ఈ రకమైన హత్యాకాండను పౌరహక్కుల నాయకులపై సాగించడం ఆందోళన కరమైన అంశము. ఇప్పటి వరకు వీరిని అరెస్టు చేయకపోవడం వల్ల పోలీసు శాఖపై అనుమానాలకు తావిస్తుంది. వారి కార్యకలాపాలను అదుపులో పెట్టడం ద్వారా పోలీసు శాఖ తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలి. వేణుగోపాల్ గారికి, గద్దర్ గారికి రక్షణ కల్పించండి. పోలీసులను మీరు అదుపులో ఉంచాలి. కోబ్రాస్‌ను అదుపులో ఉంచితే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుంది. నక్సలైట్లపై నైతిక మద్దతు ప్రజల నుండి లభిస్తుంది. మా పార్టీ కూడా నక్సలైట్ల హింసా వాదాన్ని వ్యతిరేకిస్తుంది. ఈ విషయం మీకు తెలుసు. నక్సలైట్సు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. విచక్షణా రహితంగా హత్యాకాండను సాగిస్తున్నారు. ఇలాంటి నక్సలైట్సు వ్యతిరేక సంస్థల , తాము కూడా చట్ట విరుద్ధంగానే , మావోయిస్టు సంస్థల పట్ల సానుభూతిగా ఉన్న వారిని, నిస్సహాయులను హత్యలు చేసి నక్సలైట్సును భయభ్రాంతులకు గురి చేద్దామని అనుకున్నా , అది ప్రయోజనకరం కాదు. ఇంకా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుంది. వారిని అదుపులో పెట్టి శిక్షించే కార్యక్రమం తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు రాజకీయంగా అధికారంలో ఉన్న పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుంది. ప్రజలకు ప్రభుత్వ చిత్తశుద్ధి పట్ల కూడా విశ్వాసాన్ని వమ్ము చేస్తాయి. నక్సలైట్ల పట్ల నక్సలైట్ల వ్యతిరేక సంస్థల పట్ల

ప్రభుత్వం చట్ట బద్ధ చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఈ అంశంపై లోతుగా ఆలోచించి సక్రమమైన చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః ఈ విషయంలో ప్రభుత్వం తీవ్రంగా స్పందించి గతంలోనే పోలీసులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తీవ్రమైన ఈ హత్యను వెలికి తీయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశాము. గద్దర్‌కు ప్రొటెక్షన్ ఏర్పాటు చేశాము. వేణు గోపాల్ గారు కోరితే ప్రొటెక్షన్ ఇవ్వడానికి , ఆర్డర్ కూడా రెడీ చేసి పెట్టాము. అన్ని విషయాలు చెప్పడం తగదు. ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తుంది. ఆల్‌రెడీ స్పందించండి.

جناب محمد مقتدا خاں- قلعہ گولکنڈہ میں آرکیالوجی ڈپارٹمنٹ والے 250 مکانات کو نوٹسس دیئے ہیں- ان مکانات کو توڑنے والے ہیں- وہاں کے لوگ کافی پریشان ہیں- یہ لوگ نظام کی حکومت میں یہ ملٹری میں کام کرتے تھے انھیں انعام کے طور پر زمینات دیئے گئے تھے- لوگ تقریباً 50 سال سے مقیم ہیں- آرکیالوجی ڈپارٹمنٹ والے پہلے ہی کیوں ان لوگوں کو مکانات بنانے کی اجازت دیئے- پھر اب کیوں توڑنا چاہتے ہیں- یہ تقریباً 500 خاندانوں کا مسئلہ ہے- یہ سب لوگ غریب ہیں- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری مداخلت کریں اور ان مکانات کو توڑنے سے بچائیں- یہاں پر رہنے والے 5000 خاندانوں کا مسئلہ ہے- اگر Monument کی حفاظت کرنا ہی ہے تو جہاں پر خالی جگہ ہیں وہاں حفاظت کرلیں- Monument کی بات کرتے ہیں تو قلعہ گولکنڈہ کے اندر کٹورہ ہاؤز ہے اسمیں ڈرینج کا پانی جارہا ہے اس کی حفاظت نہیں کررہے ہیں- اسپیکر صاحب میں آپ کے ذریعہ ریونیو منسٹر صاحب سے گذارش کرتا ہوں اسمیں فوری مداخلت کریں اور ان مکانات کو توڑنے سے بچایا جائے- اس تعلق سے ہم نے آرکیالوجی آفیس کے سامنے دھرنا دیئے اس پر ہمارے خلاف مقدمات درج کئے گئے- میں پھر حکومت سے گذارش کرتا ہوں کہ یہ نظام سرکار نے ان لوگوں کو انعام کے طور پر یہ زمینات دیئے تھے اس پر ان لوگوں نے گھریں تعمیر کرلیئے ہیں یہ بہت ہی غریب لوگ ہیں ان کے گھروں کو توڑنے نہ دیا جائے-

جناب محمد فرید الدین- معزز رکن نے جو کہا ہے میں اس کو نوٹ کرلیا ہوں- متعلقہ منسٹر صاحب کے علم میں لاؤنگا اور جلد سے جلد اس پر کاروائی کی جائیگی-

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి రైతులు సంతోష పడుతున్న నేపధ్యంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ రోజు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈసారి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ ప్రభుత్వం సరైన ప్లానింగ్ చేయని కారణంగా రైతులు నష్టపోతున్నారు. క్రిందటి సంవత్సరం రబీలో యూరియా కొరత ఏర్పడి రైతులు నష్టపోయారు. 21 రోజులకు, 42 రోజులకు ఒకసారి వరి పంటకు యూరియా ఉపయోగించవలసి ఉంటుంది. రైతులకు యూరియా సప్లై చేయలేక పోయింది. భారీ వర్షాల వల్ల విస్తీర్ణం పెరిగి సుమారు14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సప్లై చేయాలని ప్రభుత్వం తెలిపింది. సీజన్ మొదలైనప్పటి నుండి సెప్టెంబర్ 2 వరకు సుమారు 14 లక్షల మెట్రిక్‌టన్నులు సరఫరా చేసినప్పటికీ 1లక్షా 25 వేల క్వింటాల్సు మాత్రమే వ్యవసాయ శాఖ వద్ద ఉందని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎరువుల కోసం రైతులు అనేక అగచాట్లు పడుతున్నారు. బస్తా యూరియా కోసం యుద్ధాలు చేయవలసి వచ్చింది. పోలీసు బందోబస్తుతో యూరియా కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. దాని కోసం లాఠీ ఛార్జీకూడా చేయడం జరిగింది. యూరియా కావాలి.

శ్రీ రఘువీరా రెడ్డిః దీనికి సంబంధించి స్టేట్‌మెంట్ ఇస్తాను.

ఉ.11.10

శ్రీ యల్. రాజారావు (పాడేరు) ః అధ్యక్షా, యన్‌టిఆర్., హెల్త్ యూనివర్సిటీలోని యస్‌సి., యస్‌టి., బిసి., విద్యార్థుల సమస్యలకు సంబంధించినటువంటి అంశం. ఇదే విషయంలో గత మొదటి సెషన్‌లో ఈ యూనివర్సిటీలో యస్‌సి.,యస్‌టి., బిసి., విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదనే అంశం మీద గత శాసన సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అదే విధంగా ప్రజా సంఘాలు, కొంత మంది ప్రజా ప్రతినిధులు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. దీని మూలంగా ప్రభుత్వం 167 జీవోను రూపొందించి 726 మంది యస్‌సి., యస్‌టి., బిసి., విద్యార్థులను యన్‌టిఆర్., యూనివర్సిటీలో అడ్మిట్ కావడానికి అవకాశం కల్పించినది. మరలా అదే ప్రభుత్వం 123 జీవోను రూపొందించి ఈ విద్యార్థులందరినీ కళాశాల నుండి మరలా బయటకు గెంటి, రోడ్డు మీద పడవేసింది. అధ్యక్షా, ప్రవేశం కల్పించడానికి 167 జీవోను తయారు చేశారు. మరలా వారిని గెంటివేయడానికి 123 జీవోను ఎందుకు రూపొందించవలసి వచ్చింది? ఆ విద్యార్థులు మూడు మాసాలు తరగతులకు హాజరు కావడం కూడా జరిగింది. ఇప్పుడు ఆ విద్యార్థులను రోడ్డు పైన పడవేసింది. 123వ జీవోకు సంబంధించి అడ్వకేట్ జనరల్ ప్రభుత్వానికి తప్పుడు సలహా ఇచ్చి, విద్యార్థులు ఇబ్బందులకు గురికావడానికి కారకులు అయ్యారు. ఆ పరిస్థితులలో ఇప్పుడు మూడు మాసాలు వారు క్లాసులకు కూడా హాజరు అయ్యారు. ఇప్పుడు మరలా క్లాసులకు రావద్దని అంటున్నారు. దీనికి సంబంధించి నిన్న హైకోర్టు కూడా 123 జీవో తప్పు అని చెప్పి తప్పుపట్టడం జరిగింది. ఈ పరిస్థితులలో 167 జీవోను అమలు పరచి అడ్మిషన్ అయినటు వంటి బిసి., యస్‌సి., మెడికల్, యస్‌టి., విద్యార్థులను తరగుతులకు అనుమతి ఇస్తారా, లేదా? 123 జీవో విషయంలో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించిన అడ్వకేట్ జనరల్ పైన ప్రభుత్వం చర్య తీసుకుంటుందా, లేదా? 123 జీవోను వెంటనే రద్దు చేయాలి, 167 జీవోను యథావిధిగా అమలుచేయాలని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, మెడికల్ స్టూడెంట్స్ అందరూ రోడ్డుపైన వున్నారు. You can find out or you call the Minster. ఈ రోజుతో హౌస్ క్లోజ్ అవుతుంది. మినిష్టరు గారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. బిసి., స్టూడెంట్స్ అందరూ రోడ్డు పైన వున్నారు.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి ః గౌరవ సభ్యులు ఏదైతే ఆందోళన వ్యక్తం చేస్తున్నారో, ఆ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది. ఆ విద్యార్థులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) ః అధ్యక్షా, ఇది స్కూల్ ఎడ్యుకేషన్ మినిష్టరు గారికి సంబంధించిన అంశం. రాష్ట్రములోని జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో పనిచేస్తున్నటు వంటి నాన్–టీచింగ్ స్టాఫ్ శాలరీస్‌కి సంబంధించినటువంటి అంశాన్ని ఈ సభ ద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

రాష్ట్రం మొత్తం మీద దాదాపు ఇరవై వేల మంది నాన్–టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారు. మా మెదక్ జిల్లాలో చూసినట్లయితే దాదాపు 622 మంది పని చేస్తున్నారు. వీరందరి శాలరీస్ ఇంతకు ముందు బడ్జెట్‌తో నిమిత్తం లేకుండా టీచర్స్ శాలరీస్‌తోబాటు లోకల్ ఫండ్ స్టేట్ ఆడిట్, జిల్లా లెవల్ ద్వారా అందజేసేవారు. ఎప్పుడైతే టీచర్స్ శాలరీస్ ట్రెజరీస్ ద్వారా ఇవ్వడం జరిగిందో, ఈ నాన్–టీచింగ్ స్టాఫ్‌కి సంబంధించిన శాలరీస్‌కి ఇబ్బంది ఏర్పడింది. మార్చి, 2005 నుండి నాన్–ప్లాన్ బడ్జెట్ నుండి వీరికి శాలరీస్‌ను క్వార్టర్లీ రిలీజ్ చేయడం జరుగుతుంది. దీనితో వారికి సరిపడేటటువంటి శాలరీస్ రావడం లేదు. డిలే జరుగుతుంది. దీనితో వారు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వచ్చింది. మా జిల్లాలో నాన్–టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి ప్రతి సంవత్సరమూ ఏడు లక్షలా ముప్పయి వేల రూపాయల అవసరమున్నది. కాని క్వార్టర్లీ రిలీజ్ చేయడం ద్వారా మొన్ననే ఒక కోటి అరవై ఐదు లక్షల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. వారి శాలరీస్‌కి ఈ మొత్తం సరిపోవడం లేదు. దీనితో వారి వ్యక్తిగత రెమిటెన్స్‌సెస్‌కు సంబంధించి యల్ఐసి.,గాని, ఏపిజియల్ఐయఫ్., జిపియఫ్.,లను డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసులలో జమ చేయవలసిన అవసరమున్నది. ఒకవేళ వారికి ఏదైనా ప్రమాదం జరిగితే వ్యక్తిగతంగా క్లెయిమ్స్ బెనిఫిట్స్ అందకుండా పోతున్నాయి. మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే ఇంతకు ముందు ఏ విధంగా వీరికి సంబంధించిన శాలరీస్ రెమిటెన్స్‌సెస్‌ను బడ్జెట్ కంట్రోల్‌తో నిమిత్తం లేకుండా జిల్లా లెవల్‌లో లోకల్ ఫండ్ స్టేట్ ఆడిట్ ద్వారా ఇచ్చేవారో, అదే విధంగా ఇప్పుడు కూడా కంటిన్యూ చేసి వారికి న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. సాంబయ్య (సంతనూతలపాడు) : అధ్యక్షా, నాగార్జున సాగర్ రైట్ కెనాల్ నుండి ఓ.బి.సి.,కి నీరు విడుదల చేసే విషయం గురించి మాట్లాడుతున్నాను. మాకు ఒంగోలు బ్రాంచ్ కెనాల్ క్రింద మూడున్నర లక్షల ఎకరాల పొలం వుంది. రైతులందరూ కూడా నారుమళ్లు పోసుకున్నారు. ఇది పాపమో,శాపమో,ప్రకృతి వైపరిత్యమో? దేశమంతా, రాష్ట్రమంతా వర్షాలు కురిసినప్పటికీ మా ప్రకాశం జిల్లాలో వర్షాలు లేవు. ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల మా దగ్గర నారుమళ్లు ఎండిపోతున్నాయి. అయితే నాగార్జునసాగర్ జలాశయంలో నీరు పుష్కలంగా వుంది. కుడి కాలువకు నీరు వదలిపెట్టినప్పుడు 133వ మైలు రాయి దగ్గర బ్రీచ్ పడిందని చెప్పి నీరు వదలడంలో ఓబిసి.,కి జాప్యం చేస్తున్నారు. దీని వల్ల ఈ మూడున్నర లక్షల ఎకరాలలో రైతులు వేసుకున్నటువంటి నారుమళ్లు ఎండి పోతున్నాయి. ఒంగోలుకు మంచినీరు రావడం లేదు. మూడు రోజులకు, నాలుగు రోజులకు ఒకసారి మంచి నీరు ఇస్తున్నారు. మంత్రి గారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువచ్చాము. ఈ ఓబిసి., కెనాల్‌కు డిస్‌ఛార్జ్ కెపాసిటీ 1800 వుండగా 300 మాత్రమే వస్తుంది. పదకొండు, పన్నెండు వందల క్యూసెక్స్ నీరు వదిలితే తప్ప ఈ ఓబిసి., క్రింద వున్న పొలాలకు నీళ్లు అందించడానికి వీలవుతుంది. ఇంకొక సలభై చెరువులు కూడా ఎండిపోతున్నాయి. పశుగ్రాసానికి కష్టముగా వుంది. త్రాగడానికి నీళ్లు లేవు. ఆ చెరువులు కూడా నింపవలసిన అవసరమున్నది. ఈ విషయాన్ని మంత్రిగారు రోజువారీ సమీక్ష చేసి, ఈ సమస్య నుండి రైతులను గట్టెక్కించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ విషయం నిన్ననే మా దృష్టికి తీసుకువచ్చారు. నేను అధికారులను ఆదేశించాను. బ్రీచెస్ ఫిలప్ చేసి, త్వరితగతిన నీటి సరఫరా చేయడానికి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. దీనిని రోజువారీ మానిటర్ చేస్తాము.

శ్రీ కె. ప్రతాపరెడ్డి (చేర్యాల): అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతములలోని టీచర్ పోస్టులను ఫిలప్ చేయలేని పరిస్థితులలో ప్రభుత్వం విద్యా వాలంటీర్లను అపాయింట్ చేసి విద్యా బోధన చేస్తుంది. ఈ సంవత్సరము వరంగల్ జిల్లాలోని విద్యా వాలంటీర్లను ఇంత వరకూ నియమించక పోవడంతో దాదాపు సగం సిలబస్ పూర్తి కాలేదు. సగం సంవత్సరము కూడా పూర్తయింది. విద్యా వాలంటీర్లను నియమించక పోవడం వలన స్కూల్స్‌లో విద్యా బోధన లేక విద్యార్థులు చాలా

ఇబ్బందులకు గురవుతున్నారు. వీరికి వెయ్యి రూపాయలు మాత్రమే శాలరీగా ఇస్తున్నారు. అది కూడా రెగ్యులర్‌గా ఇవ్వడం లేదు. మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే వెంటనే వరంగల్ జిల్లాలో విద్యా వాలంటీర్లను అపాయింట్ చేయాలనేది ఒకటి. అదే విధంగా వారికి ప్రతి నెలా శాలరీస్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు కాబట్టి వారికి ప్రతి నెలా శాలరీస్ ఇవ్వాలనేది రెండవ విషయం. మూడవదేమిటంటే వారికి వెయ్యి రూపాయలు మాత్రమే ఇచ్చి విద్యా బోధన చేయమని అంటున్నారు. గ్రామీణ ప్రాంతములలో వెయ్యి రూపాయలకే విద్యా బోధన చేయాలంటే వారికి కష్టముగా వుంది. కాబట్టి కనీసం మూడు వేల రూపాయలకు వారి శాలరీస్‌ను పెంచాలని కోరుతున్నాను. అంతేగాకుండా విద్యా వాలంటీర్లకు మూడు వేల రూపాయలకు శాలరీని పెంచి, ప్రతి నెలా రెగ్యులర్‌గా ఇవ్వాలని చెప్పి నేను తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని పరిశీలించి తప్పకుండా వారికి న్యాయం చేస్తాము.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే అంశమేమిటంటే మునిసిపల్ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వంనకు సంబంధించి కొన్ని పట్టణ ప్రాంతాలలో సర్వే చేసి ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఇప్పటికే ఇళ్ల స్థలాలు వున్న వారికి ఇళ్ల పట్టాలకు సంబంధించి, డ్రయినేజీ ఇబ్బందులకు సంబంధించి అనేక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సంబంధించిన ప్రస్తావన ఇది. ప్రత్యేకంగా మరీ హైదరాబాద్‌లో రేషన్ కార్డులు లేవు. ఇళ్లు వేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు లేవు.
ఉ.11.20

వీటన్నింటికి సంబంధించి ఆరు రోజులు నిరాహార దీక్ష చేసిప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరిగింది. అమలు మాత్రం ' మాటలు కోటలు దాటాయి, చేతలు గడప దాటలేదు' అన్నట్లుగా అవి సంపూర్ణంగా లేవు. ఆ రోజు ప్రభుత్వం, ప్రత్యేకంగా పెద్దలు మంత్రివర్యులు కోనేటి రంగారావుగారు, జానారెడ్డి గారు అక్కడి దాకా వచ్చి ముఖ్యమంత్రిగారు చెప్పిన అనేక అంశాల మీద ఒక కమిటీ వేసి అనేక రకాలుగా సమస్యల పరిశీలన చేస్తామని హామీపత్రం లాగా హామీ యిచ్చారు. ఆ హామీ పత్రికల్లో కూడా వచ్చింది. దరఖాస్తులు చేసుకున్న వారు గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో కూడా వున్నారు. రేపు జడ్‌పి, మండల్ ఎన్నికలకు పోబోతున్నాము. పట్టణ సమస్యల పరిష్కారానికి సంబంధించి మీరు చేసిన హామీలను వివరంగా చెప్పండి. మండల్, జడ్‌పి ఎన్నికలకు సంబంధించి మాకు అన్యాయం జరగబోతున్నది. పట్టణ సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయండి. పట్టణ సమస్యలు పరిష్కరించి, హైదరాబాదులో పేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు యిస్తామని అన్నారు. బతుకమ్మ కుంటకు సంబంధించి మీరు యిచ్చిన హామీ అలాగే వుంది. వీటన్నింటిని గురించి కేటగారికల్‌గా చెప్పవలసిన అవసరం వుంది. హైదరాబాదులో రేషన్ కార్డులు మిగిలి వున్నాయి. కొన్ని పట్టణాల్లో యివ్వవలసినవి వున్నాయి. ఇళ్లస్థలాల పట్టాలను రెగ్యులేట్ చేయకుండా యిబ్బందిపెడుతున్నారు. వన్ ప్లస్ ఫోర్ అంటున్నారు. వాగ్దానాలకు సంబంధించి మంత్రిగారిని డిటెయిల్డ్‌గా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఆనాడు ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపి వారితో ఏమి అంగీకారానికి వచ్చామో ఆ అంగీకారానికి చెందిన అంశాలను అన్నింటిని ప్రభుత్వం ఒకటొకటిగా అమలు చేస్తున్నది. వారి డిమాండ్స్ చాలా వున్నాయి. ఆ డిమాండ్స్‌లో ప్రధానంగా ఏడు డిమాండ్స్‌ను అంగీకరించాము. ఏడింటిలో ఆరు డిమాండ్స్ అమల్లో వున్నాయి. ఒకటి – అండర్ ఎస్టిమేట్, పరిశీలనలో వున్నది. ఒకటి రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు చేస్తున్నాము. డిటెయిల్డ్‌గా చెప్పడానికి యిది సమయం, సందర్భం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య:చెప్పండి సర్.

శ్రీ కె. జానారెడ్డి: స్పీకర్ గారు అనుమతిస్తే చెబుతాను.

మిష్టర్ స్పీకర్: పూర్తిగా చెప్పడానికి సమయం లేదు. You can tell the gist. You can pass on the information to the Member.

శ్రీ కె. జానారెడ్డి: రేషన్ కార్డులకు సంబంధించి పట్టణాల్లో యించుమించు అందరికీ అందజేశాము. రూరల్ ఏరియాస్‌లో మొదలుపెడుతున్నాము. రెగ్యులరైజేషన్ గురించి అడిగారు. చాలామందికి యిచ్చాము, యింకా కొనసాగుతున్నది. ప్రభుత్వం యిచ్చిన హామీలకు నిలబడతామని మీకు హామీ యిస్తున్నాను. ఇచ్చిన హామీలు కొన్ని యిప్పుడు కొనసాగుతున్నాయి. పూర్తి కావడానికి కొంత సమయం తీసుకుంటుంది. ఇంకా ఏవయినా మిగిలివున్న విషయాలు వుంటే వారి ద్వారా మేము ప్రత్యక్షంగా విజ్ఞప్తులుతీసుకొని వాటిని పూర్తి చేస్తాము. నేను తీసుకున్న చర్యలు మీకు తెలియజేస్తాను.

మిష్టర్ స్పీకర్: మొన్ననే ఈ హౌస్‌లో బిల్ కూడా పాస్ చేయడం జరిగింది. ఈ సభలో వున్న సభ్యులు జాతీయ స్థాయి కమిటీలో, అథారిటీలో సభ్యత్వం పొందడానికి సౌకర్యం కల్పించడం జరిగింది. దానిలో భాగంగా ఈ సభలో సభ్యులుగా వున్న యం . శశిధర్ రెడ్డి నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులుగా నియమితులైనందుకు సభ తరఫున అభినందనలు. సీనియర్ సభ్యుడుగా తప్పకుండా తమ బాధ్యతలను నెరవేరుస్తారని భావిస్తూ మనందరి తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. Notification issued in GO Ms. No. 155, I & C (Sugar) Dept., dt. 26.5.2005:

"A copy of the Notification issued in G.O. Ms. No. 155, Industries & Commerce (Sugar) Department dated 26th May, 2005 as required under Section 28 (3) of the Andhra Pradesh Sugarcane (RS&P) Act, 1961.

2. 27th Annual Report of A.P. State Irrigation Dev., Corpn., Ltd., for 2000-01:

"A copy of the 27th Annual Report of Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2000-01 in compliance with Section 619 A of the Companies Act, 1956.

3. Notifications issued in A.P School Education Teachers & Other Employees (Abolition of existing service cadres and regulation of recruitment and conditions of service) Ordinance, 2005:

i) GO Ms. No. 95, Education (Ser.I) Dept., dt. 25th July, 2005.

ii) GO Ms. No. 96, Education (Ser.II) Dept., dt. 25th July, 2005.

iii) GO Ms. No. 117, Education (Ser.III) Dept., dt. 15th September, 2005.

iv) GO Ms. No. 118, Education (SE.Ser.I) Dept., dt. 15th September, 2005.

MR. SPEAKER: The House is adjourned for 10 minutes for Tea break.

`(The House then adjourned at 11.24 A.M for Tea break.)

*(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం గం. **11.44** లకు ప్రారంభమైనది)*
*(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

## లఘుచర్చ
## పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- నిన్నటి లెఫ్ట్ ఓవర్ అజెండా క్లారిఫికేషన్స్ పైన ఉన్నాము. లీడర్ ఆఫ్ అపోజిషన్ చంద్రబాబు నాయుడు గారు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:- అధ్యక్షా, మళ్లీ అటు కూర్చున్నవారు, ఇటు కూర్చున్న వారు ఆరోపణలు చేయడం మళ్లీ జవాబులు చెప్పడం ఇవి మాత్రం వద్దు సర్. అలాగే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి నాలుగు రోజులయింది. ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన నాలుగు రోజులుగా డిస్కస్ చేయడం అన్నది భారత దేశ చరిత్రలో ఎక్కడా లేదు.

మిస్టర్ స్పీకర్:- నర్సింహా రెడ్డి గారూ నిన్న మీరే సూచించారు. నేను అడిగినప్పుడు 1.30 దాటి పోయింది లేట్ అవుతుంది ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాత క్లారిఫికేషన్స్ టేకప్ చేసుకుందాము అన్నారు. ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాతే టేకప్ చేస్తున్నాము. మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం ):- అధ్యక్షా, నిన్న కూడా చెప్పాను. నిన్నే కాదు మొన్న ఫస్ట్ డే కూడా నేను మాట్లాడినప్పుడు చెప్పాను. 30 టు 45 మినిట్స్ నాకు చెప్పడానికి కావాలని మిమ్ములను రిక్వెస్ట్ చేశాను. అంతే కాకుండా అది కాంట్రవర్సీ చేయడం కాదు. ఇది జటిలమైన సమస్య. దీని పైన అందరమూ ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుచేత ఆ

టైమ్ ఇస్తారని కోరుకుంటూ ఇప్పుడే మెంబర్ చెప్పినట్లు పోతిరెడ్డిపాడు పైన డిస్కషన్ ప్రారంభించి 5 రోజులు అయింది. ఈ రోజు రాష్ట్రంలో చాలా అనుమానాలకు, అపోహలకు దారితీసే పరిస్థితి వచ్చింది. అంతే కాకుండా ఇప్పుడు ఇంతకు ముందు నాలుగు రోజులు మాట్లాడినప్పుడు ఈ యొక్క పోతిరెడ్డి పాడు కాని అక్కడ వచ్చిన ప్రాజెక్టులు కానీ అవిన్నీ చాలా వివరంగా అందరూ మాట్లాడారు. మొట్టమొదటిసారిగా మీరు ఒకసారి ఆలోచన చేస్తే ఏదైతే కృష్ణా రివర్‌లో సర్‌ప్లస్ వాటర్ ఉందో ఫ్లడ్ వాటర్ ఉందో ఈ వాటర్‌ను మనం ఉపయోగించుకోవాలని అలోచించినప్పుడు మొదటి సారిగా తెలుగు దేశం పార్టీ ఆలోచించాము. ఒకసారి చూస్తే 1982 కంటే ముందు ఈ సర్‌ప్లస్ వాటర్‌ను ఉపయోగించుకునే ఆలోచన ఏనాడు రాలేదు. 1982 తరువాతనే ఈ యొక్క బచావత్ అవార్డ్‌లో ఈ సర్‌ప్లస్ వాటర్ వాడుకునే అవకాశం ఉంది. ఆ విధంగా వాడుకోవాలని ఆ రోజునుంచి ప్రారంభించడం దాని పైన కూడా చాలా చర్చ జరిగింది. అస్యూర్డ్ వాటరా, వాటర్ ఈజ్ అస్యూర్‌డా అని చాలా చర్చ జరిగి ఆ విధంగా ఈ సర్‌ప్లస్ వాటర్ కానీ, మిగులు జలాలు కానీ వరద జలాల పైన ఈ ప్రాజెక్టులు నిర్మిండం జరిగింది.

అయితే ఇక్కడ ఏదైతే పోతిరెడ్డి గురించి మాట్లాడుకున్నామో దీనిలో అన్ని పొలిటికల్ పార్టీస్‌లో అనుమానాలు ఉన్నాయి. ప్రజాప్రతినిధులలో కన్‌ఫ్యూజన్ ఉంది. రైతులలో కానీ, జనరల్ పబ్లిక్‌లో కూడా చాలా కన్‌ఫ్యూజన్ వచ్చే అవకాశం వచ్చింది. అంతే కాకుండా ఈ రోజు కృష్ణా కాని, గోదావరి కానీ రెండు రివర్స్ ఉన్నాయి. ఈ రెండు రివర్స్ గురించి మనం ఆలోచించినప్పుడు టోటల్‌గా మనకు ఉండే నీళ్ల అన్నీ కూడా ఏలకేషన్ అయింది. ఆ విధంగా మీరు చుసుకున్నా కానీ ప్రాజెక్టులకు ఏ విధంగా నికర జలాలను ఇవ్వాలని ప్రాజెక్టుల వారీగా ఏలకేట్ చేశారు. కొన్ని అయితే ఈ ఫ్లడ్ వాటర్ కానీ , సర్‌ప్లస్ వాటర్ మిగులు జలాల పైన మనం ప్రాజెక్టులు ఇక్కడ కన్సీవ్ చేసుకున్నాము. ఈరోజు ఇక్కడ చూసినాఈయొక్క ప్రొటెక్టెడ్ వాటర్ ఏదైతే కృష్ణాలో ఉన్నదో అవన్నీ చాలా స్పష్టంగా కృష్ణా డెల్టాకు 181, నాగార్జున సాగర్‌కు 281, మైనర్ ఇరిగేషన్‌కు 116, కెసి కెనాల్ 39, ఎల్ఎల్‌సి 29, హెచ్ఎల్‌సి 32.5 ఇది కాకుండా శ్రీశైలం లో 33, జూరాల 17.84 రిటర్న్ సోర్స్‌స్ 11 ఈ విధంగా ఏలకేట్ చేసుకోవడం జరిగింది. అదే మాదిరిగా నికర జలాలు పోయిన తరువాత ఏవైతే మిగిలిన జలాలు కానీ వరద జలాల పైన తెలుగు గంగ 29, గాలేరు నగరి 38, వెలుగొండ 43, హంద్రీ నీవా 40 , ఎస్.ఆర్‌బిసి 19 అది కూడా అస్యూర్డ్ వాటర్ బీమా 20 ఎస్ఎల్‌బిసి 26 కల్వకుర్తి 25 నెట్టంపాడు 13.4 ఈ విధంగా ఆలోచిస్తే దగ్గర, దగ్గర 140 టి.ఎమ్‌సిల ఏలకేటెడ్ వాటర్ ఉంది. బీమా కూడా కలిపి వాటర్ ఉంది. చెప్పాను. ఇంకా ఏమైనా ఉంటే ---

డా. పొన్నాల లక్ష్మయ్య:- కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు ఇంకా రీ కాన్‌స్టిట్యూట్ అయింది. మిగులు జలాలు, వరద జలాలు వీటి మీద దయచేసి మనం ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది అని నా అభిప్రాయం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఢిల్లీలో అక్కడ మీ ముఖ్యమంత్రి గారే చెప్పారు.

డా. పొన్నాల లక్ష్మయ్య:- మీరు అక్కడ ఉన్నా, మేము ఇక్కడ ఉన్నా, మేము అక్కడ ఉన్నా, మీరు ఇక్కడ ఉన్నా ఒకటి ఆలకించమని కోరుతున్నాను. నా సూచన మాత్రమే. దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఢిల్లీలో ముఖ్యమంత్రి గారే మాట్లాడారట.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:- ఎగ్జిబిషన్ పెట్టారు.

డా. పొన్నాల లక్ష్మయ్య:- ఇప్పటికే కర్నాటక ట్రిబ్యునల్ ఈ ప్రాజెక్టులు అన్నీ నిలుపుదల చేయమని మధ్యంతర ఉత్తరువులు ఇవ్వాలని కోరింది. అందుకే ఇది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను ఆ విషయమే చెబుతున్నాను. ఇవన్నీ చెబితే లక్ష్మయ్య గారు మీ కంటే కర్నాటక ఒక స్టెప్ ముందుకు పోతూ ఇటీవల కర్నాటక, మహారాష్ట్ర క్లెయిమ్ చేశారు. రిట్ ఫైల్ చేశారు. మీరు అది చూశారో, లేదో నాకు తెలియదు. As on today మహారాష్ట్ర 560 కర్నాటక 700 ఏ.పి 800 11 రీజనరేటెడ్ వాటర్ కలిపితే 811 వస్తే మహారాష్ట్ర ఫైల్ చేశారు ట్రిబ్యునల్ ముందు.

ఉ. 11 . 50

వాళ్లు మహారాష్ట్రకు 834 . 10 అడిగారు . కర్ణాటకకు 778 .06 అడిగారు . ఆంధ్రప్రదేశ్‌కు 447 .84 ఇమ్మని అడిగారు . ఎస్యూర్డ్ వాటర్ గురించి ఎస్యూర్డ్ వాటర్‌లో 447 .87 తగ్గించాలని అన్నారు . కర్ణాటక వారు మహారాష్ట్రకు 974, ఆంధ్రప్రదేశ్‌కు 544 ఇవ్వాలని ఫైల్ చేశారు . ఈ రోజు మీ చర్యలు గానీ,ఇక్కడ చర్చలు గానీ ఏ విధంగా చేస్తున్నారనేది చెప్పడానికి, ఆవేదనతో చెబుతున్నాము . మంత్రిగారికి ఆ గుర్తింపు ఉంటే ఈ చర్చ ఇంతవరకు వచ్చీ ఉండేది కాదు . ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుస్తూ, అన్ని రాజకీయపార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం ఉంది . అది కూడా చేయలేదు . ఇప్పుడే మెంబరు, ఆవేదన తెలిపారు . లక్ష్మయ్యగారు చెప్పారు, ఢిల్లీ గెస్ట్‌హౌస్‌లో ఏ ఏ ప్రాజెక్టులు కడుతున్నాము, ఎంత వాటర్ వస్తుంది అనేది పెద్ద పెద్ద ఫోటోలతో డిస్‌ప్లే చేశారు . దేశమంతా చూచిన తరువాత ఇది రహస్యం అని ఎట్లా అనుకుంటామో నాకు అర్థం కావడంలేదు . నేను దానికి పోవడంలేదు . దానికి పోకుండా ఎలొకేషన్స్ గానీ సమస్యలుగానీ ఉన్నాయి . నిన్న వాటర్ కూడా చదివి వినిపించారు . మీరు చెప్పిన ఉపన్యాసం వలన బయట ఒక మాట వస్తుంది . చాలా వాటర్ ఉంది . అని అవతల వాళ్లు మన ఫిగర్స్ కోట్‌చేసి సర్‌ప్లస్ వాటర్ ఉంది కాబట్టి ఇవ్వాలని చెప్పే పరిస్థితి ఉందని , ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఉండి ఉంటే బాగుండేది . మంత్రులు చెబుతారని ఆశిస్తున్నాను . ఈ రోజు ప్లీ పెట్టారు . రాబోయే రోజులలో టీమ్ . బి . వాటర్ పంచుకోవలసి వచ్చినపుడు, రెండవ వైపు ఎస్యూర్డ్ వాటర్ వచ్చింది . వాటర్ కూడా ఎపికి ఎక్కువ ఇచ్చారు మాకు తక్కువ ఇచ్చారు క్యాచ్‌మెంట్ ఏరియా చూచినా, పాపులేషన్ చూచినా, డ్రైనేజ్ చూసినా మాది ఎక్కువగా ఉంది కాబట్టి ఎక్కువ ఇవ్వాలని ఫైట్ చేసే పరిస్థితి వస్తుంది . బచావత్ ఆవార్డు చూస్తే 2000 సంవత్సరం తో ఐపోయింది . ట్రిబ్యునల్ కానిస్టిట్యూట్ అయింది . ఆర్గ్యుమెంట్స్ ప్రారంభం అయినందున సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది . వాటర్‌ను ఒకసారి గమనించితే 98-99 నుండి బాగా తగ్గింది . 99-2000 లో 844, 2000-2001 లో 562, 2001-02 లో 543, 2002-03 లో 224, 2003-04 లో 156, 2004-05 ల 511 వుంది పోయిన సంవత్సరం వర్షాలు పడినందువలన 511 టి . ఎం . సి మనకు వచ్చింది . రెండవ విషయం చూస్తే ఇంతవరకు ఈ వాటర్ మనకు తగ్గింది గానీ కర్ణాటక, మహారాష్ట్ర వారికి రావలసిన వాటర్ వారు వాడుకుంటూనే వున్నారు . ఇంకా ఎక్కువ కూడా వాడుకునే పరిస్థితి ఉంది . ఈ రోజు కృష్ణా గోదావరి చూస్తే రెండు ఏరియాలలో ఆల్‌మట్టి కాకుండా ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టారు . చాలా వాటర్ డైవర్ట్ చేస్తున్నారు, ఎంత వాటర్ అవసరమో అంత తీసుకుని మిగిలిన వాటర్ మనకు వచ్చే పరిస్థితి వస్తుంది . ఈ మొత్తం డీటెయిల్స్ మనం ఇంకా సంపాదించుకోవలసి ఉంది . ఇక గోదావరి విషయం కూడా ఆలోచించాలి . గోదావరిలో 1480 టిఎంసి మనకు ఎస్యూర్డ్ వాటర్ ఉందని ఎస్టిమేట్ తయారుచేస్తుకున్నాము . ఎ . పి . టి . వో కూడా ఎనలైజ్ చేసి 1440 అని కన్‌ఫం చేశారు . మిగిలింది మిగులు జలాల క్రిందకు వస్తుంది . ఒక్కొక్కసారి వరదజలాలు కూడా వస్తున్నాయి . ఎందుకంటే మీ స్టేట్‌మెంట్ వలన లేనిపోని కన్‌ఫ్యూజన్ వస్తుంది . అందుకే మంత్రిగారిని కోరుతున్నాను . మిగిలిన మంత్రులు కూడా ఆలోచించండి . ఎవరినీ క్రిటిసైజ్ చేయడానికి కాదు . వాస్తవాలు ముందు పెడితే, వాస్తవాలు కాకపోతే ఫరవాలేదు గానీ వాస్తవాలైతే ఈ అపోహలు తొలగించాల్సిన అవసరం ఉంది . బాధ్యత కలిగిన రాజకీయపార్టీలు ఒక ప్రాంతంలో, , ఒక ఏరియాలో , జిల్లాలో అనుమానం వచ్చే అవకాశం ఉన్నపుడు దానిని నివృత్తి

చేయాల్సిన బాధ్యత మన అందరిమీద ఉంది కాబట్టి ఈ విషయం చెప్పడానికే ఈ డీటెయిల్స్ చెబుతున్నాను . ఒకసారి చూస్తే ఈ ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు అన్నీ కూడా గోదావరిలో సుమారు ...........

మిస్టర్ స్పీకర్ : వన్ క్లారిఫికేషన్ .

శ్రీ ఎం . శశిధర రెడ్డి (సనత్‌నగర్) : స్పీకర్ సర్, గౌరవనీయులైన చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ, గోదావరి జలాల విషయంలో 1480 టిఎంసి అనేమాట చెప్పారు . గత సంవత్సరంలో జరిగిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలుగుదేశం పార్టీ వారు విడుదల చేసింది చూస్తే 3000 టిఎంసి ఇందులో వచ్చింది . గతంలో మన ఇరిగేషన్ మంత్రిగారు గత సంవత్సరంలో మొట్టమొదటి సమావేశం జరిపినపుడు 3 వేల టిఎంసి అనేది నాకు బాగా గుర్తుంది . 1998లో జాతీయ సదస్సు ఏర్పాటుచేసినపుడు ప్రభుత్వాధికారులు మనకు ఉండే వాటర్ ఎవైలబిలిటీ ఎక్కువగా చూపించవద్దనే ఆలోచన చేస్తూ వచ్చారు . 1480 టిఎంసి ఉంటే మనకు ఉండే ఎలాట్‌మెంట్ 3 వేలకు ఏ విధంగా పెరిగిందనేది గవర్నరుగారి ప్రసంగంలో చూడండి . మంత్రిగారు చెప్పింది చూడండి . We cannot play with these figures because this is something which is very serious. మనకు ఉండే ఎలాట్‌మెంట్ 3 వేలు చూపించారు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవసభ్యులు చేసింది స్పష్టంగా, గతంలో గానీ, ఇప్పుడు గాని, I want to make it very clear. 3000 TMC is what Governement is mentioning and it is the water which is going into Bay of Bengal. We are not talking about allocated water. వృధాగా పోతున్న 3 వేల వాడకంలోకి తేవడానికి ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యం గానీ , ఎలొకేషన్ 1450 కు ఎక్కువ, తక్కువ ఉందనే మాట ఎక్కడా రాలేదు .

శ్రీ నాయని నరసింహా రెడ్డి : పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ మీద చర్చ జరగాలి . గోదావరి నదిపై ప్రాజెక్టులన్నింటిమీద చర్చ చేస్తే దీనికి న్యాయం జరగదు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను నరసింహా రెడ్డిగారికి విజ్ఞప్తి చేసేది ఇంటిగ్రేటెడ్ ఇంటర్ లింక్డ్‌గా మాట్లాడుతున్నారు . దుమ్ముగూడెం నుండి వాటర్ లిఫ్ట్ చేసి టైయిల్‌పాండ్‌కు తీసుకుపోతామనీ, గోదావరి వాటర్ తెచ్చి, కృష్ణాకు ఇస్తామనీ, చెబుతున్నారు . ఆ ఇంటిగ్రేషన్ , టోటల్ అప్రోచ్‌లో చెబుతున్నాను తప్ప నేను ప్రాజెక్టువైజ్ పోవడంలేదు . ఎందుకంటే ఎప్పటికప్పుడు స్టేట్‌మెంట్స్ ఇచ్చేదానివలన లేనిపోని అపోహలు, కన్‌ఫ్యూజన్ వస్తుంది . ఆ విషయం మీ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాను . 469 టిఎంసి వాటర్ ఇప్పటికే ఎలాట్ చేశాము . ప్రాజెక్టులు పూర్తి అయినాయి . అందులో 44 టిఎంసితో 11, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, 22 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు, 136 టిఎంసితో కొన్నివేల ప్రాజెక్టులు పంచాయతీ రాజ్ లేక మైనర్ ఇరిగేషన్ కు ఇచ్చాము . ఇక ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు కన్‌టెంప్లేటెడ్‌గా చూస్తే 106 టిఎంసితో 4 ప్రాజెక్టులు , మీడియం ఇరిగేషన్ 6 ప్రాజెక్టులు, మైనర్ ఇరిగేషన్‌లో 87 ప్రాజెక్టులు 2 టిఎంసితో వస్తున్నాయి . ఇవికాక మనం కంటెంప్లేట్ చేసినవి వర్క్స్ అంతా ఎలాట్ చేశాము . ముందుకు పోతున్నాము . 572 టిఎంసి వాటర్ 11 ప్రాజెక్టుల ద్వారా 23 లక్షల ఎకరాలకు మేజర్ ఇరిగేషన్‌లో తీసుకున్నాము . మీడియం ఇరిగేషన్ ద్వారా 12 ప్రాజెక్టులు 21 టిఎంసిగా తీసుకున్నాము . ఫర్దర్‌గా డీటెయిల్స్ మీరు ఇచ్చింది శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్ I 234 నుండి 284 వరకు 42 టిఎంసి, స్టేజి –II 40 టిఎంసి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ 20 టిఎంసి, చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ 2 . 85, నిజాంసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం దగ్గర దగ్గర 5 . 6 , లెండి 2 . 3, లోయర్ పెన్‌గంగ 5 . 1, ప్రాణహిత 5 . 7, ఎల్లంపల్లి 63, ఇచ్చంపల్లి 85, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ 50 టిఎంసి దేవాదుల, సింగారెడ్డి పల్లి 20 టిఎంసి, దుమ్ముగూడెం 5 . 2, పోలవరం 325, పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ 4 . 7 .

ఉ.1200

అంటే మొత్తం మీరు ఒకసారి చూసినట్లయితే నేను ఎందుకు ఈ లిస్టు ఇచ్చానంటే, 1480 టిఎంసిల నీరు ఏదయితే అవేలబుల్‌గా ఉందో, మిగిలిన ఫ్లడ్ వాటర్ ఏదయితే ఉందో అవన్నీ ఒకేసారి వెళ్లతాయి. అది వేరే గాని, availability of waterను కనుక ఇటీవల ఒకసారి చెక్ చేస్తే, వాక్సే ద్వారా కూడా చెక్ చేయించాము. అది తెలుగుదేశం హయాంలోనే వేశాము. అది రిపోర్టు కూడా ఇచ్చింది. మొత్తం 1480 టిఎంసిల నీటిని వివిధ ప్రాజెక్టులకు ఇప్పటికే అలొకేట్ చేశారు. ఇక మనకు ఉండేది సర్‌ప్లస్ వాటర్, లేకపోతే ఫ్లడ్ వాటర్ తప్ప, అస్యూర్డ్ వాటర్ ఏ మాత్రం రెగ్యులర్‌గా అలొకేట్ చేసేందుకు గోదావరిలో కూడా లేని విషయం గుర్తుపెట్టుకోవాలి. ఏదైనా చేస్తే లిఫ్ట్ గాని, ఫ్లడ్ వాటర్ గాని, లేకపోతే మిగులు జలాలు గాని చేయవలసిన అవసరం ఉంది

ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే పదే పదే ఈ ప్రభుత్వం ఏదో తామే ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ చేపడుతున్నట్లుగా మాట్లాడుతూ, మళ్లీ వాళ్ల మాటల్ని వాళ్లే కంట్రాడిక్టు చేసుకునే పరిస్థితికి వస్తున్నారు. నిన్న ఈ హౌజ్‌లో ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రాయలసీమలోని ప్రాజెక్టులన్నీ మీ పీరియడ్‌లోనే కొన్నిటికి ఫౌండేషన్స్ వేశారు, కొన్నింటిని ప్రారంభించారనే మాట చెప్పారు. ఆ మాదిరిగా మీ కన్వీయంట్ వచ్చిన దగ్గర మీకు అవసరం ఎట్లా ఉంటే అట్లా మాట్లాడే పరిస్థితికి వస్తున్నారు. మీరు వాస్తవాలు మాట్లాడే పరిస్థితిలో లేరు. ఆ విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. 1989-94 లో మీరు అధికారంలో ఉన్నారు. ఈ ఫిగర్స్ మీ దగ్గరా ఉన్నాయి. నేను చెప్పే ఫిగర్సే నిన్న ముఖ్యమంత్రిగారు చదివారు. తెలంగాణ ప్రాంతానికి రూ.835 కోట్లు ఖర్చు పెట్టారు. రాయలసీమకు 918 కోట్ల రూ.లు, ఆంధ్ర ప్రాంతానికి రూ.625 కోట్లు ఆ రోజున ఇరిగేషన్ కొరకు ఖర్చు పెట్టి, తెలంగాణాలో 54,700 ఎకరాలు, రాయలసీమలో 31,700, ఆంధ్రాలో 71,200 ఎకరాలను ఆయకట్టు కింద తీసుకుని వచ్చారు.........

(డా. జి. చిన్నారెడ్డి నుండి అంతరాయం )

నేను కాంట్రవర్సీకి పోవడం లేదు. ఆరోపణలు చేయడం లేదు. ఈ సభలో క్లారిటీ రావాలి. అందుకే facts and figures చెపుతున్నాను. మీరు ఏ డెసిషన్ తీసుకున్నా బాధ లేదు. అదే మాదిరిగా అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు మాట్లాడారు. 1989-94 మధ్యనే రూ. 379 కోట్ల రూ.లు ఖర్చు పెడితే, 1994-2004 సంవత్సరాల మధ్య రూ. 10,400 కోట్లు ఖర్చు పెట్టాము. ఆ 10,400 కోట్ల రూపాయాల్లో రూ. 4556 కోట్ల రూ.లు తెలంగాణా ప్రాంతానికి ఖర్చు పెట్టాము. రాయలసీమకు రూ. 3510 కోట్లు ఖర్చు పెట్టాము. ఆంధ్రలో రూ. 2325 కోట్లు ఖర్చు పెట్టాము. ఆయకట్టు కూడా ఒకసారి చూస్తే........

శ్రీ నాయని నర్సింహారెడ్డి: సార్, వాళ్ల గవర్నమెంట్ ఏమి చేసిందో ఇప్పుడెందుకు? పోతిరెడ్డిపాడుకు దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నేను ఎక్కువగా డిటేల్స్‌కు పోవడం లేదు. చాలా బ్రీఫ్‌గా వెళ్లుతున్నాను. తెలంగాణాలో కొత్త ఆయకట్టు 5,22,800 ఎకరాలు, గ్యాప్ ఆయకట్టు 12,81,000 ఎకరాలు, రాయలసీమలో కొత్త ఆయకట్టు 1,80,000 ఎకరాలు, గ్యాప్ ఆయకట్టు 2,32,000, ఆంధ్రలో 3,56,000 ఎకరాలు కొత్త ఆయకట్టు, 3,54,000 గ్యాప్ ఆయకట్టు మొత్తం కలుపుకుంటే 29 లక్షల ఎకరాలు. 10,60,000 ఎకరాలు కొత్త ఆయకట్టు గాని, 18,68,000 గ్యాప్ ఆయకట్టు కాని మొత్తం ఫిల్ అప్ చేసి, 29 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితికి తీసుకుని వచ్చాము. ఇది వాస్తవము. వాస్తవాలు ఈ విధంగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు పదే పదే మాట్లాడుతూ, మీరు ఏమి చేశారని మాట్లాడుతున్నారు. మీరు నిర్లక్ష్యం చేశారని

మాట్లాడుతున్నారు. ఇది కరెక్టు కాదు. ఈ సభ ద్వారా మీ అందరి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ రోజున టి.ఆర్.ఎస్. వారు కూడా ఆలోచించుకోవాలి. పవర్ సెక్టార్‌లో గాని, ఎడ్యుకేషన్ సెక్టార్‌లో గాని, రోడ్ల విషయంలో కాని, మీరు ఒకసారి ఫిగర్స్ చూస్తే, వెనుకబడిన అన్ని ప్రాంతాల్లో ఎక్కడా సమస్య లేకుండా ఖర్చుపెట్టాము........

(శ్రీ ఎన్.నర్సింహారెడ్డి, డా.జి. విజయరామారావుల నుండి అంతరాయం )

డిటేల్స్‌లోకి నేను పోవడం లేదు. బ్రీఫ్‌గానే పోతున్నాను.

Dr.G.Vijaya Rama Rao : How it is relevant to the issue Sir?

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ దయచేసి కూర్చోండి. బ్రాడ్‌గా అవుట్‌లైన్ చెప్పి, again he will come to the subject అని చెప్పారు. Yes, take your seat.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : సార్, చంద్రబాబు ముఖ్యమంత్రిగారికి సమాధానం చెపుతున్నాడా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :అవును, ముఖ్యమంత్రిగారికే చెపుతున్నాను.

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచాలా వద్దా, 170 జి.ఓ. కంటిన్యూ కావాలా వద్దా చెప్పమనండి చాలు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఆ విషయానికే వస్తున్నాను.

(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు సమయం తీసుకున్నారు. ఆ సమయం లోపల అన్నీ అడుగుతారు. మీరు కూర్చోండి. ఎస్...చంద్రబాబునాయుడుగారూ......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కామెంట్ చేస్తూ ఈ సభ దృష్టికి తీసుకుని వచ్చారు. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశాము కాబట్టే ఈ సెపరేట్ ఉద్యమం వచ్చిందని కామెంట్ చేశారు. కాబట్టి ఆ విషయాలపై క్లారిటీ ప్రజల దగ్గరకు పోవలసిన అవసరం ఉంది. ఆ విషయాల్నే చెపుతున్నాను కాని రాజకీయాలు కాని, ఇంకొకటి గాని మాట్లాడటం లేదు. అదే మాదిరిగా అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల్లో అదనపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసినందు వల్లే ఇప్పుడు అందరూ ఇరిగేషన్ గురించి మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఏ ప్రాంతంలో అయినా సరే, వెనుకబడిన ప్రాంతాల్లో అయినా సరే మా ఏరియాలో కరెంటు లేదనో, స్కూల్ బిల్డింగులు లేవనో, రోడ్డు లేదనో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదనో ఎవరూ మాట్లాడే పరిస్థితి లేకుండా చేశాము. ఆ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశాము కాబట్టే .........

(శ్రీ నాయని నర్సింహారెడ్డి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారికి సమయం ఇవ్వడం జరిగింది. ఆ సమయం లోపల మాట్లాడుతున్నారు. అవునండీ, సబ్జెక్టుపైనే అడుగుతారు. మీరు కూర్చోండి. He will come to the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా ప్రాజెక్టులకు ఇనాగరేట్ చేస్తూనే, మేము చేసిన ప్రాజెక్టులన్నీ ఈ సంవత్సరం ఇనాగరేట్ చేశారు. ఇనాగరేషన్ చేస్తూ తిరిగి మమ్మల్ని తిట్టే పరిస్థితికి వచ్చారు తప్ప ఇంకొకటి లేదు. ఆ విషయమే నేను చెపుతున్నాను తప్ప ఇంకొకటి కాదు. గడిచిన ఆరు సంవత్సరాలుగా తీవ్ర కరవు వచ్చింది. వర్షాలు లేవు. దాని వల్ల ఎకానమి దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అయితే ఈ విధంగా మేము అదనపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయడం వల్ల కొంత వరకు బ్యాలన్స్ అయింది. ఒకసారి మీరు ఆలోచిస్తే, అగ్రికల్చర్ సెక్టార్ చూసినట్లయితే, బ్రహ్మాండంగా రిజల్ట్సు వచ్చే పరిస్థితి వచ్చింది. ఈరోజున maximum out put వస్తున్నది అంటే గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో మేము తీసుకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్లే ఈ రోజున ఈ విధంగా ఫలితాలు వస్తున్నాయి. ఆ ఫలితాలను ఈ సంవత్సరం మనం చూడబోతున్నాము. అగ్రికల్చర్‌కు సంబంధించి ఎక్కడ కూడా పవర్ సమస్య లేకుండా చేశాము. అదే మాదిరిగా ఈ హౌజ్‌లో డిస్కస్ చేశాము. ఒక విషయం ఇక్కడ మీరు గుర్తుపెట్టుకోవాలి. నీరు-మీరు గురించి కూడా క్రిటిసైజ్ చేశారు. ఈ రోజున నేషనల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కింద వాటర్ కన్జర్వేషన్ గురించి ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చింది.........

(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారు కూర్చోండి.

డా.జి. విజయరామారావు : 170 జి.ఓ. కంటిన్యూ కావాలా వద్దా అది చెప్పమనండి సార్.

మిస్టర్ స్పీకర్ : వారికి సమయం ఇవ్వబడింది. ఆ సమయం లోపల ఈ సబ్జెక్టుపైన క్లారిఫికేషన్స్ అడుగతామని చెప్పారు. మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఒక మాట. ఇప్పుడు వారికి రీజనబుల్‌గా టైమ్ ఇవ్వాలి అనే భావనతో నిన్న కూడా చెప్పాము. ఈవ్వాళ కూడా వారు మాట్లాడితే వినడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే నా రిక్వెస్టు ఏమిటంటే, ఇందాక కూడా వారు ఒక మాట అన్నారు. కేవలం పోతిరెడ్డిపాడు గురించే మాట్లాడితే కుదరదు, ఇరిగేషన్‌కు కొంచెం కనెక్టెడ్ సబ్జెక్టు కాబట్టి మాట్లాడుతాను అన్నారు. Well. దానికి కూడా అభ్యంతరం లేదు. కాని, అధ్యక్షా, తమరు వినాలి, అసలు ఈ రాష్ట్రంలో ఏ కొరత లేకుండా, ప్రజలు ఏ దరఖాస్తు పెట్టుకునే పరిస్థితి లేకుండా చేశాము, అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని చెప్పడం సబ్జెక్టుకు రిలవెంటు అవుతుందా? అది ఒకటి. రెండవది, వారికి ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. ప్రతి నిత్యం వైద్య,ఆరోగ్య శాఖకు సంబంధించి, మా హాస్పిటల్‌లో డాక్టర్ లేడనో, మాకు బిల్డింగులు లేవనో, మందులు లేవనో అంటూ కనీసం సగటున రోజుకు 50 మంది నుండి దరఖాస్తులు వస్తున్నాయి.

మ.12.10

అందువల్ల నేను అనేది, అవన్నీ కూడా మీ లోపాలే, మేము రాగానే స్వర్గధామం సృష్టిస్తామని చెప్పడానికి నేను తయారుగా లేను. కాని సబ్జెక్టుకి కన్‌ఫైన్ కండి. సబ్జెక్టు మీద మాట్లాడితే మిగతావారికి కూడా అవకాశం వస్తుంది. మిగతా జనరల్ డిస్కషను ఉన్నపుడు అవి మాట్లాడుకోవచ్చు. కాని దయచేసి, దీనిని జనరలైజ్ చేయవద్దని, న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: I request the Members to limit the discussion to Pothireddypadu Head Regulator only.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను పాసింగ్ రిమార్క్స్ మాత్రమే ఇచ్చాను తప్ప డిటెయిల్సులోకి పోలేదు. మా టైములో అభివృద్ధి చేయలేదని, అందువల్లనే ఇవన్నీ వచ్చాయని ముఖ్యమంత్రి గారు అన్నారు, అందుకోసమే నేను చెప్పాను గాని, డిటెయిల్సులోకి పోలేదు.

అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు 22 నిమిషాలు, నరేంద్ర కుమార్ 5 నిముషాలు మాట్లాడేరు. నేను 10 నిమిషాలైంది. ఏ సబ్జెక్టులోకి పోలేదు. పాసింగ్ రిఫరెన్సు మాట్లాడేను. వాటర్ విషయమే మాట్లాడేను.

(గౌ. సభ్యులు శ్రీ నాయని నరసింహా రెడ్డి నుంచి అంతరాయం)

MR. SPEAKER: Vijayarama Rao garu, you please advise your Member to resume his seat. మీ మెంబరును కూర్చోమని చెప్పండి. He has made his point very clear. వారికి సమయం ఇవ్వడం జరిగింది. He was making passing references.

(INTERRUPTIONS)

Please Chandrababu garu, please confine to the subject.

డా. జి. విజయ రామారావు : పోతిరెడ్డి పాడు మీద క్లారిఫికేషను రావాలి సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రాయలసీమ కరువు గురించి రిఫర్ చేశారు. ఈ రాష్ట్రంలో 1982 వరకూ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. అయితే 1982 వరకు ఎన్ని ప్రాజెక్టులు కట్టేరు? 1982 తర్వాత ఎన్ని కట్టేరు? రాయలసీమకు ఏఏ ప్రాజెక్టులు ఇచ్చారో అందరూ ఆలోచించాలి. రాయల సీమకే కాద ఇతర ప్రాంతాలకు కూడా. 1982లో తెలుగుదేశం పార్టీ మానిఫెస్టోలో పెడుతూ, ఈ రాష్ట్రాన్ని కాంగ్రెసు పార్టీ సుమారు 30 ఏళ్లు పరిపాలించింది. ఆ సమయంలో చుక్క నీరు తెచ్చారా? కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమకు కృష్ణా జలాలను మళ్లించాలని, స్వాతంత్ర్యం రాకముందు నుంచి ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కాని ఆ కోరిక ఈనాటికీ ఈడేర లేదు. ప్రాణధార అయిన శ్రీశైలం కుడి కాలువకు కేంద్రం నుంచి అనుమతి లభించినా, అందుకోసం కేటాయించిన నిధులు సూక్ష్మాతి సూక్ష్మమై అత్యంత ప్రధానమైన ప్రాజెక్టుల పట్ల కాంగ్రెసు పార్టీ చూపిన అలసత్వ వైఖరిని టిడిపి గర్హిస్తున్నది. అధికారంలోకి రాగానే శ్రీశైలం కాలువల పనికి త్వరితగతిన అవసరమైన అన్ని చర్యలు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. కరువు పీడిత ప్రాంతాల ప్రజల ఆర్తిని తీర్చడానికి తన శక్తి యుక్తులను వినియోగిస్తుందని ఆ రోజు పెట్టారు. అదే మాదిరిగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే ఈ రోజు తెలుగు గంగ ప్రారంభించింది. అంతకు ముందు మీకు ఐడియా వచ్చిందా? వస్తే 1982 కంటే ముందు ఎందుకు ఆలోచించలేకపోయారు? తర్వాత మద్రాసుకు నీరు కావాలంటే అండర్‌గ్రౌండ్ పైప్ వేయాలంటే, కరువు పీడిత రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని మొట్టమొదటిసారి తెలుగు గంగను తీసుకువచ్చింది. ఎన్.టి. రామారావు గారు తీసుకువస్తే మేము ఆందోళన చేశాము, మా వల్లనే వచ్చిందని అంటున్నారు. మేము లేకపోతే అది రాదు అని అంటే, మరి అంతకు ముందు మీరు రాజకీయాలలో ఉన్నారు. అప్పుడు ఎందుకు ఆందోళన చేయలేదు? అప్పుడెందుకు తీసుకురాలేదు? తెలుగుగంగ వస్తే మీరు అపోజిషనులో ఉండి ఆందోళన చేస్తారు, మేము భయపడి తెచ్చామన్నారు. మీరు రూలింగులో ఉంటే మీకు ఏ మాత్రం జ్ఞాపకం రాదు. ఇది ఆలోచించాలి.

ఇంకో విషయం ఆలోచిస్తే, ఒక్క తెలుగుగంగ ద్వారా రాయలసీమ అని కాకుండా, తెలంగాణాలోని నల్గొండ వెనుకబడి ఉన్నదని ఆ రోజు తెలుగు గంగను ప్రారంభిస్తూ ఎస్ఎల్‌బిసి ఇక్కడ ప్రారంభించి, నల్గొండకు నీళ్లు తేవాలని నిర్ణయించింది తెలుగుదేశం ప్రభుత్వం అనేది అందరికీ తెలుసు. అంతకు ముందు కాదు. ఆ రోజు ఏ విధంగా చేశారో చూశాము. ఎవరికీ డిఫరెన్సులు లేకుండా మహరాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ముగ్గురు ముఖ్యమంత్రులు , మరో పక్క ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారిని

తీసుకువచ్చి ఫౌండేషను వేయించడమే కాకుండా చెక్కులు కూడ తీసుకుని, జాతీయ స్థాయిలో అందరికీ ఆమోదయోగ్యమైన స్థితిలో తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. ఒక్కసారి ఫిగర్సు చూస్తే రూ.16 కోట్లు తెలుగుగంగకు ఖర్చు చేస్తే, మొన్న ఇక్కడ నుంచి ఏ-బండ్, బి-బండ్ ఇనాగరేట్ చేస్తూ 3 నెలల్లో కంప్లీట్ చేశారు. ఎలక్షన్సుకు 3 నెలల ముందు ఇనాగరేట్ చేసి, ఏ పనీ తెలుగుదేశం చేయలేదని అన్యాయంగా అన్నారు. దీనిని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.

డబ్బులు పెట్ట లేదు అన్నారు. ఒకసారి ఆలోచిస్తే, ఎస్ఆర్‌బిసికి వరల్డు బ్యాంకు ఇచ్చింది. ఆ డబ్బు ల్యాప్స్ అయిపోతే మళ్లీ ఎపి-2 కింద వెయ్యి కోట్ల రూపాయలు ఎస్ఆర్‌బిసి కింద తెలుగు దేశం ఖర్చు చేశాము. కెసి కెనాల్‌కు రూ.600 కోట్లు ఖర్చు చేసి మోడ్రనైజేషన్ కెనాల్ తీసుకు వచ్చాము. రాయలసీమలో ఒక పక్క రూ. 1600 కోట్లు తెలుగు గంగకు, వెయ్యి కోట్లు ఎస్ఆర్‌బిసికి , 600 కోట్లు కెసికెనాల్‌కు తెలుగు దేశం ప్రభుత్వం ఖర్చు చేసింది కాని ఇంకొకటి కాదు. ఇంకా సుంకేశుల, అవుకు రిజర్వాయరు ఇవన్నీ తెలుగు దేశం ప్రభుత్వంలో చేశాము. గాలేరు, హంద్రీనీవా చేసింది తెలుగు దేశం ప్రభుత్వమే. కన్సీవ్ చేసింది తెలుగు దేశమే ఆ రోజు, ఇంకా ఇప్పుడు జరుగుతున్నాయి. అవి ప్రభుత్వం చేయాలి. ఇంకో మాట కూడా చెప్పారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ 3 స్లూయిస్ పెట్టి ఒక పక్క కెసి కెనాల్‌కు గాని, ఎస్ఆర్‌బిసికి గానీ, ఎస్కేప్ కెనాల్‌కు గానీ 11,500 క్యూసెక్కు పెట్టారని అన్నారు. అది కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిందే. ఎన్‌టి రామారావు గారి పేరు వాడుకున్నారు. ఆ రోజు ఏ విధంగా ప్రవర్తించారు? ఈ రోజు ఎట్లా మాట్లాడుతున్నారు? ఎన్‌టిఆర్ ఆత్మ గురించి మాట్లాడే పరిస్థితి వస్తే రాజశేఖర రెడ్డి గారు ఆ రోజు ఏమి చేశారో మరచి పోయారా? ఎన్‌టి రామారావు గారు బ్రతికి ఉన్నంత వరకూ ఏమి చేశారో చూశాము. సెక్రటేరియట్ లోనికి ఎన్‌టి రామారావు గారిని పోనివ్వకపోతే అడ్డం పడుకుంటే ఒక రోజు అక్కడే కూర్చున్న సందర్భం ఉంది. ఇలాంటివి చాలా జరిగాయి. ఈ రోజు మీ అవసరాలకోసం ఎవరు ఏదైనా మాట్లాడతారు. అది మీకు వెన్నతో పెట్టిన విద్య. ఒకసారి ఆలోచిస్తే ఇదే ముఖ్య మంత్రి గారు, కాంగ్రెసు నాయకులు ఆ రోజు ఎన్‌టి రామారావు గారు ఈ ప్రాజెక్టు పెట్టినప్పుడు వేరే రాష్ట్రాలతో సమస్య వస్తుందని మనకి ఉన్న జలాలతో వస్తాయన్నారు. వేరే ప్రాంతాలలో విద్వేషాలు వస్తాయని, ఎష్యూర్డు వాటర్ అడగవద్దని అంటే, మీరు ఆ రోజు తెలుగు గంగకు ఎష్యూర్డు వాటరు ఇవ్వమని అన్నారు. ఎంత గట్టిగా అడిగినా ఇవ్వమన్నారు. లేని పోని గొడవ చేశారే తప్ప ఇంకొకటి కాదు . ఈ రోజు అదే సి.ఎం., అదే వ్యక్తులు సర్‌ప్లస్ వాటర్ గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణా విషయంలో ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ -2 కి రూ.1750 కోట్లు ఖర్చు చేశాము. మాధవ రెడ్డి కెనాల్‌కు రూ. 600 కోట్లు ఖర్చు చేశాము. డ్రింకింగ్ వాటర్‌కు రూ.147 కోట్లు ఖర్చు చేశాము. ఆదిలాబాద్‌లో రూ.500 కోట్లు ఖర్చు చేసి సాత్నాలా, వట్టివాగు, సుద్దవాగు కంప్లీట్ చేశాము. ఇది గాక జూరాల ప్రాజెక్టుకు ఒక్క పైసా పెట్టలేదన్నారు. రూ. 551 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెడితే కాంగ్రెసు ప్రభుత్వం ఏమీ పెట్టకుండా పూర్తిగా విఫలం అయ్యారు. దేవాదుల, అలీసాగర్, గుత్ప, నెట్టెంపాడు, కల్వకుర్తి, ఆర్‌డిఎస్, భీమా, కోయిల్‌సాగర్‌లు ఆ రోజే చేశాము తప్ప ఈ రోజు కొత్తగా పెట్టినవి కాదు.
మ . 12 . 20

ఆ రోజు కన్‌ఫ్యూజన్ లేకుండా స్టార్ట్ చేసి టెండర్లు పిలిచి ముందుకు పోయాము . ఎందుకు ఈ విషయం చెబుతాన్నానంటే, మొత్తం ఉండే వాటర్‌కు మనం ప్రాజెక్టులు ప్రిపేర్ చేసుకుని టెండర్లు పిలిచి ముందుకు పోవలసిన పరిస్థితిలో అనుమానాలు, అపోహలు వస్తున్నాయి . దానిని క్లారిఫై చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . దాని కోసం చెబుతున్నాను . ఉత్తరాంధ్రలో కూడా మద్దివలస, ఆంధ్ర, వంశధార, వెంగళరాయ సాగర్, పెద్దగడ్డ, తోటపల్లి ఇవన్నీ కూడా అప్పుడే ప్రారంభించాము . ఇది కాక కృష్ణా డెల్టాకు సంబంధించి మనవాళ్లు చాలాసార్లు మనవాళ్లు మాట్లాడినపుడు చూస్తే రకరకాలుగా మాట్లాడారు . ఉదయం స్టేట్‌మెంట్ ఇచ్చారు, తాటిపూడి పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్ గానీ మేము ఇప్పుడు చేసింది కాదు తెలుగుదేశం పార్టీయే చేశారు అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు . ఈ ప్రాజెక్టులు అన్నీ ఆ రోజు స్టార్ట్ చేస్తే మీరు చెప్పేది టిడిపి హయాములో ఏమీ జరగలేదని అంటున్నారు . మేము చేశాము , ఆ రోజు నిర్లక్ష్యం అయింది, నిర్లక్ష్యం వచ్చింది కాబట్టి ఆందోళన కార్యక్రమం వచ్చింది అనే పరిస్థితికి వచ్చారు . అది కాకుండా మనం ఇప్పుడు ఏదైతే ఇక్కడ కూర్చుని

మాట్లాడుతున్నామో, ఈ జివోలు ఇచ్చారు. ఈ జివో ఇచ్చినందువలన అనుమానాలు పెరిగే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు చేసిన పనికి జివో ఇచ్చారు, ఇంతకుముందు కొన్ని జివోలు ఉన్నాయి. ఈ పరిస్థితి టిఆర్ఎస్, కాంగ్రెస్ గానీ ఎన్నికల్లో కలిపి పోటీ చేశారు. నిన్న ఎన్నికల్లో డిఫర్ అయ్యారు. చాలా స్పష్టంగా ఈ జివోను అబ్జక్ట్ చేస్తున్నారు. సిపి ఐ, సిపిఎం కూడా నిన్న మునిసిపల్ ఎన్నికల్లో కలిసి పోటీచేశారు. మీరు వారిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు. మీ క్యాబినెట్‌లో అందరితో ఒకసారి మాట్లాడుకుని ఈ పరిస్థితి బనకచర్ల నుండి నీరు తీసుకుని పోయి పోతిరెడ్డిపాడుకు చేయాలనీ మాట మీ వాళ్లతో మాట్లాడిన దాఖలాలు లేవు. ఈ విధంగా చేశారు కనుక ప్రజలలో అనుమానం వచ్చింది. శ్రీశైలం రిజర్వాయరు నీళ్లు మనం తీసుకుపోవలసిన ........... ఈ హౌస్‌లో చెప్పారు. కృష్ణా డెల్టాకు పూర్తి అధికారం ఉందని చెప్పారు.

( అంతరాయం )

సబ్జక్టుకే వస్తున్నాను. డీవియేట్ కావడంలేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు కృష్ణా డెల్టాకు పూర్తి రైట్ ఉంది, నాగార్జున సాగర్‌కు రైట్ ఉందని మాట్లాడారు. చేసే పనులు చూచినపుడు అనుమానం రేకెత్తించే విధంగా చేశారు. చివరగా సిద్ధేశ్వరం పేరు కూడా చెప్పారు. ఎవరికీ అర్థం కానిది ఈ సిద్దేశ్వరం ఎక్కడ నుండి వస్తుంది ఎక్కడ ప్రారంభం అవుతుంది, ఏ ప్రాంతాల నుండి వస్తుందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో పడే స్థితికి వచ్చారు. మహబూబ్ నగర్‌కు నీళ్లు వస్తాయని అన్నారు. ఇంకా ఎక్కడో నీళ్లు వస్తాయని మాట్లాడే పరిస్థితి వచ్చారు. పూర్తి అవగాహనతో వున్నారా, మీరు మీరు చర్చించుకున్నారా ? వాటర్ అనేది సెన్సిటివ్ సబ్జక్టు. ఈ సంవత్సరం అదృష్టం కొద్దీ వర్షాలు వచ్చాయి. మహారాష్ట్రలో 99 మి.మీ అంటే ఒక్క సంవత్సరంలో పడే వర్షం ఒక్కరోజులో పడింది. ఆ వర్షం వచ్చింది కాబట్టి అది సముద్రంలోకి పోవాలి కాబట్టి వరదలు వచ్చాయి. అది చూసుకుని మొత్త నీళ్లు వున్నాయని, ఏమన్నా చేస్తాము అంటే చాలా ప్రమాదం అనే విషయం ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. అందువలన కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. ఒకసారి ఆలోచించుకోవాలి. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్స్ చూస్తే ఈ రోజు హైదరాబాద్ అసెంబ్లీలో ఒకటి చెబుతారు, కడప పోతే ఒకమాట మాట్లాడుతారు, గుంటూరు పోతే ఇంకొకమాట మాట్లాడడం, ప్రజలలో అనుమానం ఏమిటంటే, ఈ ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్స్ వలన ఈ రాష్ట్రంలో ఏదైతే గ్రావిటీ ద్వారా నీరు వస్తుందో వారికి లిఫ్ట్ ద్వారా ఇస్తామని అంటారు. ఇంకొకవైపు నికరజలాలు ఉన్నచోట వరదనీరు ఇస్తామని అంటారు. ఇంకొకవైపు ఆ బేసిన్ నుండి ఈ బేసిన్‌కు నీళ్లు తెస్తామని అంటారు. తేవచ్చు. లక్ష్మయ్యగారు అంటున్నారు, జాగ్రత్తగా మాట్లాడాలి, అందరూ వాచ్ చేస్తున్నారు అంటారు. దుమ్ముగూడెం నుండి నీళ్లు టైల్‌పాండ్‌కు తెచ్చి శ్రీశైలం నీళ్లు పూర్తిగా రాయలసీమకు ఇస్తామని అంటారు. బేసిన్‌లు మార్చివేసే పరిస్థితికి వచ్చారు. ఏదంటే అది మాట్లాడుతున్నారు. ఈ స్టేట్‌మెంట్స్ ఒకసారి చూడండి. కృష్ణా ఆయకట్టుకు గోదావరి నీళ్లు, సీమ పెండింగ్ ప్రాజెక్టులు కృష్ణ తరలింపు, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నేరుగా టెయిల్‌పాండ్‌కు నీళ్లు ఇచ్చి, టెయిల్‌పాండ్‌కు వచ్చిన నీళ్లు నాగార్జునసాగర్‌లో పడేసి ఈ నీళ్లు రాయలసీమకు ప్రాంతానికి తీసుకుని పోతామని చెప్పడం. శ్రీశైలం నీరు సీమకే. కడప జిల్లా సభలో ముఖ్యమంత్రి అంటారు. డెల్టాకు గోదావరి, ఇంకొకవైపు సొరంగమార్గం ద్వారా మూడు సంవత్సరాలలో సాగునీరు అన్నారు. ఉన్నది నల్గొండకు ఎప్పుడు వస్తుందో తెలిసే పరిస్థితి లేదు. ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌కు పూర్తిగా నీళ్లు ఇవ్వలేకపోయారు. మూడు సంవత్సరాలలో ఇది చేస్తామని ఒక సంవత్సరం క్రింద చెప్పారు. తెలంగాణాలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలు ఇస్తామని మళ్లీ మాట్లాడుతున్నారు. ఈ స్టేట్‌మెంట్స్ ఇచ్చిన తరువాత కృష్ణా రివర్ నీళ్లు ఉపయోగించుకోవడంలో బచావత్ 2000 సంవత్సరంతో ఐపోయింది. కొత్త ట్రిబ్యునల్ వచ్చింది. మనకు ఇచ్చే నీళ్లు ఎక్కువ ఇస్తున్నారు తగ్గించాలని కర్ణాటక, మహారాష్ట్ర మన ముందు ఫైట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మీరు ఏమిచేయాలి ? అందరికీ, రాష్ట్రంలో ఉండే అన్ని రాజకీయ పార్టీ లను, మీపార్టీలో ఉన్న అన్నిప్రాంతాల వ్యక్తులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని అందరం కలిసి ఏ విధంగా ముందుకు పోవాలో పోవలసిన అవసరం ఉంది. ఇక పోతిరెడ్డి పాడుకు గోదావరి నీళ్లపైన, కృష్ణా అధికజలాలు, మిగులు జలాలు, తరుగు జిలాలు వీటిపై ఒక అవగాహనకు వచ్చాము. ప్రాజెక్టువైజ్ పనులు చేయాలని అనుకున్నాము. వాటిని ఇంప్లిమెంట్ చేయాలి. అది చేయకుండా ఎక్కడికక్కడ కన్‌ఫ్యూజన్ చేసే పరిస్థితికి వస్తున్నారు. అయోమయంలో పడేసే పరిస్థితికి వస్తున్నారు,

దీనివలన ట్రిబ్యునల్ దగ్గర ఎంత నష్టం వస్తుంది ఆలోచించండి . మనందరం కలిసి కర్ణాటకపైన, మహారాష్ట్రపైన పోరాడి, కేంద్రంపైన వత్తిడి తేవలసిన సందర్భంలో మీరు చేస్తున్న పని వలన మనలో మనకు చీలికలు , విద్వేషాలు, విభేదాలు రావడం ఇది మంచిదా అని అడుగుతున్నాను . ఎందుకు తొందర పడ్డారని అడుగుతున్నాను . మొన్న వర్షాలు రావడం వలన 56 టిఎంసి పోతిరెడ్డిపాడుకు తీసుకుని పోతున్నాము . నికరజలాలు ఉన్నపుడు తీసుకుని పోయే అవకాశం లేదు . వరద వస్తే, మిగులు జలాలు వస్తే తీసుకుని పోయే అవకాశం ఉంది . అందరిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం ఉందా లేదా ? ఈ విధంగా డిఫరెన్సెస్ పెరుగుతున్నాయి . ఇంకొక మాట అన్నారు . ఒక విషయం, రోశయ్యగారూ, మీరు కూడా ఆలోచించాలి . మొదటి నుండి టిడిపి ప్రాజెక్టుల విషయంలో ఎక్కడా విభేదించడంలేదు . క్లారిటీతో పోతున్నాము . ఎక్కడ ఆవార్డుచేశారో, అవినీతి విషయంలో ఎక్కడ ఆవార్డుచేశారో అక్కడి డిఫర్ అవుతున్నాము . ఆ విషయం ఈ సందర్భంగా ప్రస్తావించడంలేదు . ఈ వారం రోజుల్లోనే ఎన్ని స్టేట్‌మెంట్ వచ్చాయో మీరే చూశారు . దానిపైన ఒక బాధ్యత కల పొలిటికల్ పార్టీగా తప్పకుండా డిఫర్ అవుతాము . ఆ విషయంలో రాజీ లేదు . మీరు డిఫర్ కాకుండా ప్రాజెక్టులు కడతామంటే డిఫర్ అయ్యే సమస్య లేదు . తప్పకుండా కోపరేట్ చేస్తాము . రోశయ్యగారు చెప్పాలి . తెలుగుగంగ విషయంలో రామారావుగారు ఆ రోజు ఆయన ప్రారంభిస్తే, ఎన్ని విధాలుగా వాటర్ ఎస్యూర్డ్ అంటే కాదు ఎస్యూర్డ్ వాటర్ కావాలని ఇప్పుడే ఎనౌన్స్ చేయాలని ఇబ్బంది పెట్టారు . మేము ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు . ప్రాజెక్టులు కావాలని అంటున్నాము . కృష్ణాకు వెళ్లి 150 సంవత్సరాల డెల్టా, రైట్ ఉందని మాట్లాడి, కర్నూలుల వచ్చి నీళ్లు ఇచ్చి తీరాలని మాట్లాడారు . మేము ఆ విధంగా ఎక్కడా మాట్లాడలేదు . పులిచింతల విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాము . మొన్న కూడా మాట్లాడుతూ, ఒక శాసనసభ్యుని కంట్రోల్ చేయాలేకపోయారని మాట్లాడారు . శాసనసభ్యులకు చెప్పరుగానీ , ఆరోజు అధికారంలో ఉంటే మేము కంట్రోల్ చేయాలా ? మీరు ఏ ప్రాజెక్టు గానీ కడుతుంటే టిడిపి శాసనసభ్యుడు గానీ, కార్యకర్త గానీ ఎక్కడయినా ఇబ్బంది పెట్టిన పరిస్థితి ఉందా ? ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు . మీరు అవినీతి చేస్తున్నా, ప్రాజెక్టుల నిర్మాణంపై సమస్య క్రియేట్ చేయడంలేదు . గట్టిగా చెబుతున్నాము . అవినీతిపై పోరాడుతున్నాము . అక్కడ రాజీ పడరాదని కోరుకుంటున్నాము . ఇక ఆర్‌డిఎస్ విషయం, అక్కడ ఎప్పటినుండో తూములు ఉన్నాయి . నీళ్లు రాలేదు . గ్యాప్ ఆయకట్టు వచ్చింది . దానిపైన అక్కడ కర్నూలు శాసనసభ్యులు గానీ మహబూబ్ నగర్ శాసనసభ్యులు ఉంటే ముఖ్యమంత్రిగారు వెళ్లి రెండు వైపులా మాట్లాడే పరిస్థితి వచ్చింది . ఆ రోజు లింక్ కెనాల్ తెచ్చి ఆయకట్టు పూర్తిచేశాము . రెండు ప్రాంతాలవారికి న్యాయం జరగాలని, రైతులకు న్యాయం జరగాలని పోతే రాజకీయ లబ్ధి కోసం రెచ్చగొట్టారు . హైదరాబాద్‌కు కృష్ణా జలాలు డ్రింకింగ్ వాటర్ కోసం అక్కంపల్లి నుండి తెస్తే అది కూడా రాజకీయం చేశారు .

మ.12.30

నేను ఏమంటున్నానంటే, మీలో కొన్ని డిఫరెన్సెస్ వున్నాయి. వాటర్‌ను రాజకీయంగా ఉపయోగించుకోవాలి, నీటి సమస్యను రాజకీయంగా ఉపయోగించుకోవాలని అనుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే నికర జలాలు మనకు లేవు. నికరం జలాలు ఎలొకేట్ అయిపోయాయి. మనకు వుండేదంతా ఇప్పుడు మిగులు జలాలు వున్నాయి, ఫ్లడ్ వాటర్ వుంది. మనం రెండు రాష్ట్రాలతో ఫైట్ చేయవలసిన అవసరం వుంది. కేంద్రం పై వత్తిడి చేయవలసిన అవసరం వుంది. మనం మన న్యాయమైన హక్కులను సాధించుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, మేము సరిగ్గా పని చేయకనే వేర్పాటు ధోరణులు వచ్చాయని అన్నారు. 1969లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వచ్చింది, 1972లో ప్రత్యేక ఆంధ్రా ఉద్యమం వచ్చింది. అప్పుడు తెలుగుదేశం పార్టీ వుందా ? మీరు ఎందుకు ఈ విధంగా మాట్లాడాలి ? తెలంగాణా రాష్ట్ర సమితితో పొత్తు పెట్టుకుని, ఈ రోజు

పనయిపోయిన తరువాత తెలంగాణా రాష్ట్ర సమితితో సంబంధం లేదనే పరిస్థితికి వచ్చారు. మీరు మాట్లాడుతున్నారు కాని, మేము ఎప్పుడూ అన లేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

మేము ఆ రోజు కాని, ఈ రోజు కాని, సమైక్య ఆంధ్రప్రదేశ్ గా వుండాలి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కావాలి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా ముందుకు పోవాలి, దానికి ప్రభుత్వాలు కృషి చేయాలని మేము ఆ రోజూ మాట్లాడాము, ఈ రోజూ మాట్లాడుతున్నాము. అధికారం కోసం ఒక మాట, అధికారం లేనపుడు ఇంకొక మాట ఎప్పుడూ మాట్లాడ లేదు. ఈ రోజు చాలా సమస్యలున్నాయి, ఇంత గందరగోళం కావడానికి వీలు లేదు. ఇక్కడ వుండే బాధ్యత కలిగిన రాజకీయ పక్షాలు, మంత్రులూ, శాసన సభ్యులూ ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ప్రాజక్టులు కట్టడం ఎంత ముఖ్యమో, నీరు తెచ్చుకోవడం కూడా అంతే ముఖ్యం. మనలో విద్వేషాలు వస్తే, సమస్యలు కూడా జటిలం అవుతాయి. అది కూడా ఆలోచించుకోవాలి. ఈ రోజు అన్ని పార్టీలూ డిమాండ్ చేసాయి.

మన ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఇష్యూను ఎంతో సక్సెస్‌ఫుల్‌గా గందరగోళంలో పడేసారు. మేము మొత్తం ప్రాజక్టులను కట్టేసాము అనే నెపంతో కర్ణాటక, మహారాష్ట్రలను అప్రమత్తం చేయడం, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో విభేదాలు వచ్చేటట్లుగా, మనస్పర్థలు వచ్చేటట్లుగా చేసారు. మొత్తమంతా గందరగోళమయ్యే పరిస్థితి వచ్చింది. ప్రతి ఒక్కరికీ అనుమానం వుంది. ఈ సంవత్సరం అందరూ పనులలో వున్నారు, బాధ లేదు. కాని ఈ సంవత్సరం కృష్ణా డెల్టాకు నీరు ఎక్కడ నుంచి వస్తాయి, గోదావరి నుంచి వస్తాయా, పులి చింతల నుంచి వస్తాయా, దుమ్ముగూడెం నుంచి లిఫ్ట్ ద్వారా వస్తాయా అనేది అర్థం కావడం లేదు. ప్రతి ప్రాంతం వారికి నికర జలాలు వస్తాయా, మిగులు జలాలు వస్తాయా, ఫ్లడ్ వాటర్ వస్తుందా అనేది కన్‌ఫ్యూజన్ వుంది.

బేసిన్ టు బేసిన్ మార్చినపుడు పోలవరం నుంచి నీరు కృష్ణా డెల్టాకు ఇచ్చేందుకు ప్రకాశం బ్యారేజ్‌కు తీసుకువస్తే, అందులో 45 టి.ఎం.సి.లు మనకు వస్తే, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు 35 టి.ఎం.సి.లు కట్ చేసుకునే పరిస్థితి వుంది. ఈ రోజు ఈ హౌజ్‌లో అందరూ ఆలోచించుకోవలసిన అవసరం వుంది. పోతిరెడ్డిపాడు ఒక ఇష్యూ. ఏ ఏ ప్రాజక్టులకు నికర జలాలు ఇచ్చారు, మిగలు జలాలు ఇచ్చారు, ఫ్లడ్ వాటర్ ఎంత వస్తోంది, ఏ ఏ ప్రాజక్టులు ఏ ఏ ప్రాంతాలలో అనుకుంటున్నాము, ఏ విధంగా ప్రయారిటైజ్ చేయాలి అనేది ఆలోచించుకోవలసిన బాధ్యత మన అందరిపైనా వుంది.

అట్లా కాకుండా ఏ పార్టీకి ఆ పార్టీ ముందుకు వెళ్లి ప్రజలను రెచ్చగొట్టడం, రాజకీయ లబ్ది పొందడం మంచిది కాదు. ఇంకొక విషయం మీరు ప్రాజక్టుల గురించి మాట్లాడుతున్నారు. ప్రాజక్టులను మేమూ చేసాము. మీరు ఈ రోజు చేస్తామని అంటున్నారు, చేయండి, కాలమే నిర్ణయిస్తుంది. ఏ ప్రభుత్వం వచ్చినా, ఇరిగేషన్ ప్రాజక్టులను కన్‌స్ట్రక్ట్ చేయాలి, అభివృద్ధి కార్యక్రమాలను చేయాలి, అందులో అనుమానాలు లేవు. ఎవరెవరు ఏమేమి చేసారనేది ముందుకు వెళ్లినపుడు తెలుస్తుంది. నేను ఒక్కటే కోరుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ గందరగోళంలో పడేసారు, అనుమానంలో పడేశారు. ఎవరికి నికర జలాలు వస్తాయి, ఎవరికి మిగులు జలాలు వస్తాయి, ఎవరికి లిఫ్ట్ ద్వారా వస్తుంది, ఎవరికి గ్రావిటీ ద్వారా వస్తుంది, ఎవరికి గోదావరి జలాలు వస్తాయి, ఎవరికి కృష్ణా జలాలు వస్తాయనేది తెలియడం లేదు.

నేను ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే. పోతిరెడ్డు పాడు జి.ఒ.ను ఎబేయెన్స్‌లో పెట్టండి, ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి, ఒక టెక్నికల్ కమిటీ వేయండి, అందరం కూర్చుందాము. ఎస్.ఆర్.బి.సి., కె.సి. కెనాల్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్కేప్ ఛానెల్ వీటన్నిటి గురించి క్షుణ్ణంగా ఆలోచిద్దాము, వాటికై టెక్నికల్ ఒపీనియన్ తీసుకుందాము. ఇవన్నీ డిస్కస్ చేసి ముందుకు పోదాము. ఒక

మంచి పని చేయదలచుకున్నపుడు, మిగులు జలాలను తీసుకోవాలనుకున్నపుడు అందరినీ కన్విన్స్ చేసి ముందుకు పోతే బాగుంటుంది. దీనిపైన క్లారిటీ తీసుకుందాము. ఇక్కడ రాగద్వేషాలు కాని, భేషజాలు కాని లేకుండా అందరమూ కూర్చుని నిర్ణయం తీసుకుని, మన రాష్ట్రానికి ఎటువంటి ప్రాబ్లమ్ లేకుండా చేసి, పొరుగు రాష్ట్రాలతో మనకు న్యాయంగా రావలసిన నీటిని గురించి పోరాడుదాం, నీరు తెచ్చుకుందాం.

మనవి లోయర్ రైపేరియన్ రైట్స్. మనం దిగువ భాగంలో వున్నాము. వారు ఎగువన వున్నారు. ఎగువన వున్న వారు ఇల్లీగల్‌గా ప్రాజక్టులు కట్టి, మీ ఇష్టమొచ్చింది చేసుకోండని అంటున్నారు. కృష్ణా నది పైన వారి ఇష్టమొచ్చినట్లుగా ప్రాజక్టులు కట్టారు. మనమందరం ఐకమత్యంగా వుండాలి, యునైటెడ్‌గా వుండాలి. దయచేసి ఈ విషయాలను గురించి అందరూ ఆలోచించాలని, ఈ జి.ఒ.ను ఎబేయన్స్‌లో పెట్టాలని, టెక్నికల్ కమిటీ వేయాలని, మనస్పర్ధలు, అపోహలు లేకుండా ఆలోచించి ఫైనలైజ్ చేయాలనీ కోరుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు) : సర్, ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన దానికి సంబంధించి చెబుతున్నాను. ఇది ఎకనామిక్ సర్వే రిపోర్ట్. ఇందులో మన రాష్ట్రంలో మేజర్, మీడియం ఇరిగేషన్ క్రింద ఎంత ఏరియా ఇరిగేట్ చేయబడింది అనే వివరాలు వుంటాయి. ఇందులో ఏ సంవత్సరమూ కూడా 40 లక్షల ఎకరాల పైన చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎప్పుడూ ఇరిగేట్ కాలేదు. 29 లక్షల ఎకరాలు అదనంగా ఆయకట్టు ఎక్కడ నుంచి తెచ్చారనేది చెప్పాలి.

ఇక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విషయానికి వస్తే, ఆయన ఎట్లాగూ చేయలేదు. తెలుగు గంగ, గాలేరు నగరి క్రింద 2 లక్షల ఎకరాలు చిత్తూరు జిల్లాకు వచ్చే ఆస్కారం వుంది. ఆ ప్రాజక్టులు జరుగుతున్నాయి. ఆ ప్రాజక్టులు వస్తే చిత్తూరు జిల్లాకు నీరు వస్తుంది. దానికి కూడా అడ్డం పడుతున్నారా మహానుభావా ? పోయిన వేసవిలో ప్రభుత్వం రు.1.10 కోట్లు ప్రతి మాసానికి మంచినీటికి ఖర్చు చేసింది. తిరుపతికి నీరు లేదు, తిరుమలకు నీరు లేదు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ రిజర్వాయర్ పూర్తయితే నీరు సక్రమంగా వచ్చే ఆస్కారం వుంది.

ఆయనకు చాలా కన్‌ఫ్యూజన్ వుందట. ఈ రోజు మీ మిత్రుడు మైసూరారెడ్డి గారు న్యూస్ పేపర్లో ఒక కాలమ్ వ్రాసారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌పై గొడవ దేనికని పేపర్లో ఆయన వ్రాసిన ఒక కాలమ్ వచ్చింది. మీరు అది చదివి ట్యూషన్ తీసుకుంటే మీ డౌట్స్ పోతాయి. ఆయన వ్రాసిన కాలమ్‌లో మొత్తం హిస్టరీ వ్రాసారు. జల వివాదం తేవద్దు, జల రాజకీయం చేయకుండా రాయలసీమ ప్రాంతాన్ని రక్షించమని కోరడం జరిగింది. దయచేసి ఆయన దగ్గర ట్యూషన్ తీసుకుంటే, మీ కన్‌ఫ్యూజన్ పోతుంది, దయచేసి దీనిని వ్యతిరేకం చేయవద్దని కోరుతున్నాను.
మ.12.40

మిస్టర్ స్పీకర్: ఆల్‌రెడి ఈ సబ్జక్ట్ మీద చర్చఅయింది. ఇప్పుడు క్లారిఫికేషన్. ఇప్పుడు మాట్లాడేవారంతా రెండు, మూడు నిమిషాలు క్లారిఫికేషన్‌కి తీసుకోండి. తరువాత మినిస్టర్ రిప్లై ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఇదే హౌజ్‌లో 10 లక్షల 80 వేలు అదనపు ఆయకట్టు ఇచ్చామనీ, 17 లక్షల చిల్లర గ్యాప్ ఆయకట్టు ఫిలప్ చేశామని రు.10,400 కోట్లు ఖర్చు పెట్టామని రికార్డ్‌లో ఉందన్నారు. ఇంతకు ముందు నేను మాట్లాడినప్పుడు వారు యాక్సెప్ట్ చేసిన ఫిగర్స్ ఉన్నాయి. మేము ఇంకా చేస్తామన్నారు. మరొకటి కాదు. డిపార్ట్‌మెంట్ ఉంది, వారు వెరిఫై చేసుకోవచ్చు. ఇప్పుడు వారు ఏమి మాట్లాడుతున్నారో, దాని గురించి నేను మాట్లాడను. నేను

చెప్పింది ఏమిటంటే, ఇక్కడ ఇన్ని పార్టీలకు అపోహలున్నాయి. సిపిఐ, సిపియం, టిఆర్ఎస్ ఉన్నాయి. ఈ రోజు అన్ని పార్టీలవారు ఉన్నారు. మీ పార్టీలో అపోహలు ఉన్నాయి. మనందరికి కూడా అపోహలు ఉన్నప్పుడు మనందరం కూర్చొని ఒక నిర్ణయం తీసుకోవాలి, కానీ తొందరపడి నిర్ణయం తీసుకోవద్దు. బనకచర్ల ఆ రోజు కట్టిన మాట వాస్తవం. ఏదైనా అందరి కాన్ఫిడెన్స్ తీసుకోకుండా చేయరాదు అంటే దానికి విమర్శించే పరిస్థితి వస్తే చాలా దారుణం.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ రోజు దురదృష్టం ఏమిటంటే, ఈ వర్షాకాల సమావేశాలచివరి రోజు మొత్తానికి మొత్తం ఒకటే అంశం మీద చర్చ చేశాము. అది కూడా ప్రభుత్వం వైపు నుండి స్పష్టత రాలేదు. మా అభిప్రాయాలు వినడానికి సిద్ధంగా లేరు. మేము అడిగేది క్లారిఫికేషన్ . మేము ఉపన్యాసం ఇంతకుముందు ఇవ్వలేదు. చాలా క్లారిటీగా ప్రభుత్వం ఏమైనా కనీస ఆలోచనతో ఉంటారంటే, కనీసం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారికి ఆలోచన రాలేదు. ఇప్పుడు కూడా తమరి ద్వారా చెప్పేదేమంటే, జీ.వో. 170 ఇచ్చారు. పేరా రెండులో ఒక్కసారి చూడమనండి. వారంతా కూడా హక్కులన్నింటిని ఇచ్చేవారు కలువలంతా వద్దనేవారు అనుకొని రాయలసీమకి పరిమితమయి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తామంటే వార్రై వారు జలవివాదం సృష్టించారు. జల యజ్ఞం బదులు జల జగడం అవుతోంది. ఇచ్చిన ఉత్తర్వులోని రెండవ పేరాలో ఇదేదో ఒక నెల్లూరు జిల్లాకు సంబంధించి డ్రౌట్ ప్రోన్ ఏరియా, తరువాత డిపెండబుల్ వాటర్‌కి సంబంధించి, కృష్ణా వాటర్‌కి, పెన్నా వాటర్‌కి సంబంధించి ఉంది. వారి జి.వో., ఎలా ఉండాలి. లోయర్ రైటేరియన్‌కి సంబంధించి రైట్స్ మొట్టమొదట హాని లేకుండా ఉందని చెప్పారు. ఎక్స్‌పర్ట్స్ కమిటి వేసామని, ఒకటికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. కమిటి ప్రకారంగా గతంలో పంచిన డిపెండబుల్ వాటర్ లేదా స్థిరీకరించిన వాటర్ ఎవరికి వారు నిర్ణయించడానికి ఇబ్బంది లేదని చెప్పాలి. వారి ఉత్తర్వులో ఆ స్పష్టత లేదు. ఆ స్పష్టత లేకుంటే లీగల్ రైట్స్ వీరికి వస్తాయా, రాదా? లోయర్ రైటేరియన్ రైట్స్ ఈ మధ్య పూర్తి చేసిన హంద్రీ నదికి 40 టియంసి, భీమాకి 25టియంసి, గాలేరు నగరికి 38 టియంసి, కల్వకుర్తికి 25 టియంసి, నెట్టెంపాడుకి 13 టియంసి., ఎస్ఎల్‌బిసికి 30 టియంసి, మొత్తం 170 టియంసి పూర్తి చేశారు . దీని మీద ఆధారపడిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ, కుడి కాలువలకు సంబంధించి టైల్ ఎండ్ ఏరియా మిగిలి ఉంది. 280 టియంసికి సంబంధించి సక్రమంగా ఇప్పటికీ కొనసాగలేదు. కొన దాకా పోలేదు. నిర్ణయించిన 9 లక్షల ఎకరాలు నాగార్జునసాగర్ ఎడమ కాలువకి సంబంధించి ఇప్పటికీ 6 టియంసి దాట లేదు. ప్రకాశం 108 టియంసిలకు ఎప్పుడూ ఎండిపోతుంది. ఆల్‌మట్టి పెట్టిన తరువాత మేము అనేదేమంటే, దీనికి గ్యారెంటి ఏముంది? ఫలానా గ్యారెంటి ఉందని వారి ఉత్తర్వులో స్పష్టత ఉందా? ఈ క్రింద ఉన్న లోయర్ రైటేరియన్ రైట్స్ వారికి ఆందోళన ఉంటే తప్పు ఎలా అవుతుంది? ఈ జల వివాదానికి కారణం వారి ఉత్తర్వు కాకపోతే మరేమిటి? వారి ఉత్తర్వును రద్దు చేయమనండి. లోయర్‌రైటేరియన్ రైట్స్‌కి ఏ విధమైన హాని లేదని నిపుణులతో పూర్తి వివరాలు సేకరించిన తరువాత అప్పుడు ఏ విధంగా వరద నీరు వాడుకుంటారో వాడుకోమనండి మహాప్రభో. ఇది నా మొట్టమొదటి క్లారిఫికేషన్. ఇక రెండవ దానికి వస్తే, వారికి సంబంధించినంతవరకూ డిపెండబుల్ వాటర్ కోసం 60 టియంసి వరద నీరు తీసుకుపోదామంటున్నారు. ముఖ్యమంత్రిగారు దాదాపు ముప్పావు గంట సేపు చెప్పారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ని మనం ఖచ్చితంగా వెడల్పు చేసుకోవడం, మెయిన్ రెగ్యులేటర్ నుండి వచ్చే 12,000 క్యూసెక్కులని 40,000 క్యూసెక్కులకి చేయడం ద్వారా ఒక వైపు నుండి తెలుగుగంగ, రెండవ వైపు నుండి శ్రీశైలం కుడి గట్టు కాలువ, కె.సి కెనాల్, ఈ మూడింటికి సమానంగా పోతాయి. ఈ మూడింటికి సమానంగా పోయే దగ్గర తిరకాసు పెడుతున్నారు. వారికి ముఖ్యంగ స్పష్టత లేదు. జీ.వోలో స్పష్టత లేదు. 885 నుండి 840 వరకూ కాకపోతే ఒకటి, రెండు అడుగులతేడా ఉండవచ్చు. పూర్తిగా నీరు పైన ఉన్నప్పుడు మాత్రమే ఎక్కువ వస్తుంది. 885 పైన ఉన్నప్పుడు కనీసం 40,000 క్యూసెక్కులదాకా రావడానికి వీలుంది. లేకుంటే 2,000లకు, 3,000లకు, 4,000క్యూసెక్కులకుదాటితే చెబుతున్నారు. వారి ఉత్తర్వులో ఎక్కడుంది? ఆ క్లారిటి ఎక్కడా లేదు. క్లారిటి లేకుండా వారి యం.పి., ఏమిచేశారు? వారికి బాగా తెలుసు. వచ్చిన నీరు వచ్చినట్లు 841 క్యూసెక్కులు అటు మరల్చిన తరువాత ఆల్‌మట్టి కట్టిన తరువాత వారి హక్కు నీరుతో కడుతున్నారు. వారు హక్కు నీరు అడిగినందుకు మన శ్రీశైలం, నాగార్జున సాగర్ ఎండిపోయాయి. డెల్టా ఎండిపోయింది. ఈ విధంగా ఎండిపోయి తగాదాలు పెరిగిపోతున్నాయి. పోతిరెడ్డిపాడు హెడ్

రెగ్యులేటర్ వెడల్పు చేయడం వల్ల జరిగే పరిణామం, ఆల్‌మట్టి నిర్మాణం అయిన తరువాత జరుగుతున్న వాటర్ ఏవిధంగా వాడుకుంటున్నారు. ఇక్కడ ఏ ఫ్లో రాకుండా వారు వెడల్పు చేసిన కాలువ ద్వారా ఎక్కువ నీరు వాడుకోరని చెబితే, దీని మీద వారి యం.పి., కాలువ లేపింది ఉత్తదా? దీని మీద మీ అభిప్రాయం ఏమిటి? ఎట్టి పరిస్థితిలో ఆ రకంగా లేపారన్న గ్యారెంటి ఉందా? లీగల్ రైట్స్ వారికి వీరి జీ.వో., ద్వారా రావడం లేదా? అక్కడ నీరు వాడుకున్న తరువాత నాగార్జునసాగర్, ఎడమ, కుడి డెల్టా సంగతి ఏమిటి? ఈ లోయర్ రైటేరియన్‌కి పోవడం లేదా? వీరి వద్ద స్పష్టమైన హామీ ఏమి ఉంది? క్రింద లోయర్ రైపేరియన్ రైట్స్ కాపాడడానికి వీరు ఇచ్చిన ఉత్తర్వులో స్పష్టత ఏముంది? మద్రాసు రాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రం రెండూ విడిగా ఉన్నప్పుడు శ్రీశైలం విద్యుచ్ఛక్తి కోసం, నాగార్జునసాగర్ ఇరిగేషన్ కోసం ఏర్పాటు చేయబడింది. ఆ ఒప్పందం ఇంకా ఉంది. అది ఏ వాగు ఒప్పందమో అడగడం లేదు. అందులో నష్టపోయిన తెలంగాణా ప్రాంతానికి లాభం జరగాలని దానిలో ఉంది. మునకకు గురయింది, పారకం లేకుండా పోయింది. ఎస్.ఎల్.బి.సి., సొరంగమార్గం వెడల్పు చేస్తే, వరద నీరు ఎక్కువ రాదని ముఖ్యమంత్రి మంజూరు ఇచ్చారు. ప్రాజెక్ట్ కడితే బాగుంటుందని అన్నారు. దానితోబాటు ఎందుకు కాలేదు. 26 సంవత్సరాలు అయింది. మా వయస్సులో సగం అయింది. ఆ రోజు జంటిల్‌మెన్ అగ్రిమెంట్ ప్రకారంగా 1లక్ష ఎకరాల పైన సొరంగ మార్గంతో వస్తుంది. అంతా కలిపితే 3 లక్షల ఎకరాలకి వస్తుంది తెలంగాణాకిఅని అన్నారు. తెలంగాణాకి ఈ రకంగా గొడ్డలిపెట్టు. అన్యాయం జరుగుతోంది. సొరంగ మార్గానికి సంబంధించి ఇప్పటివరకూ పనులు పూర్తి కాలేదు. పేపర్ మీద పూర్తి చేశారు. దీనికి మాత్రం అప్పుడే రు.1200 కోట్లు చేశారు. పని మొదలుపెట్టే కార్యక్రమం చేశారు. జూరాల సంగతి ఏమిటి? మహబూబ్‌నగర్ జిల్లా అల్లాడిపోతోంది. వరద ముంపుకి గురై కర్ణాటకలోని ఐదు గ్రామాల వారు రు.78కోట్లు అడుగుతున్నారు. ఎందుకు అడిగారు, ఎందుకు ఇవ్వరు. అందులో నీరు ఎందుకు పెట్టారు. ఎస్.ఎల్.బి.సి. కాలువకి సంబంధించిన చోట స్పష్టత లేదు. వరద కాలువ వాడుకోవడానికి తొందర ఉండదు. జూరాలకి సంబంధించి డబ్బు మొత్తం ఇచ్చి నీరు నిలువ పెడదాము, మహబూబ్‌నగర్‌కి అదనంగా ఇస్తామనే ఆలోచన ఉండదు. మ.12.50

ఈ తూములు పెద్దవిగా చేస్తున్నారు. జూరాల600, 400 కూసెక్కులే కదా పట్టేది. అమరచింత రైతుల పోరాటం గుర్తు లేదా? దానిని పెద్దగా చేయరాదా. అది చేయరు. మీరు చేస్తున్నది తొందరపాటు నిర్ణయం. మీకు స్పష్టమైన ఆలోచన ఉందని అనుకొంటున్నారు. కానీ భవిష్యత్తులో రైపేరియన్ రైట్స్ నాశనం అయ్యే విధంగా ఈ జీ.ఓ. ఉపయోగపడుతోంది. జి.ఓ. తప్పుల తడకలతో ఉంది. జి.ఓ. రైపేరియన్ రెట్స్‌ని కాపాడేవిధంగా లేదు. కాబట్టి ఈ 170 జి.ఓ.ని రద్దు చేయండి. అఖిలపక్షం, నిపుణులతో మాట్లాడండి. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో...

మిస్టర్ స్పీకర్ :- ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అందరూ గంటల సేపు మాట్లాడుతున్నారు. నన్ను అప్పుడే ముగించమంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :- నర్సింహయ్య గారు అందరూ గంటలపాటు మాట్లాడుతున్నారని మీరు అంటున్నారు. ఈ సభ ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఎక్కువ సమయం ప్రస్తావించింది మీరే. స్టాటిస్టిక్స్ చెపుతున్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య:- నేను బిల్స్‌పై మాట్లాడాను. ప్రజలకు వ్యతిరేకంగా బిల్స్ ఉన్నాయి. 150 టి.ఎమ్.సి.ల నీరు ఇప్పుడు వెలుగోడు, బ్రహ్మంగారి మఠం,సోమశిల, కండలేరు నీటికి సంబంధించి 157 టి.ఎమ్.సి.లు, ఇప్పటి వరకు పూర్తి చేసిన 170 టి.ఎమ్.సి.ల హంద్రీ నీవా, గాలేరు – నగరి, కల్వకుర్తి, నెట్టెంపాడు, హెచ్.ఎల్.బి.సి.కి నష్టం జరగదనడానికి ఏమి గ్యారెంటీ ఉంది. నాగార్జున సాగర్ 280 టి.ఎమ్.సి.ల నీరు ఖచ్చితంగా ఉంటుంది. పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ పెద్దదైన తరువాత, నీటిని క్రిందకు రానిస్తారని చెప్పడానికి గ్యారెంటీ ఏమిటో చెప్పండి. ప్రకాశం 180 టి.ఎమ్.సి.ల నీటి మాట ఏమిటో చెప్పండి.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, లేదన్నది కాదు. ఈజల వివాదాలు జరుగుతుంటే, మీ మధ్యలో ఉన్న శాసన సభ్యులు ఏమి అనడం లేదు. మిగిలిన ప్రాజెక్టులకు ఆందాలని ఉంది కదా. వరదనీటిని మీరంతట మీరు సువామోటో పంచుకొని పోతారా? ఆల్‌రెడీ వరద నీరు ఎలా వినియోగించుకోవాలో డిసైడ్ చేసే ఉన్నాయి. హక్కులు కూడా డిసైడ్ చేసే ఉన్నాయి. 15 టి.ఎమ్.సిలు మాత్రమే మద్రాసుకి ఇస్తే, మిగిలిన వెలుగోడు, బ్రహ్మంగారి మఠం, సోమశిలలో వరద నీరు ఎంత ఉందో మనకు మనమే అంచనా వేసుకొందాము. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలకు తెలిస్తే మనకు నష్టం జరుగుతుందిని దూరంగా ఉందామన్నారు. ఇంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు 'దాచిపెట్టుకోవాలని, నిగూఢంగా ఉంచాలనుకొన్నప్పుడు' ఎ.పి. భవన్ ముందు అంత పెద్ద బోర్డు ఎందుకు పెటుకొన్నారు. ఆంధ్ర రాష్ట్రంయొక్క నీటి కోసం అందరం ఒకటిగానే ఉందాము. మీరు చేసేది అలాగే ఉండాలి కదా? మా జానారెడ్డి గారు సభలో లేరు. ఆయన వరద కాలువ 20 వేల ఎకరాలది ఎస్.ఎల్.బి.సి.కి సంబంధిచినంతవరకు పూర్తి కాలేదు. దయచేసి భేషజాలకు పోకుండా ఖచ్చితంగా జి.ఓ. 170ని వెంటనే రద్దు చేయండి.

తెలంగాణా ప్రాజెక్టుల కోసం వారు మాత్రమే ఉన్నట్లు చెపుతున్నారు. నాగార్జున సాగర్ నిర్మాణానికి ప్రాణలు ఇచ్చింది కమ్యూనిస్ట్ పార్టీలని తెలియజేస్తున్నాను. ఈ విషయాలు గమనించాలి. రేపు జి.ఓ. 170 ద్వారా ఎస్.పి.వై. రెడ్డి, ఎం.పి. వరద నీటిని ఎట్లా తీసుకుపోయారో, అటువంటి వరద నీటిని తీసుకుపోరన్న గ్యారెంటీ ఏమీ లేదు. కాబట్టి దీనికి సంబంధించిన జి.ఓ.ని రద్దు చేయండి. అన్ని పార్టీల వారితో సమావేశాన్ని ఏర్పాటు చేయండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్ ):– అధ్యక్షా, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ గురించి నాలుగు రోజుల నుండి చర్చ జరుగుతోంది. 1982 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమి చేసిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అన్నారు. 1982 వరకు ఆయన కూడా అంజయ్య గారి క్యాబినెట్‌లోఉన్నారు. అంజయ్య గారు చేసిన పనికి ఆయన ఒక్కసారి కూడా పేరు తీసుకోలేదు. అదే సమయంలో నేను, రాజశేఖరరెడ్డి గారు కూడా క్యాబినెట్‌లో ఉన్నాము. కృష్ణా జలాల అవార్డును ఖరారు చేయడం జరిగింది. మా మంత్రి గారు ఇచ్చిన నోట్ చదువుతాను. 19 టి.ఎమ్.సి.ల కృష్ణా జలాలు, 15 టి.ఎమ్.సి.ల జనరేషన్ , కే.సి. కెనాల్ ఆధునికీకరణ వల్ల ఆదా అయ్యే 8 టి.ఎమ్.సి.ల నీరు శ్రీశైలంకి కేటాయించడం జరిగింది. ఈవిధంగా ఈ పథకాలు రూపొందించడం జరిగింది. ఇవి అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగింది. 1981లో ప్లానింగ్ కమీషన్ ఆమోదం తెలిపిందని చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా ఇదే చెప్పారు. ముఖ్యమంత్రి గారు అన్ని ప్రాంతాల గురించి ఆలోచించండి. అంజయ్యగారు అలాగే ఆలోచించి, రాయలసీమ, కోస్తా ఆంధ్రా ప్రాంతం తీసుకు వెళ్లారు. హైదరాబాదు నగరానికి కృష్ణా నదీ జలాల ఇవ్వమని కోరడం జరిగింది. ఆ రోజుల్లో ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే, మద్రాసుకు త్రాగునీరు తీసుకు వాళతామని చెప్పాడం జరిగింది. ఎందుకంటే ఆయన మద్రాసులో ఫిల్మ్ యాక్టర్‌గా ఉండి, వారి ఉప్పు తిన్నానని అన్నారు. హైదరాబాద్‌లో అందరి ఆస్థులు ఉంటాయి. హైదరాబాద్ వాసులు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్నారు.

(అంతరాయం )

కృష్ణానదీ జలాలు హైదరాబాద్‌కి తేవాలని ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆందోళన చేశాము. హైదరాబాద్‌కి కృష్ణా జలాల తరలిపు విషయమ్మై రాజారావు గారి కమిటి వేసిన తరువాత 5 టి..ఎమ్.సి.ల అని చెప్పారు. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కృష్ణా జలాల, లేక గోదవరి జలాల, వేటిని హైదరాబాద్‌కి తరలిస్తే బాగుంటుందో చెప్పమని అన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకొన్నారంటే, మన రాష్ట్ర ఇంజనీర్స్‌తో మాట్లాడితే రీజనల్ ఫీలింగ్స్ వస్తాయని, నార్త్ ఇండియా ఇంజనీర్స్‌తో కమిటి వేస్తే, బాగుంటుందని, వారితో కమిటి వేయడం జరిగింది. వారు కూడా కృష్ణా జలాలే హైదరాబాద్‌కి తరలిస్తే బాగుంటుందని సూచించారు. ప్రస్తుతం కృష్ణానదీ జలాలు 5 టి.ఎమ్.సి.లు హైదరాబాద్‌కి వస్తున్నాయి, ఇంకా పది టి.ఎమ్.సి.లు, వస్తాయని అంటున్నారు కానీ ఇంత వరకు రాలేదు. రేపు కృష్ణా నదికి ఏమైనా అయితే, హైదరాబాద్ కి తీసుకురావడానికి నీరు ఎక్కడ నుండి వస్తుంది. హైదరాబాద్ జంట నగరాలు, చుట్టుప్రక్కల ఉన్న రంగారెడ్డిలోని మునిసిపాలిటీలు, రాష్ట్రం మొత్తంలో ఉన్న ప్రజానీకం ఉంటున్నారు. ఇటువంటి ప్రజలకు నీరు ఇవ్వడానికి ఇబ్బందైతే ఎలా.

అల్‌మట్టి డ్యామ్ గురించి చంద్రబాబునాయుడు గారు చెప్పడం జరిగింది. ఆయన 1982 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, అల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచుతున్నారన్న ప్పుడు, దాని గురించి ఆలోచించలేదు. అప్పుడు ఎన్.డి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. ఛైర్మన్‌గా దేవగౌడ్ గారు ఉన్నారు. కేంద్రంలో చంద్రబాబునాయుడు గార్కి మంచి ఇన్‌ఫ్లూయన్ ఉండేది. ఆయన మార్నింగ్ ఫ్లైట్‌లో ఢిల్లీ వెళ్లి సాయంత్రం వచ్చేవారు. స్పెషల్ ఫ్లైట్‌లో కుడా వెళ్లి వచ్చేవారు. వారు అంత పవర్‌ఫుల్‌గా ఉన్నా అక్కడ ఆల్‌మట్టి డ్యాం ఎత్తు పెంచారు. మేము అల్‌మట్టి డ్యామ్ సందర్శించినప్పుడు మీరు (మిస్టర్ స్పీకర్),ప్రతాపరెడ్డి గారు కుడా మాతో వచ్చి చూశారు. ఆల్‌మట్టిడ్యామ్ ఎత్తు పెరిగితే ఆంధ్ర ప్రదేశ్ కాస్తా 'అందేరీప్రదేశ్' మారిపోతుందని ఆ రోజు అందరం అనుకొన్నాము.

మ. 1.00

అన్నపూర్ణ లాంటి ఆంధ్ర ప్రదేశ్ ఎడారిగా మారుతుందని ఆ రోజుల్లో చెబితే ఎవరూ అర్థం చేసుకోలేదు. ఇప్పుడా ఎఫెక్ట్ అవుతున్నది. ఆ రోజు ప్రధాన మంత్రి దేవెగౌడతో మీటింగు పెట్టారు . అందరు ముఖ్య మంత్రులు జ్యోతి బసు,లాలూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్ అందరూ కమిటీ వేశారు కాడా. అక్కడ కమిటీ వారిని వాళ్లు రానీయలేదు. దేవెగౌడ గారు ఎవరినీ అక్కడికి పోనీయ లేదు. కమిటీ వేసినా ఏమీ రిపోర్టు ఇవ్వలేకపోయారని నేను మనవి చేస్తున్నాను. జల వివాదాలు వస్తున్నాయి. పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ దీనికి నీరు 15 వేల క్యూసెక్కు ఉంది. దానిని 40 వేల క్యూసెక్కుకు పెంచాలని అంటున్నారు. నేను మనవి చేసేది, 40 వేల క్యూసెక్కుకు పెంచినట్లయితే మరి ముఖ్య మంత్రి గారు మిగులు జలాలు తీసుకుంటాము, ఫ్లడ్ ఫ్లో వాటరు తీసుకుంటామని చెప్పడం జరిగింది . కృష్ణా నది నుండి 5 టిఎంసిలు ఆంధ్ర ప్రదేశ్ నుంచి తీసుకుని ఆ నీటిని మద్రాసుకు ఇచ్చారు. కర్ణాటక నుండి 5 టిఎంసిలు, మహరాష్ట్ర నుంచి 5 టిఎంసిలు ఇచ్చారు. వేరే రాష్ట్రాల ముఖ్య మంత్రులను ఆనాడు ఇందిరా గాంధీ గారు కన్విన్సు చేశారు. అప్పుడామె ప్రధానమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు మద్రాసు ప్రజలకు నీళ్లు అందుతునాయంటే అది తప్పక ఇందిరా గాంధీ గారి ఆత్మకు శాంతి కలిగిస్తుంది. ఆమె ఆత్మకు శాంతి కలిగేటట్లు మనం చూడాలి. మొన్న రెండు ఎలక్షన్సు జరిగాయి. 2004 ఎలక్షన్సులో టిఆర్ఎస్‌తో సంబంధాలు పెట్టుకోవద్దని సోనియా గాంధీ గారు చెప్పినా, ఆమె ఆరోజు టి ఆర్ ఎస్ తో పెట్టుకుంటే రాయల సీమలో ఆంధ్రులకు నీళ్లు రాలేదు. నా మనవి సోనియా గాంధీ గారు ధైర్యం చేసి, అందరినీ కన్విన్స్ చేసి, తెలంగాణా ఇష్యూ ఆమె మీద వదలి వేయడం జరిగింది. కావున మా కాంగ్రెసు పార్టీ వారు ఆమె మీద తెలంగాణా ఇష్యూను వదలి ఆమె ఏ నిర్ణయం తీసుకున్నా సరేనని ఆమె మీద వదలి వేయడం జరిగింది. అందువల్ల మేము మంచి మెజారిటీతో గెలవడం జరిగింది.

మొన్న మునిసిపల్ ఎలక్షన్సులో ముఖ్యమంత్రి గారు రాజీవ్ గాంధీ నగరబాట అని, రాజీవ్ పల్లెబాట అని రాష్ట్రమంతటా తిరగడం జరిగింది. అక్కడ రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ గార్ల ఫొటోలు ఉన్న సంగతి మనకు తెలుసు. ఇందిరా గాంధీ గారి రాజ్యం కావాలని ముఖ్యమంత్రి గారు కోరుకున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు రాష్ట్రం అంతటా తిరిగేరు. ఒక విషయం ఎందుకు చెప్పవలసిన అవసరం ఉందంటే, దిగ్విజయ్ సింగ్ వద్ద మీటింగు అయినపుడు ఇక్కడ చంద్రశేఖర రావు గారు గాని, రాజశేఖర రెడ్డి గారు గాని, కేశవరావు గారు గాని , నరేంద్ర గారు గాని వాళ్లంతా తెలంగాణా ఇష్యూ మేడమ్ మీద వదలివేశారు. సోనియా గాంధీ గారు ఏది చెబితే అదే ఒప్పుకుంటామని, ఆమె మీద వదలివేశారు. తర్వాత టిఆర్ఎస్‌లో రోజు కొక రంగు మారుతూ ఉంటారు. కాబట్టి వారు ఏ పార్టీలో ఉన్నా అది వేరే సంగతి . ఇక్కడ ఆంధ్ర ప్రజలు, రాయలసీమ, తెలంగాణా ప్రజలు రాజశేఖర రెడ్డి గారు రాష్ట్రం అంతా తిరిగి వచ్చిన తర్వాత వారు హైదరాబాదులో ఉన్నా, ఆంధ్ర కాంగ్రెసు కార్యకర్తలు ఇందిరా గాంధీ ఆత్మశాంతి, రాజీవ్ గాంధీ ఆత్మశాంతి కావాలని సోనియా గాంధీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్రం అంతటా మునిసిపల్ ఎలక్షన్సులో కాంగ్రెసును గెలిపించారు. మరి చంద్రబాబు నాయుడు గారు ఎన్.టి.ఆర్. ఫొటో పెట్టుకుని పోయినా ప్రజలకు తెలుసు, ఆయననే ఎన్.టి.ఆర్.కు వెన్నుపోటు పొడిచారని. వారే వెన్నుపోటు పొడిచారు అని, కాబట్టి ఆయన ఎన్టి

రామారావు గారి ఫొటో పెట్టుకుని పోయినా మరి మేము , ఆయన ఫొటో పెట్టుకుంటే ఎలా ఓటు వేస్తామని వారు అన్నారు. ఎన్.టి.ఆర్.కు ఆత్మశాంతి కావాలని నిజంగా ఎవరూ ఓటు వేయలేదు. మేము కాంగ్రెసు వాళ్ళం రాజీవ్ గాంధీ గారి, ఇందిరా గాంధీ గారి ఆత్మ శాంతి కోసం చేస్తున్నామని మీ ద్వారా మనవి చేస్తున్నాము.

అధ్యక్షా, నా మనవి ఏమిటంటే, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ అంటేనే ఇప్పుడు 15 టిఎంసిల వాటర్ శ్రీశైలం నుండి తెలుగు గంగకు 30 టిఎంసిల మిగుల జలాల గురించి ఆరోజుల్లో నిర్ణయం తీసుకున్నా, తెలుగు గంగకు ఇప్పటి వరకూ ప్రాజెక్టు శాంక్షను కాలేదంటున్నారు. అది ఎంత వరకూ కరెక్టో చెప్పలేదు. కాబట్టి, 30 టిఎంసిల నీరు ఇవ్వడం జరిగింది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ నుంచి 19 టిఎంసిల ఎష్యూర్డ్ వాటర్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు గాలేరు నగరికి 38 టిఎంసిల ఫ్లడ్ వాటర్ తీసుకోవడం జరుగుతుందని వారు చెబుతున్నారు. నేను మనవి చేసేది, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ 11 వేల 500 క్యూసెక్కు ఉంది. అప్పుడు ఎన్‌టిఆర్ మొట్టమొదట పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ముందు ఏదైతే కెపాసిటీ ఉందో దానిని ఎక్కువ చేయకుండా 3 తూములు ఎస్‌ఆర్‌బిసి 11 వేల 500 క్యూసెక్కు, ఎస్కేప్ కెనాల్ నుంచి 11,500 క్యూసెక్కు, కెసి కెనాల్ నుంచి 11,500 క్యూసెక్కు తెలుగుగంగకు పెట్టడం జరిగింది. ఆయనను ఆరోజులలో ఈ హెడ్ రెగ్యులేటర్‌ను ఎందుకు చేయలేదో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి నా మనవి అందరికీ, కృష్ణా బెల్ట్ వాళ్లకు అందరికీ ఆందోళన ఉంది.

ముఖ్యంగా హైదరాబాదు సిటీ గురించి నేను సిటీ ఎమ్మెల్యేని. సిటీలో ప్రజలకు వచ్చే కృష్ణా వాటర్ రేపు భవిష్యత్తులో వస్తుందా లేదా అన్న ఆలోచన ఉంది. అదే విధంగా నేను అనుకుంటాను, మహబూబు నగరులో ఉన్నంత కరువు దేశంలో ఎక్కడా లేదు. మహబూబునగరులోని ప్రజలు ఆ కార్మికులు ఎవరైతే ఉన్నారో వారు ఏ ప్రాంతానికైనా పోయి కూలీనాలీ , పనులు చేసుకుని బ్రతుకుతున్నారు. ఎక్కడికి పోయినా వారు కనిపిస్తారు. ప్రపంచం అంతా మహబూబు నగరు ప్రజలే కనిపిస్తారు. అది కరువు ఏరియాగా ఉంది. ఢిల్లీ, దుబాయి, ఎక్కడైనా వారే ఉంటారు. అక్కడ బ్యాక్ వాటరు శ్రీశైలానికి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషనుకు, నెట్టెంపాడుకు మరి భవిష్యత్తులో దీని సంగతి ఏమిటి? అదే విధంగా నల్గొండ గాని, ఖమ్మం గాని వాటికి సంబంధించిన జలాల గురించి అనుమానాలు ప్రజలలో ఉన్నాయి. వాటిని దూరం చేయాలి. తర్వాత ప్రకాశం , కృష్ణా , గుంటూరు ఈ జిల్లాలలో ఉన్న ప్రజలకు ఉన్న అనుమానాలు ఏ విధంగా దూరం చేయాలి? అధ్యక్షా, దీని గురించి ఏదో ఆషామాషీగా మాట్లాడి క్లోజ్ చేయడం మంచిది కాదు. ఇది ఎష్యూర్డు వాటర్. దీనిని క్లోజ్ చేయడం మంచిది కాదు. ఎందుకంటే రేపు వచ్చే జనరేషను మనల్ని మరచిపోతారు. తప్పు పడతారు. మీరింత మంది అసెంబ్లీలో ఉండి ఏం చేశారని వస్తుంది. జీవో ఉంది. ఇది చాలా ముఖ్యమైంది. గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్ ఇంప్రూవ్‌మెంట్ అండ్ ఆల్‌ట్రేషన్ టు ది ఎగ్జిస్టిన్స్ ..... ఇందులో ఎష్యూర్డు వాటర్ విషయం ఉంది. ఫెసిలిటీస్ కూడా 7 లక్షల 63 వేల ఎష్యూర్డు ఇరిగేషను ఉంది. కాబట్టి నా మనవి, డ్రింకింగ్ వాటర్ టు ఇంక్లూడింగ్ పాపులేషన్ ఆఫ్ 15 లక్షలు, ఇంక్లూడింగ్ చెన్నై కి సంబంధించి జీవో కాపీ మీకు పంపిస్తున్నాను చూడండి. ఇరిగేషనుకు సంబంధించి ఎష్యూరెన్సు ఇచ్చినా, ఇరిగేషనుకు ఫ్లడ్ వాటర్ ఇస్తారా లేక ఎష్యూర్డు వాటర్ ఇస్తారా? మంత్రి గారు తేల్చి చెప్పాలి. ఎందుకంటే ఇందులో ఇరిగేషన్‌కు ఇంత అని క్లియర్‌గా ఉంది. దీనిపైన ఎన్నో అనుమానాలు ఉన్నాయి.

ఇంతకు ముందు ఒకసారి ముఖ్యమంత్రి గారు బ్రేక్‌ఫాస్టుకు పిలిచారు. పి.సి.సి. ప్రెసిడెంటు , నేను సి.ఎల్.పి. లీడరుగా అందరం కలిసి వెళ్లాము. అక్కడ తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్రలకు సంబంధించి, ఈ ఇరిగేషనుకు సంబంధించి ఆ రోజు ఒక ఏజిటేషన్ జరుగుతున్నది. ఒక్కొక్కరు ఒకొక్క విధంగా చెబుతున్నారు. సీతాపతి గారు మొత్తం రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా ఉన్నారు. మరి ఆయన ఏ విధంగా న్యాయం చేస్తారో అర్థం కాదు. కాబట్టి, ముగ్గురు ఇంజనీర్లు తెలంగాణా నుండి ఒక ఎక్స్‌పర్టు ఇంజనీరు, రాయలసీమ నుంచి ఒక ఎక్స్‌పర్టు ఇంజనీరు, కోస్తా నుండి ఒక ఎక్స్‌పర్టు ఇంజనీరు మూడు ప్రాంతాల నుంచి ముగ్గురు ఎక్స్‌పర్టులను పెట్టి, నార్త్ ఇండియా నుండి సి.డబ్ల్యు.సి. నుంచి, సెంట్రల్ వాటర్ కమిషన్ నుంచి రిటైర్ అయిన సి.ఇ.నో

మరెవరినో పెట్టి ఆయనను ఛైర్మన్‌గా పెడితే ఈ ముగ్గురు ఇంజనీర్సుతో డిస్‌కషను చేసి, ఆయనకు చెప్పినట్లయితే ఆయన ఆర్గ్యుమెంట్లు విన్న తర్వాత ఏం నిర్ణయం ఇస్తే దానిని పాటిస్తే మంచిదని నేను మనవి చేస్తున్నాను. ఈ జీవోలో అనుమానాలు ఉన్నాయి కనుక ముఖ్యమంత్రి గారు ఇప్పుడు ఇక్కడ లేరు. కనక రోశయ్య గారు, లక్ష్మయ్య గారు ఉన్నారు. ఒకసారి దీనిని వారు అబేయన్సులో పెట్టి, డిస్‌కషను చేస్తే బాగుంటుందని 3 ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసేటట్లు కావాలని మీ ద్వారా కోరుతున్నాను. మ.1.10

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అన్ని రాజకీయపార్టీలు మీ మీ అభిప్రాయాలు చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ సబ్జక్ట్ మీద మాట్లాడటం జరిగింది. అందరు డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేశారు. డిస్కషన్ తరువాత మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు రిప్లై చెప్పారు. తరువాత నిన్నటినుండి ఈరోజువరకు క్లారిఫికేషన్స్ నడుస్తున్నాయి.
Only CPI did not get an opportunity to sought their clarifications. వెంకటరెడ్డిగారు మాట్లాడిన తరువాత let the Minister reply.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గత 5 సంవత్సరాలుగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన చర్చ జరుగుతున్నది.

(అంతరాయం)

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి (హన్మకొండ): అధ్యక్షా,.........................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సత్యనారాయణరెడ్డిగారూ, మీరు కూర్చోండి. వెంకటరెడ్డిగారు మాట్లాడటం పూర్తి అయినతరువాత మంత్రిగారు రిప్లై ఇస్తారు. Then we will take a decision.

(అంతరాయం)

ముందు వెంకటరెడ్డిగారిని పూర్తిచేయనీయండి. It is only clarification. మీ మీ పార్టీలవారే మాట్లాడి క్లోజ్ చేస్తారా? గవర్నమెంట్ తరపునుండి రిప్లై ఇవ్వాలా, వద్దా? ఇన్ని గంటలు మాట్లాడిన తరువాత Will it be possible for the Minister to reply to each and every clarification? నిన్న, ఈరోజు మాట్లాడారు. క్లారిఫికేషన్స్ అంటే ఒకటి, రెండు అడుగుతారు. మనం సుదీర్ఘంగా అన్నీ అడిగి మినిస్టర్‌గారిని రిప్లై చెప్పమంటే ఎట్లా? వెంకటరెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 5వ రోజు చర్చ జరుగుతున్నది. ఒకవైపు టి.డి.పి. పార్టీ ప్రభుత్వంలో ఉన్న కాలంలోనే బంకంచర్లవద్ద అనుమతి ఇవ్వటం జరిగిందని చెబుతున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు అమలవుతున్న తీరుతెన్నులపైన టి.డి.పి.పైన కాంగ్రెస్‌వారు, కాంగ్రెస్‌పైన టి.డి.పి. వారు సుదీర్ఘంగా చర్చించుకోవటం జరిగింది. గతం వారి ప్రభుత్వం ఉంది, నేడు వీరి ప్రభుత్వం ఉన్నది కాబట్టి ఇటువంటి చర్చలు జరిగాయి. దీనికి సంబంధించి నేను క్లారిఫికేషన్స్ అడగదలచుకున్నాను.

జి.ఓ., 170 మొన్న సెప్టెంబర్ 13, 2005 నాడు వచ్చింది. అంతకుముందే అనగా సెప్టెంబర్ 27, 2004లో జీ.ఓ.107 వచ్చింది. డౌన్ లెవల్‌కు సంబంధించి ఆ జీ.ఓ.లో చాలా స్పష్టంగా ఉన్నది. ఆ జి.ఓ.లో పొందుపరచినదేమంటే, “Government in the G.O. read above, while issuing orders of operation rules on Srisailam Neelam Sanjeeva Reddy Project and Nagarjuna Sagar Project Reservoirs indicated that the minimum drawn down level of Srisailam Reservoir is 834. In the All Party Meeting held on 25-08-2004, it was decided that the middle of Neelam Sanjeeva Reddy Sagar Project, Srisailam Project shall be 854 feet instead of 834 feet. The Government is at liberty to order the release of water outlet upto 854 feet depending upon the necessity

and requirement of the downstream of the dam." క్రొత్తగా వచ్చిన జి.ఓ.లో చాలా అస్పష్టత ఉన్నది, స్పష్టంగా లేదు. 40,000 క్యూసెక్కుల నీరు 854 లెవెల్‌నుండి తీసుకుపోవటానికి అవకాశం ఉన్నదనే అనుమానాలకు తావిస్తోన్నది. 841 నుండే స్టార్ట్ అవుతోంది. తెలంగాణా ప్రాంతంలో ప్రధానంగా నాగార్జునసాగర్ డ్యామ్‌క్రింద ఉన్న గుంటూరు, కృష్ణా, మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం జిల్లాలకు సంబంధించి ఆందోళన, ఆవేదన ఉన్నది. అందువలన దీనికి సంబంధించి స్పష్టంగా ఉండాలి. మంత్రిగారు ఈ జి.ఓ.ను మాడిఫై చేయటానికి ప్రయత్నిస్తే, ముఖ్యంగా ఫ్లడ్ వాటర్ తీసుకుపోవటానికి తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమలలో ఉన్న వెనుకబడిన ప్రాంతాలను తద్వారా అభివృద్ధిచేయటానికి ప్రయత్నిస్తే మాకు ఎటువంటి అభ్యంతరం ఉండదు. కాకపోతే జీ.ఓ.లో స్పష్టంగా పేర్కొనండి. జి.ఓ.107 చదివాను. అదేవిధంగా జి.ఓ.170 మొన్న చదివాను, మరల చదవవలసిన అవసరం లేదు. అందులో పొందుపరచినది వరద నీటిగురించేనా? నికర జలాలను తీసుకుపోవటానికి వీలులేని పద్ధతిలో జీ.ఓ.ను మారుస్తారా? వరద నీరంటే, 854 లెవెల్‌నుండి వరదనీటిని తీసుకువెళతారా ఏమిటనేది జీ.ఓ.లో పొందుపరిస్తే బాగుంటుంది. ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటుచేసి దాంట్లో అనుమానాలు నివృత్తిచేయటానికి ప్రయత్నించాలి. జీ.ఓ.లో అస్పష్టత ఉన్నది కాబట్టి దీనిని అబయెన్స్‌లో పెట్టటమో లేక సస్పెండ్ చేయటమోచేసి ఆల్ పార్టీస్ మీటింగ్‌కు పిలువమని సి.పి.ఐ. పార్టీ తరఫున విజ్ఞప్తిచేస్తున్నాను.

ఎస్.ఆర్.బి.సి.కి 19 టి.ఎం.సి.లు, చెన్నై త్రాగునీటి కొరకు 15 టి.ఎం.సి.లు, మొత్తం 34 టి.ఎం.సి.లు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం లేదు. అవి ఆల్‌రెడీ ఎలొకేటెడ్ వాటర్. దానికి అభ్యంతరం పెట్టవలసిన అవసరం లేదు. కృష్ణా డెల్టా, సాగర్ ఆయకట్టులకు కూడా జీ.ఓ.లోనే గ్యారెంటీ ఇవ్వండి. దానివలన అనవసరమైన ఊహాగానాలకు తెరపడుతుంది. కృష్ణా నదిలోని వాటర్ విషయమై నూతన ట్రిబ్యునల్ ఏర్పాటు అయినది కాబట్టి మన రాష్ట్రానికి రావలసిన వాటా విషయమై ఇబ్బందిలేకుండా జీ.ఓ.లో ఇవ్వండి. కె.సి. కెనాల్ ఏ నీటి ఆధారంగా త్రవ్వబడింది? ఆ నీరు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి? తుంగభద్ర నీటిని కె.సి. కెనాల్‌కు తరలిస్తున్నారు. రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ఉన్న పి.ఎ.బి.ఆర్.కు నీరిచ్చే పరిస్థితి జీ.ఓ.లో లేదు. నిపుణులతో ఈ జి.ఓ.పై ఒక కమిటీవేసి స్టడీచేసి తద్వారా ఈ జీ.ఓ.లో అవసరమైన మార్పులు తీసుకువస్తే మంచిదని తమరిద్వారా మంత్రిగారిని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER : I want to complement Chada Venkat Reddy Garu. ఫస్ట్‌టైమ్ సి.పి.ఐ. ఫ్లోర్ లీడర్‌గా హౌస్‌లోకి వచ్చినప్పటికీ the way he has sought clarifications, I want to really complement him. That is the way everyone is supposed to ask clarifications.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, ........................(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: విజయరామారావుగారూ, నిన్న మీరు అడిగారు. మీరు అడిగిన తరువాత మినిష్టర్‌గారు సమాధానం చెప్పాలి. గవర్నమెంట్‌నుండి సమాధానం రాలేదు. సమాధానం వచ్చిన తరువాత ఫర్‌దర్‌గా అనుమానాలు ఉంటే అప్పుడు అడగండి.

డా. జి. విజయరామరావు: ఈ జీ.ఓ.ను వెనక్కు తీసుకుంటారా, లేదా? ముందు అది చెప్పమనండి.

మిష్టర్ స్పీకర్: అన్ని రాజకీయపార్టీలు మీ మీ అభిప్రాయాలు తెలిపారు. ప్రభుత్వంనుండి వచ్చే సమాధానాన్ని కూడా వినాలి కదా? క్లారిఫికేషన్స్ అడిగారు, దానిపైన let the Government react.

( అంతరాయం )

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి: క్లారిఫికేషన్ అడగాలి సర్.

మిస్టర్ స్పీకర్: సత్యనారాయణరెడ్డిగారూ, నిన్న టి.ఆర్.ఎస్. తరపున విజయరామారావుగారు క్లారిఫికేషన్స్ అడిగారు. ఆ తరువాత ప్రభుత్వంనుండి సమాధానం ఏమీ రాలేదు కదా? ప్రభుత్వం సమాధానం ఇచ్చిన తరువాత ఫర్దర్‌గా ఏమైనా అనుమానాలు ఉంటే అప్పుడు అప్పుడు అడగండి. Let the Government first reply.

(అంతరాయం)

ప్రతి ఒక్క సభ్యుడు నేను మాట్లాడితేనే న్యాయం అంటే సబ్జక్ట్‌కు న్యాయం జరగదు. అన్ని పార్టీలనుండి ఒక్కొక్క సభ్యుడు మాట్లాడారు. Let the Government first reply. If there is anything further, let me examine. Let him first reply.

డా. జి. విజయరామారావు: సమస్యను ప్రక్కదోవ పట్టిస్తున్నారు. అనేక సమస్యలు ముందుకు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్: మీరు క్లారిఫికేషన్స్ అడిగారు. ఆ క్లారిఫికేషన్స్‌కు సమాధానం ప్రభుత్వం ఇవ్వాలా, వద్దా? నిన్నటినుండి క్లారిఫికేషన్స్ పైననే ఉన్నాము. Let the Government first reply.

డా. జి. విజయరామారావు: సమాధానం స్పష్టంగా రావాలి.

మిస్టర్ స్పీకర్: ప్రభుత్వం క్లారిఫికేషన్స్‌కు సమాధానం చెప్పేప్పుడు ఈవిధంగానే చెప్పమనండి అంటే ఎట్లా? ప్రభుత్వంవద్ద ఉన్న సమాచారం ఆధారంగా మంత్రిగారు మాట్లాడతారు. Now, Minister for Major Irrigation.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, సుదీర్ఘ చర్చల అనంతరం ' స్వల్పకాలిక చర్చ' పై 5వ రోజు కూడా చర్చ జరిగింది. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారు, మిత్రులు నోముల నర్సింహయ్యగారు, పి. జనార్దనరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు ఈరోజు సమయాన్ని తీసుకుని చాలా విషయాలు ప్రస్తావించారు. నీటిపారుదలశాఖామంత్రిగా నీటిపారుదలకు సంబంధించిన అంశాలపై స్పందించవలసిన అవసరం ఉన్నప్పటికీ గౌరవ ప్రతిపక్ష నాయకులు నాకు మరో అవకాశాన్ని కూడా ఇచ్చినట్లుగా కన్పిస్తోంది. He is on record in raising many other issues. It is my duty at least to clarify on some of them. I should not be found fault in replying to the Leader of the Opposition's explanations. ఒక్క విషయం మాత్రం వారితో చాలావరకు నేను ఏకీభవిస్తున్నాను, సమర్ధిస్తున్నాను. ఆ విషయంలో ఏమాత్రం తేడా ఉండకూడదు. చాలా చక్కటి మాట వారు చెప్పారు.

మ.1.20

అపోహలను అందరం కలిసి నివృత్తి చేద్దామనే మాట చెప్పారు. అవును. అందరం కలిసి అపోహలను ఖచ్చితంగా నివృత్తి చేయాలి. దానిలో ఎవరికీ అభ్యంతరం లేదు. అపోహల గురించి తరువాత వస్తాను. ఆయన మాట్లాడుతూ1989-94 మరియు 1994-2004 లో తెలంగాణా ప్రాంతంలో ఇరిగేషన్ మీద పెట్టిన ఖర్చులు, ఆ తరువాత ఇతర రంగాలపై పెట్టిన ఖర్చుల గురించి, సాధించిన అభివృద్ధి గురించి తనకిచ్చిన అవకాశాన్ని చాలా చక్కగా వినియోగించుకుని తెలియజేశారు.

శ్రీ నాయని నరసింహా రెడ్డి: అధ్యక్షా మాకున్న సందేహాల గురించి చెప్పలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వస్తాను, ఆపాయింట్ మీద కూడా సమాధానం ఇస్తాను.

MR. SPEAKER : I request the Members to take their seats. Let the Minister complete first. వారిని చెప్పనివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః వారు ప్రస్తుతం ప్రతిపక్షంలో వున్నప్పటికీ వారు అధికారంలో వున్న సమయంలో చాలా మంచి పనులు చేశామని, తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు.

శ్రీ నాయని నరసింహారెడ్డిః ఆ చరిత్ర అంతా ఎందుకు? ముందు మాప్రశ్నలకు సమాధానమివ్వమనండి సార్.

మిస్టర్ స్పీకర్ః నరసింహారెడ్డి గారూ, నిన్నటి నుండి పది మంది పది రకాల క్లారిఫికేషన్స్ అడిగారు. మంత్రి గారు వాటన్నిటికీ సమాధానం ఇస్తున్నారు. గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో తెలుపుతున్నారు. అది మీరు వినండి. ఇది చెప్పలేదు, అది చెప్పలేదని ఎందుకు డిస్టర్బ్ చేస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఇప్పుడు ప్రతిపక్షంలో వున్నామన్న సంగతి గుర్తించకుండా అవకాశం తీసుకొని ఈ చట్ట సభను ఆసరాగా చేసుకొని చరిత్ర చెప్పిన వారికి ఆ చరిత్రకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ఈ పోటీ ప్రపంచంలో వున్న మీడియానుఆధారంగాతీసుకొని వారు తెలిపిన విషయాలపైనా మరియు లేవనెత్తిన అంశాలపైనా సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

( ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు తమ చేతులలో ప్లకార్డులు పట్టుకొని స్పీకర్ పోడియంవద్దకు చేరుకొని "పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచొద్దు -తెలంగాణా కొంపముంచొద్దు "అని, "170 జిఒను రద్దు చేయాలి" అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారి రిప్లై తరువాత గవర్నమెంటు యొక్క స్టాండ్ ఏమిటో తెలుసుకొని మీ అభిప్రాయాలు చెప్పండి. I will give you the opportunity. రెండు రోజుల పాటు మీరు క్లారిఫికేషన్స్ అడిగి మినిస్టర్ గారు ఆ క్లారిఫికేషన్స్‌కు రిప్లై ఇవ్వకుండా మీరు ఇలా చేస్తే ఎలాగండీ? The Government has to complete its reply. Let him complete.

SRI PONNALA LAXMAIAH : I am coming to that point. అయితే ఈ రకంగా చేసినప్పటికీ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించినట్లు కనపడడం లేదు అధ్యక్షా. అదే విధంగా......

(తెలంగాణా రాష్ట్ర సభ్యులచే అంతరాయం )

డా. జి. విజయరామరావుః సర్,ఒక సారి మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు ఏమి చెబుతారో వినండి. దానిపై మీ అందరి అభిప్రాయం తీసుకుంటాను. ముందుగా మంత్రి గారు రిప్లై ఇవ్వాలి కదా?

డా. జి. విజయరామరావుః సర్, జి ఒ 170ని రద్దు చేస్తామని మంత్రి గారు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః అవునండీ, జిఒ పైన గాని, మిగతా ఇష్యూస్ పైన గాని మీ మీ అభిప్రాయాలు చెప్పవచ్చు మంత్రి గారి రిప్లైలో చాలా ఇష్యూస్ వస్తాయి కదా? వాటిపై మీరు అభిప్రాయాలు చెప్పవచ్చు. మళ్లీ నేను అవకాశమిస్తానంటున్నాను కదా?

డా. జి. విజయరామారావుః ఎక్కడ అవకాశమొస్తుంది సర్, అప్పటికి హౌస్ అడ్జర్న్ అయిపోతుంది.

MR. SPEAKER : Vijaya Rama Rao Garu, you please advice your Members. Let the reply be over. Yes, I will give you opportunity. మీకు అవకాశమిస్తాను. మొదలు మంత్రి గారి రిప్లై కంప్లీట్ కానివ్వండి.
( స్పీకర్ పోడియం వద్ద నున్న తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు నినాదాలు చేస్తూనే వున్నారు.)

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ, you have to advice your Members. నిన్న ఈ ఇస్యూపై మీరుసుమారు అరగంట మాట్లాడారు. ఈ రోజు కూడా మూడు, నాలుగు గంటలు చర్చ జరిగింది. ఈ చర్చ తరువాత గవర్నమెంటు మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలా వద్దా? మీరు జిఒ రద్దు కావాలన్నారు. ఇంకా మీరు లేవనెత్తిన ఇస్యూస్ అన్నిటి పైనా గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో చెప్పనివ్వండి.

( స్పీకర్ పోడియం వద్ద నున్న తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)

మిస్టర్ స్పీకర్ః మీరు వారికి(మంత్రి గారికి ) మాట్లాడే అవకాశాివ్వండి. మీరు కోరిని నిర్ణయమే తీసుకోవాలంటే ఎలా జరుగుతుంది? ప్రభుత్వ నిర్ణయమేమిటో తెలపాలా వద్దా? ప్రభుత్వం తన స్టాండ్ ఏమిటో తెలిపిన తరువాత మీకు అవకాశమిస్తానని చెప్పాను కదా గవర్నమెంట్ నిర్ణయమేమిటి, గవర్నమెంట్ స్టాండ్ ఏమిటి, ఈ ఇస్యూస్‌పైన ఏ విధంగా స్పందిస్తారనేది let them react. ప్రభుత్వం వారు చెప్పాలి కదా? దయచేసి కూర్చోండి.

(స్పీకర్ పోడియం వద్ద తెరాస సభ్యులు తమ నినానాలు ఇంకా కొనసాగిస్తూనే వున్నారు )

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారు మాట్లాడిన తరువాత I will give you opportunity. Go back and take your seats.

డా. జి. విజయరామారావుః సర్ ఒక నిమిషం మైకు ఇవ్వండి.

MR. SPEAKER : You ask your Members to come back. మీ సభ్యులను సీట్లలో కూర్చోమనండి. This is not proper. నిన్న నాయని నరసింహా రెడ్డి గారు క్లారిఫికేషన్స్ అడిగారు. మీకు కూడా నిన్ననే మాట్లాడే అవకాశమిచ్చాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అయినా మా సందేహాలు అలాగే వున్నాయి. మా సందేహాలు నివృత్తి కావద్దా సార్?

మిస్టర్ స్పీకర్ః మీరు, మీ సభ్యులు కూర్చోండి. ప్రభుత్వం రిప్లై తరువాత మీకేమైనా అనుమానాలుంటే అడగండి. అవకాశమిస్తానని చెపుతున్నాను కదా? నేను మళ్లీ క్లారిఫికేషన్స్‌కు అవకాశమిస్తానంటున్నప్పటికీ మీరు, మీ వాళ్ల కన్‌ఫ్యూజన్‌లో వున్నట్లున్నారు. మీ కన్‌ఫ్యూజన్‌ను తొ లగించుకోండి. Call your Members back. Let the Government reply. మీరంతా వెళ్లి దయచేసి కూర్చోండి.

(స్పీకర్ పోడియం వద్ద తెరాస సభ్యులు ఇంకా నినాదాలు చేస్తూనే వున్నారు.)

డా. జి. విజయరామారావుః స్పీకర్ సర్, నిన్న గౌరవ మంత్రి గారు గంటల తరబడి మాట్లాడారు సర్. దానిపై మా సభ్యులకు అనేక అనుమానాలున్నాయి. నిన్న కాని ఈ రోజు కాని మా సభ్యులు అనేక సందేహాలు లేవనెత్తారు. కాని మంత్రి

వర్యులు వాటికి స్పష్టమైన సమాధానం చెప్పకుండా దాట వేస్తున్నారు. ఈ 170 జి ఒ రద్దు గురించి మేము స్పష్టమైన సమాధానం రాబట్టలేకపోతున్నందుకు మా పార్టీసభ్యులందరమూనిరసన వ్యక్తం చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: ఒ. కె. మరి దయచేసి కూర్చోండి. ప్రభుత్వం తన యొక్క రిప్లై ఇవ్వక మొదలే ఇది కరెక్ట్ కాదు. దయచేసి కూర్చోండి.

(స్పీకర్ పోడియం వద్ద నున్న తెరాస సభ్యులు తమ నినాదాలు కొనసాగిస్తూనే వున్నారు.)

డా. విజయరామారావు: సార్, ఇవాళ చివరి రోజు. హౌస్ అడ్జర్న్ అయిపోతుంది. సమాధానం రాకముందే మీరు హౌస్‌ను అడ్జర్న్ చేస్తారు.

MR. SPEAKER: I cannot sort out this confusion amongst you. I am sorry. You have to sort it out. This is not proper. After the reply, if you are not satisfied, you will be given an occasion to speak again. What is that you want to add? Let the Government reply. Please go and take your seats.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మినిస్టర్ గారు రిప్లై ఇచ్చిన తరువాత ఒక్కొక్క నిమిషం మాకు క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్: నేను అదే చెప్పాను కదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మీరు హౌస్‌ను అడ్జర్న్ చేయకుండా ఒక్కొక్కరికి వన్ మినిట్ క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశమిస్తానని అస్యూరెన్స్ ఇవ్వండి.

MR. SPEAKER : What did I say ? In what way can I help you, tell me. What did I say Devender Goud Garu? You have to listen as to what the Chair says.
మ 1.30

మంత్రిగారు సమాధానం ఇచ్చిన తర్వాత మీ అభిప్రాయాలు తెలియజేయడానికి మీకు తప్పకుండా అవకాశం ఇస్తాను, దయచేసి వెళ్లి కూర్చోండి.

(ఈ దశలో పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు జీ.ఓ . 170 ను రద్దు చేయాలని గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

Vijayarama Rao garu, I am sorry, you have to sort it out within your party. I cannot advise. The Chair cannot clear the internal confusions. ఈ జీ.ఓ ను రద్దు చేస్తారా లేదా, అసలు ప్రభుత్వం స్టాండ్ ఏమిటో వినాలి కదా. This is not the procedure. Let the Government what they want to say. మీరు అడిగిన దానికి సమాధానం రావాలి కదా. ఇది ప్రొసీజరా?

డా. జి. విజయరామారావు : సార్, అనేక అంశాల మీద మాట్లాడి, ఈ జీ.ఓ. మీద ఏమీ చెప్పకుండా ఈ సభను వాయిదా వేస్తారు కాబట్టే మా సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . మంత్రిగారు జీ.ఓ. ను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇస్తే మా సభ్యులు వెనక్కి వస్తారు .

MR. SPEAKER : Let the Government reply. మీరు అడిగిన దానికి సమాధానం చెప్పాలి కదా ప్రభుత్వం . విజయరామారావుగారూ, మేము అక్కడ నిలబడి ప్రశ్నలు అడుగుతాం, ఇక్కడికి సమాధానం వింటామంటే ఎలా? What is this, this is not proper.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి : ముఖ్యమంత్రిగారు నిండు సభలో ఎవరేమి చెప్పినా, ఏదేమైనా ఇది ఆగదని స్పష్టంగా చెప్పారు సార్.

(ఈ సందర్భంగా పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు జీ.ఓ . 170 ను రద్దు చేయాలని గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : నాలుగు రోజుల పాటు ఈ అంశం మీద చర్చించారు. Finally, let the Government reply. మీరు క్లారిఫికేషన్స్ అడిగారు, ప్రభుత్వం దానికి రిప్లై ఇవ్వాలి కదా. తన అభిప్రాయం ఏమిటో ప్రభుత్వం చెప్పాలి కదా. వారు చెప్పిన తర్వాత మీకింకా ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పవచ్చు, నిరసనలు తెలియజేయవచ్చు . వారు చెప్పకుండానే మీరు ఈవిధంగా చేయడం మంచిది కాదు. ఇంత చర్చ జరిగిన తర్వాత ఫైనల్‌గా గవర్నమెంటు స్టాండ్ ఏమిటో వినకుండా ఉండడం మంచిది కాదు. మీరందరూ క్లారిఫికేషన్స్ గంట చొప్పున అడిగిన తర్వాత వారి స్టాండ్ ఏమిటో చెప్పాలి కదా. మీ స్టాండ్ ఏమంటే జీ.ఓ. ను రద్దు చేయాలంటున్నారు, దానిపై ప్రభుత్వానికి రద్దు చేయాలా వద్దా అనే ఆలోచన వుందా లేదా అన్నది చెప్పాలి కదా.

(ఈ దశలో పోడియం దగ్గర వున్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు – పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచవద్దు, తెలంగాణా కొంప ముంచవద్దు అని గట్టిగా పదేపదే నినాదాలు చేశారు. )

మేము చెప్పేది చెప్తాం, వచ్చి ఇక్కడ కూర్చుంటాం అంటే ఎలా? You have to find a solution. This is a kind of disruption, I am sorry. మంత్రిగారు రిప్లై ఇచ్చిన తర్వాత మీకు మళ్లీ అవకాశం వస్తుంది మాట్లాడడానికి గాని నిరసన వ్యక్తం చేయడానికి గాని, కృతజ్ఞతలు చెప్పడానికి గాని. Please, go and resume your seats. This is unprecedented. Vijayarama Ramarao garu, I am sorry. Before the reply comes from the Minister, if you want to register your protest, how it could be proper? Let the Minister for Agriculture suggest.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, అందరూ క్లారిఫికేషన్స్ అడిగారు, నాలుగు రోజుల పాటు చర్చ జరిగింది. దానికి సమాధానం చెప్పడానికి మంత్రిగారు తయారుగా ఉంటే సమాధానం చెప్పనీయకుండా అడ్డుపడడం ఎంతవరకు సమంజసం? అక్కడ వాళ్లు ఎగేస్తున్నారు, ఇది కరెక్ట్ కాదు.

(ఈ సందర్భంగా పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు జీ.ఓ . 170 ను రద్దు చేయాలని గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

మంత్రిగారు సమాధానం చెప్పడానికి తయారుగా ఉన్నారు, అప్పటికీ వాళ్లు సంతృప్తి చెందకపోతే ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. పార్లమెంటరీ డెమోక్రసీ పద్ధతి ప్రకారం పోవాలి గాని మేమే మాట్లాడుతాం, మంత్రిగారు సమాధానం ఇవ్వకూడదంటే సరైనది కాదు. ఇది ఒకరి సొమ్ము కాదు, ఇది రాష్ట్రానికి సంబంధించిన ఇష్యూ . అందుకే ప్రభుత్వం నాలుగు రోజులపాటు దీనిపై చర్చ జరిపింది. మంత్రిగారు సమాధానం ఇవ్వడానికి రెడీగా వున్నారు గాని చెప్పనీయడం లేదు. దీన్ని బట్టి ఏమర్థమవుతోందంటే మీ వాదనలో పసలేదని మీరంతటా మీరే చెప్పుకున్న వాళ్లవుతారు. మీరు ఆలోచన చేయండి, సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారు. మంత్రిగారు సమాధానం చెప్పే అవకాశం కూడా ఇవ్వకపోతే మీకు మీరే తప్పు చేసినట్లుగా ప్రజలకు తెలుస్తుంది. దయచేసి మంత్రిగారిని సమాధానం చెప్పనీయండి.

(ఈ సందర్భంగా పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు జీ.ఓ . 170 ను రద్దు చేయాలని మళ్లీ గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు రిప్లై ఇస్తారు, దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. Let the Government reply to the questions you have asked. This is not proper. ప్రభుత్వం ఏమి రిప్లై ఇస్తుందో వినండి.

(ఈ సందర్భంగా పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు జీ.ఓ . 170 ను రద్దు చేయాలని మళ్లీ గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

I am advising the Members, నాలుగు రోజులు చర్చ జరిగింది, Government has to give its reply on this issue. మీరు అడిగిన విషయాలపై వారి పాలసీ ఏమిటో చెప్పాలి కదా .

డా. జి. విజయరామారావు : జీ.ఓ. గురించి ఏమీ చెప్పకుండా హౌస్‌ను అడ్జోర్న్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు అనేక విషయాలు చెప్పారు, దానిపై తమ స్టాండు ఏమిటో చెప్పే అవకాశం ప్రభుత్వానికి కల్పించండి. దానికి మీరు సంతృప్తి చెందుతారా లేదా అన్నది మీపై ఆధారపడి ఉంటుంది.

(ఈదశలో పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు – తెలంగాణా కాంగ్రెస్ ఎంఎల్ఏ లు గొంతు విప్పుతారా లేక ముఖ్య మంత్రిగారికి వంత పాడుతారా అని గట్టిగా నినాదాలు చేశారు . )

MR. SPEAKER : Vijayarama Rao garu, advise your Members. I have tried my best. The Chair has used all the options. ఈ చర్చ కు ఎంత అవకాశం ఇవ్వాలో అంత ఇచ్చాను. ఫైనల్‌గా గవర్నమెంటు నుంచి రిప్లై రాకపోతే ఏమి న్యాయం జరుగుతుంది ఈ ఇష్యూకు? I don't know.

## పన్నెండవ శాసనసభ నాల్గవ సమావేశపు గణాంక వివరములు

MR. SPEAKER: Statistics for the Third Session.

| | | |
|---|---|---|
| 1. No. of days for which the Assembly sat | ---- | 7 |
| 2. No. of hours for which the Assembly worked: | ---- | 44 Hrs. 30 Mts. |
| 3. No. of Starred Questions answered orally | ---- | 38 |
| 4. No. of answers to Unstarred Questions included in the | ---- | 30 |

lists and circulated to Members (Printed List)

| | | |
|---|---|---|
| 5. No. of Short Notice Questions answered | ---- | 4 |
| 6. No. of supplementaries answered | ---- | 159 |
| 7. No. of answers to Unstarred Questions placed on the Table of the House on 8.10.2005 | ---- | 34 |
| 8. No. of answers to Starred Questions placed on the the Table of the House on 8.10.2005 | ---- | 117 |
| 9. No. of answers to SNQs placed on the Table of the House on 8.10.2005 | ---- | 2 |
| 10. No. of Speeches made by the Members | ---- | 33 |
| 11. No. of Statements made by the Ministers | ---- | 2 |
| 12. No. of Bills Introduced | ---- | 30 |
| 13. No. of Bills Passed | ---- | 21 |
| 14. No. of Short Discussion matters discussed | ---- | 2 |
| 15. No. of Reports presented by the Committees | ---- | 1 |
| 16. No. of Adjournment Motions Received and Disallowed | ---- | 33 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 8.10.2005

| | | |
|---|---|---|
| 1. Indian National Congress | ---- | 184 |
| 2. Telugu Desam Party | ---- | 46 |
| 3. Telangana Rastra Samithi | ---- | 26 |
| 4. Communist Party of India (Marxists) | ---- | 9 |
| 5. Communist Party of India | ---- | 6 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | ---- | 5 |
| 7. Bharatiya Janata Party | ---- | 2 |
| 8. Janata Party | ---- | 2 |
| 9. Bahujan Samaj Party | ---- | 1 |
| 10. Samajwadi Party | ---- | 1 |
| 11. Independents | ---- | 11 |
| 12. Nominated | ---- | 1 |

| | | | |
|---|---|---|---|
| 13. Vacant | | ---- | 1 |
| | TOTAL: | ---- | 295 |

MR. SPEAKER: With the consent of the House I adjourn the House sine die.

(The House then adjourned sine die at 1.40 P.M)

- - -